
# భారత్ శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 102 | హైదరాబాద్ | మంగళవారం 07-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

విజయవాడ– హైదరాబాద్ హైవేపై రెండో రోజూ అదే సీన్.. తగ్గని వాహనాల రద్దీ

## నేటి భారతం

- నిజ జీవితంలో విజయం సాధించాలని ఉంటే.. మీ ప్రణాళికలను ఎవరితోనూ పంచుకోకూడదు.
- మీ వ్యక్తిగత జీవితం, ఆలోచనలు ఇతరులతో పంచుకోవద్దు. దానితో మీ బలహీనతలు బయటపడవచ్చు..
- అవి తెలుసుకున్న మీ సన్నిహితులే మిమ్మల్ని చులకనగా చూస్తారు.. ఇబ్బందులకు గురిచేస్తారు. భవిష్యత్తులో మీరు ముందుకు సాగలేరు...
- నువ్వు అంతా మంచే కోరుకుంటావు అందరికీ మంచే చేస్తావు.. కానీ నీ పైన ఈర్ష్యతో నీ గురించి చెడు ఆలోచించి చెడు చేసేవారే ఎక్కువ..
- శత్రువులతో మనం అప్రమత్తంగానే ఉంటాము.. కానీ ఇది కలికాలం.. మీ సన్నిహితులతో కూడా అప్రమత్తంగా ఉండడం అత్యంత అవశ్యకం...

- కేసారం పెంటా రెడ్డి


11లో

### వైద్య శాస్త్రంలో ముగ్గురిని వరించిన
# నోబెల్ బహుమతి

- మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రతిష్ఠాత్మక పురస్కారం
- రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలు చేసినందుకు నోబెల్
- ఈ నెల 13 వరకు కొనసాగనున్న నోబెల్ బహుమతులు

## సమాజంలో జ్ఞాన జ్యోతిని వెలిగిస్తున్నది బ్రాహ్మణులే


11లో

- శాస్త్రాలతో పాటు శస్త్రాలను కూడా బ్రాహ్మణులు పూజిస్తారన్న రేఖా గుప్తా
- బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రతి ప్రభుత్వం పాటుపడాలని వ్యాఖ్య
- 27 ఏళ్లుగా ఢిల్లీ అభివృద్ధి చాలా నెమ్మదిగా సాగిందన్న రేఖ

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు


11లో

# నల్లగా మారుతున్న ఎర్రకోట

## శాస్త్రవేత్తల అధ్యయనంలో ఆందోళనకర అంశాలు

- ఢిల్లీ ఎర్రకోట రంగు మార్పు
- కాలుష్యం కారణంగా నల్లగా మారుతున్న ఎర్రరాయి గోడలు
- 'బ్లాక్ క్రస్ట్ ' వల్లే సమస్య అని తేల్చిన అధ్యయనం
- వాహన, పారిశ్రామిక కాలుష్యమే ప్రధాన కారణం
- కట్టడం పటిష్ఠతకు ముప్పు అని నిపుణుల హెచ్చరిక


11లో


11లో

## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ కమిషన్ బృందం భేటీ
- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం
- 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం

## విదేశాల్లో చదవాలనుకునేవారికి శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు


11లో

- విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణాలు అందించేందుకు కొత్త పథకం
- ప్రభుత్వమే గ్యారంటీ.. 14 ఏళ్లలో చెల్లించే వెసులుబాటు
- రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చాలని నిర్ణయం
- 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత సంక్షేమ శాఖలకే
- కులవృత్తుల ఆధునికీకరణకు పెద్దపీట.. ఆధునిక పనిముట్లు పంపిణీ
- గత సర్కారు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1700 కోట్లు

## స్థానిక ఎన్నికల్లో చక్రం తిప్పనున్న
# బీసీ రిజర్వేషన్లు..!

- ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారనున్న బీసీల సంఖ్య..
- గ్రామీణ ప్రాంతాల్లో అధిక ప్రభావం చూపనుంది..
- బీసీ రిజర్వేషన్స్ గణనీయంగా పెంచిన కాంగ్రెస్ పార్టీ..
- కొందరు సీనియర్స్ పక్కకు తప్పుకోవాల్సిన పరిస్థితి..

12లో



# సంపాదకీయం

## పీఓకేలో తిరుగుబాటు భారత్ కి ఆయుధమా..

పాక్ ఆక్రమిత కశ్మర్ లో ఇప్పుడు ప్రజా తిరుగుబాటు జరుగుతోంది. ప్రజలంతా పాక్ ప్రభుత్వంపై తిరుగబడుతున్నారు. అన్నీ స్తంభించిపోయాయి. ప్రజల్ని కట్టడి చేయడానికి పాకిస్తాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని పంపింది. వారు ఆందోళనలపై కాల్పులు జరిపి కొంత మంది చనిపోవడానికి కారణం అయ్యారు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇప్పుడు పీవోకేలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది.తిరుగుబాటుదారులు పాకిస్తాన్ ప్రభుత్వం వద్ద 30కిపైగా డిమాండ్లు పెట్టారు. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం చర్చలకు కమిటీని నియమించిది. ఆ డిమాండ్లను తీర్చేంత శక్తి పాక్ ప్రభుత్వం వద్ద లేదు. ఏదో విధంగా టైంపాస్ చేయాలని.. ఘర్షణలు చెలరేగకుండా.. తిరుగుబాటును ఆపేయాలని అనుకుంటోంది. అక్కడ జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనపై భారత్ స్పందించింది. వాటికి పాకిస్తాన్ ను బాధ్యత వహించేలా చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఇటీవల ఆఫ్ఘన్ శివార్లలో సొంత దేశ ప్రజలపై సైన్యంతో మిస్సైళ్ల దాడి చేయించింది పాకిస్తాన్. ముప్ఫై మందికిపైగా చనిపోయారు. వారంతా టెర్రరిస్టులని పాక్ చెప్పుకుంది.ఓ వైపు బలూచిస్తాన్, మరో ఆఫ్ఘన్ సరిహద్దు ప్రాంతాలు, మరో వైపు పీవోకే ఇలా.. అన్ని వైపుల నుంచి పాకిస్తాన్ సమస్యలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో భారత్ పాకిస్తాన్ కు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఆ దేశం మళ్లీ ఉగ్రవాద కార్యకలాపాలను పెంచుతోందని .. ఈ సారి కుట్రలు చేస్తే ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తోంది.పహల్గాం దాడితో ఉగ్రవాదులపై ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత, పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి చర్చ జరుగుతోంది. కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుంది. భారతదేశంలో పీవోకేలో చేరాలనే డిమాండ్లు పెరిగాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పీవోకే అనేది భారత్‌లోని భాగమే. త్వరలోనే పీఓకే భారతదేశంలో మళ్లీ చేరుతుందని చెప్పారు. పీవోకే యుద్ధం ద్వారా కాకుండా, చర్చల ద్వారా దేశానికి తిరిగి వస్తుందని అనుకోవాలా? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నందుకు దేశ ప్రజలకు ఇది బాధాకరమైన విషయంగా మిగిలిపోయింది. గిల్గిట్ బాల్టిస్తాన్ నుంచి హుంజా లోయ వరకు భారతదేశంలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాం అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌ను తిరిగి తీసుకురావడం అనేది ప్రభుత్వం ప్రకటన మాత్రమేనా లేదా నిజంగా పీఓకేను తిరిగి భారత్‌లో విలీనం సాధ్యమవుతుందా అనే విషయాలపై రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన కొన్ని సమాధానాలను ఇచ్చింది. పీవోకే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం అంటే పాకిస్తాన్‌పై చర్చలకు ఒత్తిడి పెంచడం. మరోవైపు భారత ప్రతినిధులు ప్రపంచంలోని పలుదేశాలకు వెళ్లి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని.. దాని ద్వారా ప్రపంచానికి కలుగుతున్న నష్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరిస్తూ పాక్ పై దౌత్యపరంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. పీవోకేను తిరిగి తీసుకురావడానికి రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. మొదటి మార్గం చర్చలు జరపడం, రెండవ మార్గం సైన్యాన్ని రంగంలోకి దింపి యుద్ధం చేయడం. పీవోకేపై మాట్లాడటానికి పాక్ మీద ఒత్తిడి పెంచి చర్చలకు రప్పించాలని ప్లాన్ చేస్తోంది కేంద్రం. అది అంత సులభం కాదు.2019లో పార్లమెంట్‌లో అమిత్ షా పీవోకే గురించి ప్రకటన చేసినప్పుడు, దేశం మొత్తం భావోద్వేగానికి లోనైంది. పీవోకే భారత్ లోని ఓ ముక్క మాత్రమే కాదు, అది ముఖ్యమైన భాగం. గిల్గిట్ నుంచి బాల్టిస్తాన్ వరకు ఉన్న ప్రాంతం భూతల స్వర్గం లాంటిది.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భాగం మూడు భాగాలు అయింది. పాకిస్తాన్ ద్వారా చైనా ఆక్రమణలోకి వెళ్ళిన ఒక భాగం, దీనిని అక్సాయి చిన్ అని పిలుస్తారు. రెండవ భాగం గిల్గిట్ బాల్టిస్తాన్, మిగిలిన మూడవ భాగం పీవోకే. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని 5,180 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని చైనాకు ఇచ్చింది. రెండవ భాగం అంటే గిల్గిట్‌లో 14 జిల్లాలు ఉండగా, మిగిలిన భాగం పీవోకేలో 10 జిల్లాలు ఉన్నాయి.స్వాతంత్ర్యం సమయంలో జమ్మూ కాశ్మీర్ రాజు హరి సింగ్ వేరుగా ఉండాలని చెప్పకపోతే పాకిస్తాన్ కాశ్మీర్‌లోని ఈ భాగాన్ని ఆక్రమించేది కాదు. 1947లో విభజన తర్వాత కొన్ని రోజులకు పీవోకే ఏర్పాటు ప్రారంభమయింది. 1947 ఆగస్టు 12న హరి సింగ్ భారత్‌లోనూ, పాకిస్తాన్‌తోనూ ఉండనని నిర్ణయించుకున్నాడు. జమ్మూ కాశ్మీర్‌ను స్వతంత్ర ప్రాంతంగా ఉంచాడు. కానీ కొన్ని రోజుల తర్వాత పాకిస్తాన్ సైన్యం కాశ్మీర్‌లోకి చొచ్చుకువచ్చింది. 1947 అక్టోబర్ 22న – పాకిస్తాన్ గిరిజనులు ట్రక్కులలో కాశ్మీర్‌లోకి చొరబడ్డారు. అక్టోబర్ 23న జమ్మూ కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించారు. దాని తరువాత. పాకిస్తాన్ పాలనపై అసంతృప్తి, పీవోకేను ఉగ్రవాద కేంద్రంగా ఉపయోంచడం ఓ కారణం. ఆపరేషన్ సింధూర్లో లష్క, జైష్ ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఎక్కువ భాగం పీవోకేలో ఉన్నాయి.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లో వారిపై వ్యతిరేకత వినిపిస్తున్న చిత్రాలు సర్వసాధారణం. పీవోకేలో ముజఫ్ఫరాబాద్, నీలం లోయ, మీర్‌పూర్, కోట్లీ వంటి ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలు చాలా అందంగా ఉంటాయి, కానీ పాకిస్తాన్ తమ స్వలాభం కోసం వాటి రూపురేఖలు మార్చింది. మీర్‌పూర్ నుండి భింబర్ లోయ వరకు నివసించే ప్రజలు పాకిస్తాన్ నుంచి విముక్తి పొంది శ్రీనగర్, సోనమార్గ్, గుల్మార్గ్ ప్రజల వంటి జీవితాన్ని కోరుకుంటున్నారు. ఇదంతా వ్యూహాత్మకమేనని అంచనా వేస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇటీవల .. పాకిస్తాన్ తీరుపై హెచ్చరికలు జారీ చేయడానికి కూడా ప్రత్యేకమైన వ్యూహం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకోవడం బీజేపీ ప్రభుత్వానికి దీర్ఘకాల లక్ష్యం. ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలి పెట్టేందుకు సిద్ధంగా లేదు. భారతదేశం వద్ద ఉన్న దానికంటే చైనా, పాకిస్తాన్ ఆక్రమణలో అధిక భూభాగం ఉంది. పాకిస్తాన్ పీవోకేలోని పెద్ద భాగాన్ని చైనాకు అప్పగించింది. దాంతో చైనా పాకిస్తాన్‌లో తమ ప్రభావాన్ని పెంచుకుంటూ భారత్ పై ఆధిపత్యం కోసం చూస్తోంది. రోడ్డు ద్వారా కొత్త మార్గాన్ని నిర్మిస్తోంది. చైనా గిల్గిట్ ద్వారా పాకిస్తాన్‌లోకి వెళ్తుంది. పీవోకే భారతదేశంలో చేరితే, అన్ని రకాల విభజన సమస్యల నుంచి ఉగ్రవాదం వరకు పరిష్కారం అవుతాయి. పీవోకే భారతదేశంలో చేరితే, పాకిస్తాన్, చైనా మధ్య సంబంధం బలహీనపడుతుంది. పీవోకే ద్వారా ఆ దేశాలు సహచరులుగా ఉన్నాయి. పీవోకే లభిస్తే, భారత సరిహద్దులు నేరుగా ఆఫ్ఘనిస్తాన్‌తో కలుస్తాయి.అయితే పీవోకేను స్వాధీనం చేసుకునే క్రమంలో దేశమంతా అలజడి రేగాలని కోరుకోవడం లేదు. సింపుల్ గా పనులు పూర్తి చేయాలని అనుకుంటోంది. ఆ దిశగానే జరుగుతున్న ప్రణాళికల్ని అమలు చేస్తున్నట్లుగా అనుకోవచ్చు

# సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు




విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
ప్రతిపక్షంగా వైసీపీ పూర్తిగా విఫలమయింది. అసలు ప్రభుత్వంపై పోరాటం అనే మాటను మర్చిపోయింది. ఇంట్లో ఖాళీగా పడుకున్నారు? అంటే సరే భయం ..లేకపోతే ఇప్పుడు పోరాడి ప్రయోజనం ఏమీ లేదని అనుకుంటారు. కానీ ప్రభుత్వానికి మేలు జరిగే అంశాలపై పోరాడుతున్నారు. అలాంటి వాటిపై ఎంత ఎక్కువ చర్చ జరిగితే ప్రభుత్వానికి మేలు జరుగుతుందో అలాంటి అంశాలను ఎంచుకుని రాజకీయాలు చేస్తున్నారు. మెడికల్ కాలేజీల అంశంపై వైసీపీ చేస్తున్న పోరాటం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. టీడీపీ కోసం పోరాటం చేస్తున్నట్లుగా ఉందని సెటైర్లు వేస్తున్నారు.మెడికల్ కాలేజీలను ప్రైవేటు వరం చేస్తున్నారని జగన్ రెడ్డి అంటున్నారు. తాను కట్టించేశానని ? వాటిని అమ్మేస్తున్నారని అంటున్నారు. తాను కట్టించిన వాటిని చూసేందుకు ప్రత్యక్ష పర్యటనకు వెళ్తున్నారు. ఆయన ఎంత మాత్రం కట్టించారో అందరూ చూశారు. ఇంకా పునాదులు కూడా దాటలేదు. భవనాలు కడితే సరిపోదు.. మెడికల్ కాలేజీ అంటే.. ఓ వ్యవస్థ ఉండాలి.. క్వాలిటీ విద్య ఉండాలి.. అవి లేకపోతే ఇంజినీర్లు వచ్చినట్లుగా డాక్టర్లు వస్తారు..కానీ ప్రయోజనం ఏమిటి?. ఈ మాత్రం సాధారణ ప్రజలకూ తెలుసు. ప్రభుత్వ ఆస్పత్రులు ఎలా ఉన్నాయో అందరూ చూస్తున్నారు. అదే ప్రైవేటులో ఉంచి పేదలకు ఉచితంగా సేవలు .. అతి తక్కువకు నాణ్యమైన వైద్యం అందించే ఏర్పాటు చేస్తే ఎంత బాగా ఉంటుందో ప్రజలకు తెలుసు. అందుకే వైసీపీ.. మెడికల్ కాలేజీల ఇష్యూకు ప్రజల్లో స్పందన లేదుఅదే సమయంలో వైద్య విద్య అనే దానికి చాలా మందికి డిస్ కనెక్ట్ అయిపోయారు. కేవలం డాక్టర్ టార్గెట్ పెట్టుకుని ఏళ్ల తరబడి ప్రయత్నించేవారు స్వల్పమే. అలాంటి వారికి ఇప్పుడు ఉన్న విధానం మంచిదే అనిపిస్తోంది. పీపీపీకి ఇచ్చినా అందులో ప్రభుత్వం చేతిలో పూర్తిగా ఉన్నప్పుడు ఉన్న కోటాలోనే సీట్ల కేటాయింపు ఉంటుంది. పేదలకు ఒక్క సీటు కూడా నష్టం జరగదు. జగన్ రెడ్డి ఇచ్చిన జీవో ప్రకారమే ఉంటాయి. మరి ఎక్కడ అన్యాయం జరుగుతుందన్నది వైసీపీ చెప్పలేకపోతోంది. ఇప్పుడు మెడికల్ కాలేజీల వల్ల ఏమైనా చర్చ జరిగితే.. పీపీపీ మంచిదే అన్న వైపే జరుగుతున్నాయి. ఇది వైసీపీ .. టీడీపీకి చేసిన మేలు.ఎక్కువ మంది ప్రజల్ని ప్రభావితం చేసే అంశాలపై రాజకీయం చేసి.. తమ బలం పెంచుకోవాలని ఏ ప్రతిపక్షమైనా అనుకుంటుంది. కానీ వైసీపీ తీరు భిన్నంగా ఉంది. ప్రభుత్వం చేసే పనుల్లో మంచి ఎక్కువగా ఉందని.. అందరికీ తెలిసేలా చేయడానికి.. చర్చ జరిగేలా చేయడానికి రాజకీయాలు చేస్తోంది. వైసీపీ ఇంతలా ఎందుకు సరెండర్ అవుతుందోనని .. కరుడు గట్టిన వైసీపీ నేతలు కూడా ఫీలవుతున్నారు. ఇలాంటి రాజకీయాలు చేయడం కన్నా.. ఇంట్లో పడుకోవడం మంచిదని అనుకుంటున్నారు.

జగన్ యూరప్ టూర్ ? ఈ సారి ఎంత మంది ?

జగన్ రెడ్డి వచ్చే వారం మూడు రోజుల షో చేసి యూరప్ వెళ్లబోతున్నారు. ఒక రోజు పార్టీ నేతల సమావేశంలో పాత స్క్రిప్ట్ చదవనున్నారు. మరో రోజు ఓ పెళ్లికి వెళ్లి సీఎం సీఎం నినాదాలు చేయించుకోనున్నారు. మరో రోజు అనకాపల్లిలో తాను కట్టేశానని చెప్పుకుంటున్న మెడికల్ కాలేజీని చూసి రానున్నారు. ఆ తర్వాత యూరప్ పర్యటనకు వెళ్తారు. నెలాఖరులోనే వస్తారు. అయితే ఈ సారి ఆయన పర్యటనలో ఉండగా ఎంత మంది ఎంపీలు రాజీనామా చేయబోతున్నారు అనే చర్చ ప్రారంభమయింది.గతంలో ఆయన ఓ సారి విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు విజయసాయిరెడ్డి గుడ్ బై చెప్పారు. అంతకు ముందు ఇద్దరు ఎంపీలు అలాగే రాజీనామా చేశారు. ఈ సారి యూరప్ పర్యటనకు వెళ్తూంటే ఎవరు గుడ్ బై చెప్పబోతున్నారన్న గుసగుసలు అందుకే ప్రారంభమయ్యాయి. రాంకీ సంస్థల యజమాని.. జగన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు ఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి పై గతంలోనే ప్రచారం జరిగింది. కానీ ఆగిపోయారు. పెద్దగా ఖండించలేదు. అలాగే మరో ఇద్దరు ఎంపీలపైనా అనుమానాలు ఉన్నాయి.తన పార్టీ నేతల్ని జగన్ రెడ్డే బీజేపీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. బీజేపీ దగ్గర నుంచి వ్యక్తిగతంగా ప్రయోజనాలు పొంది.. ఇలా ఎంపీలను ఆ పార్టీలోకి పంపుతున్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. జగన్ దేశంలో లేకపోతే సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు చేయాల్సిన రాజకీయాలు చేస్తారు. అందుకే.. ఖచ్చితంగా కొన్ని కీలక పరిణామాలు ఉంటాయని మాత్రం గట్టిగా నమ్ముతున్నారు

# జనంలోకి జనసేన



విజయవాడ,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నజనసేన పార్టీ, సంస్థాగత బలోపేతంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ దిశగా పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. కేవలం ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి, రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడానికి త్రిశూల వ్యూహం అమలు చేయాలని ఆయన తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు పలువురు పార్టీ కీలక నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక అంశాలను పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడంలో భాగంగా, ప్రతి ఐదు నియోజకవర్గాలకు ఒక ఎమ్మెల్యేను ఇన్ ఛార్జ్ గా నియమించారు. ఈ ఇన్ ఛార్జ్లు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేయడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో సహాయపడటం వంటి ముఖ్య బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. కేవలం జనసేన పార్టీ బలోపేతం గురించే కాకుండా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఇచ్చిన హామీలు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చూడటం, పారదర్శక పాలన అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం దీని ఉద్దేశం. ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని పవన్ సూచించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం ఈ పర్యటనల ముఖ్య లక్ష్యం.పార్టీ బలోపేతానికి పవన్ కల్యాణ్ త్రిశూల వ్యూహం రూపొందించారు. ఇది మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంది. మొదటిది ప్రభుత్వపరమైన సమన్వయం. జనసేన నేతలు, కార్యకర్తలు క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కేడర్ పని చేయాలి. రెండోది సంస్థాగత పటిష్టత. నియోజకవర్గాల ఇన్ ఛార్జ్ల నియామకం ద్వారా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం ఇందులో ఓ భాగం. బూత్ స్థాయి కమిటీల వరకు క్రియాశీలకంగా ఉండేలా చూడాలని, యువతను, మహిళలను పార్టీలోకి ఆహ్వానించి, వారికి తగిన బాధ్యతలు అప్పగించాలని సూచించారు. మూడోది జనంలోకి జనసేన. పవన్ కల్యాణ్ స్వయంగా జిల్లాల్లో పర్యటించడం ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోవాలనుకుంటున్నారు. గతంలో వారాహి విజయ యాత్ర స్ఫూర్తితో మరింత విస్తృతంగా ప్రజలతో మమేకం కావడం ఈ వ్యూహంలో భాగం.ప్రభుత్వంలో కీలక బాధ్యతలు, మరోవైపు సినిమా రంగంలో కమిట్‌మెంట్ల కారణంగా పవన్ కల్యాణ్ బిజీగా ఉంటున్నారు. ఇకపై కొంత సమయాన్ని జనం కోసం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల నుంచే పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనల్లో ఆయన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, పార్టీ కార్యకర్తలతో, సామాన్య ప్రజలతో నేరుగా సమావేశం కానున్నారు. తన బాధ్యతలను సమర్థవంతంగా సమన్వయం చేసుకుంటూ, పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని పవన్ కల్యాణ్ గట్టి సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన పార్టీని కేవలం కూటమిలో భాగస్వామిగానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్ణయించగలిగే ఒక బలమైన శక్తిగా నిలబెట్టాలనే లక్ష్యంతో పవన్ కల్యాణ్ అడుగులు వేస్తున్నారు. మరి సంస్థాగత మార్పులు, క్షేత్ర స్థాయి పర్యటనలతో కూడిన ఈ సమన్వయ వ్యూహం జనసేనకు రాబోయే రోజుల్లో ఏ విధంగా ఫలితాలనిస్తుందో చూడాలి.

## రియల్ రంగానికి బూమ్...




విశాఖపట్టణం, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి గాడిలో పడటానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తోంది. భవన నిర్మాణ , లేఅవుట్ ఆమోదాల సరళీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ, అమరావతి అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, భూ వివాదాల తగ్గింపు వంటి అనేక చర్యలు తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ఏపీ భవన నియమాలు–2017 , ఏపీ భూమి అభివృద్ధి నియమాలు–2017లో మార్పులు తీసుకుని, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేసింది. లేఅవుట్‌లలో కనీస రోడ్డు వెడల్పును 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించారు. గేటెడ్ కమ్యూనిటీలకు , హై–రైజ్ భవనాలకు ఆమోదాలు సరళీకరించారు. 30 మీటర్లకు పైబడిన భవనాలకు మాత్రమే పర్యావరణ డెక్ అనుమతులు అవసరం, ఐదు అంతస్తులకు దిగువ భవనాలకు ఆమోదాలు అవసరం లేదు. 500 చదరపు మీటర్లు మించిన ప్లాట్లలో సెల్లార్లు నిర్మించవచ్చు. టీడీఆర్ బాండ్ కమిటీలో రెవెన్యూ అధికారులు, సబ్–రిజిస్ట్రార్లను తొలగించి, ప్రక్రియలను వేగవంతం చేశారు.దేశంలో మొదటిసారిగా భవన, లేఅవుట్ ఆమోదాలకు ఏకీకృత సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇది బిల్డర్లకు సమయాన్ని ఆదా చేస్తుంది. హై–రైజ్ భవనాలకు సడలింపులు, నాన్–హై–రైజ్ భవనాల ఎత్తును 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, రెపో రేట్ కట్‌తో హౌసింగ్ లోన్లు చౌకగా దొరకడం మరింత మేలు చేస్తోంది.నాలా చట్టాన్ని రద్దు చేసి, వ్యవసాయ భూములను నాన్–అగ్రికల్చరల్ ఉపయోగాలకు మార్చడానికి సౌలభ్యం కల్పించారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, హైవేల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ నిర్ణయాలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం 2025లో 15–20 శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనాలు మార్కెట్ వర్గాలు వేస్తున్నాయి.

# వ్యూహం లేని ప్రచారం..



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రస్తుతం తగిన వ్యూహం లేకుండా ముందుకెళ్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆత్రుతతో, సరైన ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్న కొందరు సోషల్ మీడియా కార్యకర్తల చర్యలు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ఒక శక్తివంతమైన ఆయుధంగా మారిన నేపథ్యంలో వైసీపీ దానిని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వైసీపీ ఆవిర్భావం నుంచే సోషల్ మీడియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. 2014 నుండి 2019 వరకు పార్టీ సోషల్ మీడియా సైనికులు ఆన్‌లైన్ వేదికలపై తీవ్రమైన ప్రచారం చేశారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పులను వెలికి తీసి, ప్రజల్లో పార్టీకి విశ్వాసం పెంచే దిశగా కృషి చేశారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో వైసీపీ భారీ విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా విభాగం నియంత్రణ తప్పినట్లుగా కనిపించింది. పార్టీ ఆధీనంలో ఉన్న పేజీల్లో అసభ్య పదజాలం, అనవసర విమర్శలు, నిర్ధారణలేని సమాచారం ఎక్కువగా రావడం ప్రారంభమైంది. దీని వల్ల పార్టీ ఇమేజ్ దెబ్బతిన్నదనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది.2024 ఎన్నికల్లో వైసీపీ ఎదుర్కొన్న తీవ్ర పరాజయానికి కూడా సోషల్ మీడియా దుర్వినియోగం ఒక కారణమని అనేక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల తరువాత కూడా కొందరు పాత అలవాట్లను వదలకపోవడం వల్ల పోలీసులు కేసులు నమోదు చేయడం, అరెస్టులు జరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ అధినాయకత్వం సోషల్ మీడియా కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, “హద్దులు దాటొద్దు” అని హెచ్చరించినప్పటికీ, కొందరు మాత్రం అభిమానంతో, ఆవేశంతో చేస్తున్న పోస్టులు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయిఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దీనికి ఉదాహరణలుగా నిలిచాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులపై వైసీపీ సోషల్ మీడియా వర్గాలు ప్రచారం చేయగా, ఇతర రాష్ట్రాల ఫొటోలను వాడడం వల్ల విమర్శలు ఎదురయ్యాయి. అలాగే ఆసియా కప్ సందర్భంగా క్రికెటర్ తిలక్ వర్మ (తో జగన్ ఉన్నట్లు ఒక ఫొటోను వైరల్ చేయడం తీవ్ర విమర్శల పాలైంది. అసలు ఆ ఫొటో నిజం కాదని బయటపడటంతో ప్రభుత్వం అనుకూల మీడియా వైసీపీపై ఫేక్ ప్రచారం చేస్తున్నదని దాడి చేసింది.ఈ సంఘటనల వల్ల పార్టీ సోషల్ మీడియా విభాగం సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం సరైన మార్గనిర్దేశం ఇవ్వకపోవడంతో జగన్‌కి తెలియకుండానే ఆయన ప్రతిష్ఠ దెబ్బతింటోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ సోషల్ మీడియా నిర్వహణపై కఠిన నియంత్రణలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

# పెద్దిరెడ్డి ఫ్యామిలీ దూరమౌతోందా

కడపభారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:హన్ రెడ్డిని ఎందుకు కలవలేదు? జగన్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఎందుకు తన ఇంటికి పిలవలేదు? పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సడన్ గా ఎందుకు ప్రెస్ మీట్ పెట్టారు? చంద్రబాబుతో ఎటువంటి ఒప్పందం లేదని ఎందుకు చెప్పారు? చివరివరకు జగన్మోహన్ రెడ్డి తోనే తాము నడుస్తామని ఎందుకు ప్రకటించారు? చంద్రబాబు తమను వేధిస్తున్నారని ఎందుకు చెప్పారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. పెద్దిరెడ్డి కుటుంబం అంటేనే చంద్రబాబుకు ప్రత్యర్థి. ఆపై దశాబ్దాల వైరం. అదే పెద్దిరెడ్డి వైయస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. రాజశేఖర్ రెడ్డి తో మంచి అనుబంధము ఉంది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రయాణంలో అడుగులు వేసింది ఈ కుటుంబం. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తరువాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి జగన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. అయితే సడన్ గా ఈ పరిణామాలు ఏంటి? అనేది పొలిటికల్ వర్గాల్లో ఒక రకమైన చర్చ. వరుసగా జరుగుతున్న పరిణామాలతో ఏదో జరుగుతోందన్న అనుమానాలు మాత్రం పెరుగుతున్నాయి.జగన్మోహన్ రెడ్డి కోసం పరితపించారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి( అప్పట్లో కాంగ్రెస్ లో ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని తీవ్రంగా వ్యతిరేకించి.. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడ్డారు. రాయలసీమ మొత్తాన్ని జగన్మోహన్ రెడ్డి కంట్రోల్లో పెట్టే విధంగా పావులు కదిపారు పెద్దిరెడ్డి. అందుకే జగన్మోహన్ రెడ్డి సైతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. అయితే 2024 ఎన్నికల ఫలితాలు జగన్మోహన్ రెడ్డిని ఆశ్చర్యపరిచాయి. పెద్దిరెడ్డి పై అనుమానం పెంచాయి. రాయలసీమ మొత్తం కూటమి ప్రభంజనం సృష్టిస్తే.. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఎలా గెలిచింది అన్నది జగన్మోహన్ రెడ్డిలో పుట్టుకొచ్చిన అనుమానం. ఏదైనా మ్యాచ్ ఫిక్సింగ్ ఉందా? అన్నంతగా



అనుమానం పెరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇవి క్రమేపి పెరుగుతూ వచ్చాయి. పెద్దిరెడ్డి కుటుంబాన్ని జగన్ దూరం చేసుకునే పరిస్థితి వచ్చినట్లు బయట ప్రచారం జరుగుతోంది.అయితే ఈ మొత్తం పరిణామాల వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు అన్నది ప్రధాన ఆరోపణ. బయట కూడా అదే ప్రచారం సాగుతోంది. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు, పార్టీలో నెంబర్ 2 స్థానానికి ఎదిగిన నేతలను.. ఒక పద్ధతి ప్రకారం బయటకు పంపించడంలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఉందన్నది ఒక అనుమానం. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆధిపత్యాన్ని సహించలేకపోయారట సజ్జల. పైగా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవహారాలన్నీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చూసేవారు. పార్టీ కోసం తాము కష్టపడితే ఆర్థికంగా పెద్దిరెడ్డి కుటుంబం బలోపేతం అయింది అన్నది సజ్జలలో ఉన్న అనుమానం అని వైసిపి వర్గాలు అంతర్గత చర్చల్లో చెబుతుంటాయి. అందుకే ఒక వ్యూహం ప్రకారం జగన్మోహన్ రెడ్డిలో అనుమానాలు పెంచడంలో సజ్జల రామకృష్ణారెడ్డి సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. అందుకే లిక్కర్ కుంభకోణం జరిగిన తర్వాత పూర్తిగా సీన్ మారినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని రకాల ఒప్పందాలు జరిగినట్టు.. కూటమి ప్రభుత్వానికి పెద్దిరెడ్డి కుటుంబం సరెండర్ అయినట్లు ఒక కొత్త ప్రచారం పుట్టుకొచ్చింది. ఇవన్నీ పెద్దిరెడ్డి కుటుంబానికి తీవ్ర మనస్తాపానికి గురిచేసినట్లు తెలుస్తోంది. అయితే ఒకే ఒక్క వ్యూహంతో వైసీపీలో పెద్దిరెడ్డి ప్రత్యర్థులు ప్రచారం మొదలు పెట్టినట్లు సమాచారం. ఆయన ముందు ఏకైక ఆప్షన్ బిజెపి అన్నట్టు ఒక సీన్ క్రియేట్ చేసినట్లు తెలుస్తోందిగన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ను స్వయంగా జైలుకు వెళ్లి పరామర్శించారు జగన్మోహన్ రెడ్డి. అటు తరువాత ఆయన బెయిల్ కోసం కూడా న్యాయ సహాయం చేశారు జగన్ మోహన్ రెడ్డి. జైలు నుంచి బయటకు వచ్చాక తన ఇంటికి పిలిపించుకొని మరి వల్లభనేని వంశీని పరామర్శించి ధైర్యం చెప్పారు. కానీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విషయంలో అలా చేయలేదు. కనీసం పరామర్శించలేదు. తన ఇంటికి పిలవలేదు.

అదే సమయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారు. తమను చంద్రబాబు వేధించారని.. అతనితో ఎటువంటి ఒప్పందాలు లేవని తేల్చి చెప్పారు. అంతటితో ఆగకుండా జగన్మోహన్ రెడ్డి తోనే చివరి వరకు ప్రయాణం అని ప్రకటించారు. ప్రత్యేకంగా ఈ ప్రకటన చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే జగన్ తో పెద్దిరెడ్డి కుటుంబానికి ఆ స్థాయిలో సాన్నిహిత్యం ఉంది. ఎప్పుడైతే మిథున్ రెడ్డి ఆ ప్రకటన చేశారు తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం పెరిగింది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్లో సజ్జల వైపే అందరి వేళ్ళు చూపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# చిన్నమ్మకు ఇంకా టైముందా..

రాజమండ్రి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరికి ఇప్పట్లో పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో ఆమె కేంద్ర మంత్రి పదవి వస్తుందని అనుకున్నారు. కానీ నర్సాపురం పార్లమెంటు సభ్యుడు శ్రీనివాసవర్మను కేంద్ర మంత్రివర్గంలోకి అనూహ్యంగా తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీకి మాత్రం రెండు పదవులు లభించాయి. తెలంగాణలో ఎనిమిది స్థానాలను గెలవడంతో ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ఏపీలో మూడు పార్లమెంటు స్థానాలు దక్కడంతో ఒకే ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. కేంద్ర మంత్రి వర్గ విస్తరణ జరిగినప్పటికీ పురంద్రీశ్వరికి అవకాశం లభించదన్నది ఆమెకు తెలియంది కాదు... ఎందుకంటే



టీడీపీ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న గుంటూరు పార్లమెంటుసభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ప్రధాన కారణం. ఆయనను కేంద్ర మంత్రి వర్గం నుంచి తప్పించే ఛాన్సులు అయితే లేవు. ఎందుకంటే పెమ్మసాని లోకేశ్ కు, చంద్రబాబుకు అత్యంత ఆప్తుడు. ఆయన అమెరికాలో ఆర్థికంగా స్థిరపడి కూడా తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీలో చేరారు. పెమ్మసాని కమ్మ సామాజికవర్గం కావడంతో ఇకపురంద్రీశ్వరికి ఆకోటాలో మంత్రివర్గంలో చోటు దక్కుతుందని రాజకీయాలు తెలిసిన వారు ఎవరూ అనుకోరు. ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరిని కేంద్ర కేబినెట్ లో ఒకే రాష్ట్రం నుంచి చేర్చుకునే అవకాశం లేదు. అందుకేపురంద్రీశ్వరికి భవిష్యత్ లోనూ కేంద్ర మంత్రి పదవి దక్కదు... ఇక జాతీయ అధ్యక్ష పదవి అనికొన్నాళ్లు పురంద్రీశ్వరి పేరు వినిపించింది. అయితే నరేంద్ర మోదీ, అమిత్ షాలు ఆ పదవిని పురంద్రీశ్వరికి అప్పగిస్తామని అనుకోలేమని పార్టీ నేతలే చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు అనేక సార్లు బీజేపీతో కటీఫ్ చెప్పి బయటకు వెళ్లడం, చంద్రబాబుకు పురంద్రీశ్వరికి స్వయానా వదిన కావడంతో జాతీయ అధ్యక్ష పదవి కూడా దక్కుతుందని అనుకోలేం. అలాగే లోక్ సభలో కూడా అత్యున్నత పదవి లభిస్తుందని ఊహాగానాలు వినిపించినా అవి అంతవరకే పరిమితమవుతాయంటారు. మొత్తం మీద చిన్నమ్మకు ఈ టర్మ్ లో మాత్రం ఎటువంటి పదవులు.. ఇటు ప్రభుత్వంలో కానీ, అటు పార్టీలో కానీ దక్కే అవకాశాలు లేవన్నది పార్టీ నేతలే బహిరంగంగా అంటున్నారు. మరి పురంద్రీశ్వరికి పదవి దక్కాలంటే వచ్చే ఎన్నికల వరకూ ఆగాల్సిందేనంటున్నారు.
==============

## చలాన్లు పెండింగ్ ఉంటే వెహికిల్ సీజ్

న్యూఢిల్లీ, అక్టోబరు 6,
రోడ్డు ప్రభారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
ణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా.. ఎన్ని కఠిన నిబంధనలు విధించినా ప్రమాదాలు తగ్గడం లేదు. వివిధ కారణాలతో వాహనదారులు రూల్స్ అతిక్రమిస్తున్నారు. జరిమానా విధించినా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో జరిమానా వసూలుతోపాటు వాహనదారుల్లో మార్పు కోసం మరికొన్ని కఠిన నిబంధనలు తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. మోటారు వెహికిల్స్ రూల్స్?1989లో కేంద్రం ప్రతిపాదించిన సవరణలు రవాణా నియంత్రణలో కొత్త పద్ధతులను తీసుకురావడం లక్ష్యంగా ఉన్నాయి. ఇప్పటి వరకు చలాన్ చెల్లించడానికి ఇచ్చిన 90 రోజుల గడువును 45 రోజులకు తగ్గించాలని నిర్ణయించారు. నిర్ణీత గడువులో చెల్లించని వాహనాలు సీజ్ చేసే అధికారం అధికారులకు లభించనుంది.కొత్త నిబంధనల ప్రకారం ఐదుకుపైగా ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదైతే డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. తరచూ నిబంధనలు అతిక్రమించే డ్రైవర్లను నియంత్రించడానికి ఇది సమర్థమైన చర్యగా భావిస్తున్నారు.చలాన్ చెల్లింపులో ఆలస్యం జరిగితే, ఆ వాహనంపై ఏ రకమైన రిజిస్ట్రేషన్, బీమా లేదా విక్రయ లావాదేవీలు చేయడం సాధ్యంకాదని తాజా ముసాయిదా నిబంధనలు చెబుతున్నాయి. ఇది చట్టం సక్రమంగా అమలుకు దోహదం చేస్తుంది.ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఇప్పటి కంటే వేగంగా పరిష్కరించేందుకు, ఘటన చోటు చేసుకున్న మూడు రోజుల్లోపు నోటీసు జారీ చేయడం తప్పనిసరి కానుంది. ఈ చర్యతో వ్యవస్థ పారదర్శకంగా, సమయపాలనతో నడవడం సులభమవుతుంది.ప్రతిపాదనలు తుది రూపం దాల్చే ముందు, వీటిపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించాలని కేంద్రం నిర్ణయించింది. సూచనలు లేదా అభ్యంతరాలు ఉన్నవారు రవాణాశాఖ అదనపు కార్యదర్శికి పంపించవచ్చని తెలిపింది.రోడ్డుపై క్రమశిక్షణ పెంచడం, ట్రాఫిక్ ఉల్లంఘనలు తగ్గించడం కొత్త నిబంధనల ప్రధాన లక్ష్యం. వాహనదారుల్లో చట్టపరమైన అవగాహన, బాధ్యత పెంచడం ద్వారా ప్రమాదాల శాతం తగ్గించాలనే ప్రభుత్వ ఆశయం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే, ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ కఠినతరం కావడంతోపాటు, నగరాల్లో క్రమశిక్షణ గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.
======================

## బీహార్ లో కింగ్ మేకర్ గా పీకే...

పాట్నా, అక్టోబరు 6,
ప్రశాంత్ కిషోర్. పేరుపొందిన రాజకీయ వ్యూహకర్త. మనదేశంలో రాజకీయాలను కూడా కార్పొరేట్ మయం చేసిన వ్యక్తి. పైగా ఎలాంటి రాజకీయాలు చేయాలో..



ఎలాంటి రాజకీయాలు చేస్తే ఓట్లు పడతాయో.. ఒక స్ట్రాటజీ మాదిరిగా అతను చెప్పేవాడు. మనదేశంలో ఉన్న మెజారిటీ రాజకీయ పార్టీలకు అతడు పని చేశాడు. అయితే ఎక్కువసార్లు అతడి ప్రణాళికలు విజయవంతమై.. అతడు పని చేసిన రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. ఏపీలో వైసిపి, టిడిపి, కేంద్రంలో బిజెపి, ఒకానొక సందర్భంలో భారత రాష్ట్ర సమితి, టిఎంసి.. ఇలా అనేక రాజకీయ పార్టీలు అతడి ప్రణాళికలను అమలు చేసి అధికారంలోకి వచ్చాయి. ఎవరికో సేవలు చేసి.. అధికారంలోకి తీసుకొచ్చే బదులు.. తనే ఒక రాజకీయ పార్టీని పెట్టాలని ప్రశాంత్ కిషోర్ అనుకున్నాడు. అనుకున్నది తడవుగా జన్ సూరజ్ పేరుతో పార్టీ ని ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం ఆ పార్టీ బీహార్ రాష్ట్రంలో పోటీ చేస్తోంది.ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో ప్రశాంత్ కిషోర్ పార్టీ బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ముఖ్య పాత్ర పోషించే అవకాశం కనిపిస్తోందని తెలిపింది.. అందువల్లే ప్రశాంత్ కిషోర్ వ్యూహాత్మకంగా ప్రచారం చేస్తున్నారు. అధికార పార్టీని.. ప్రతిపక్ష పార్టీని తనదైన వ్యూహాలతో ఇబ్బంది పెడుతున్నారు. గతంలో ఈ పార్టీలతో పనిచేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనదైన చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారు.. ఏమాత్రం అవకాశం దొరికినా చాలు రెచ్చిపోతున్నారు. తను ఇప్పటికిప్పుడు అధికారంలోకి రాకపోయినా పర్వాలేదు గానీ.. బీహార్ రాష్ట్ర అభివృద్ధిని మాత్రం విస్మరించేది లేదని ప్రశాంత్ కిషోర్ చెప్తున్నారు..రాజకీయ వ్యూహ కర్తగా పేరుపొందిన ప్రశాంత్ కిషోర్ పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా తాను ఎదుర్కొన్న రాజకీయపరమైన విషయాలను మొహమాటం లేకుండా చెబుతున్నారు. 2021 నుంచి ఇప్పటివరకు కన్సల్టెన్సీ సేవల ద్వారా తాను 241 కోట్లు సంపాదించాలని ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. వీటిలో 30.95 కోట్లు జీఎస్టీ రూపంలో.. 20 కోట్లు ఐటి రూపంలో చెల్లించినట్టు పేర్కొన్నారు. 98.75 కోట్లను పార్టీకి డొనేషన్ రూపంలో ఇచ్చినట్టు వెల్లడించారు. తన నైపుణ్యాన్ని అనుభవాన్ని ఉపయోగించి రెండు గంటలకు 11 కోట్లు తీసుకున్నట్టు ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు.. " రాజకీయాలు , వ్యాపారం వేరువేరు కాదు. ఒక వ్యాపారి ముందస్తు లాభాలను గురించి పెట్టుబడి పెడుతుంటాడు. జనాల అవసరాలకు తగ్గట్టుగా నడుచుకుంటాడు. రాజకీయ పార్టీలు కూడా అంతే. జనాల అవసరాల ఆధారంగా హామీలు ఇస్తుంటాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు

# మహిళా ఓటు బ్యాంక్‌పై కన్ను

రాజమండ్రి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీ వర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలు తమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా "మహిళా పార్టీ" అనిపించుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే "సూపర్ సిక్స్" కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, "తల్లికి వందనం" పథకాలను అమలు చేస్తున్నారు.

దసరా సందర్భంగా మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం.అవి ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకితభావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

## ముద్రగడకు కీలక పదవి...

కాకినాడ, అక్టోబరు 6వైసీపీలో పార్టీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభానికి జగన్ పెద్దబాధ్యతలను అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న కాలంలో ఆయనకు పార్టీలో కీలకమైన పదవి ఇస్తారని అంటున్నారు. ప్రధానంగా కాపు సామాజికవర్గం ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ముద్రగడకు కీలక పదవి ఇవ్వాలని జగన్ ఇప్పటికే నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో బాధపడుతూ కొన్నాళ్లు ఇబ్బందిపడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. కిర్లంపూడిలోని ఆయన సొంత నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. రెండు మూడు నెలల్లో ఆయన యాక్టివ్ అయినవెంటనే ముద్రగడకు కీలక బాధ్యతలను అప్పగిస్తారని అంటున్నారు.... ఇప్పటికే శాసనమండలిలో విపక్ష నేతగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను నియమించారు. ఆయన కూడా కాపు సామాజికవర్గమే.అయితే ఆయన ఉత్తరాంధ్ర జిల్లా నేతగానే గుర్తిస్తారు. ప్రధానంగా ఎక్కువ స్థానాలున్న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలపై బొత్స సత్యనారాయణకు పట్టు లేదు. దీంతో ముద్రగడకు ముఖ్యమైన పదవిని అప్పగించి ఆ రెండు జిల్లాల్లో పర్యటించేలా జగన్ వర్క్ అవుట్ చేస్తున్నారని సమాచారం. రెండు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాలను ముద్రగడ తిరగడమే కాకుండా ఇటీవల జరిగిన పరిణామాలను కూడా వివరించేందుకు ముద్రగడను ఉపయోగించుకోవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ముద్రగడ తో కొంత ఈ రెండు జిల్లాల్లో పార్టీకి హైప్ వస్తుందని భావిస్తున్నారు. .. ఇటీవల అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చిరంజీవి చేసిన వ్యాఖ్యలతో పాటు.. తర్వాత చిరంజీవి చేసిన ప్రకటన కూడా కాపు సామాజికవర్గంలోకి బలంగా వెళ్లింది. కాపు సామాజికవర్గంలో అత్యధిక మంది నందమూరి బాలకృష్ణ మీదనే అసంతృప్తిగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఇది కూటమిపై పడు?తుందా? ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై దాని ప్రభావం ఉంటుందన్న అభిప్రాయంతో వైసీపీ ఉంది. చంద్రబాబు నాయుడు సభలో ఉండి చిరంజీవి చేసిన వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించకపోవడం, పవన్ కల్యాణ్ కూడా చిరుపై చేసిన వ్యాఖ్యలపై రెస్పాండ్ కాకపోవడంతో ఉన్న అసంతృప్తిని ముద్రగడ ద్వారా క్యాష్ చేసుకోవాలన్నది జగన్ ఆలోచనగా ఉంది. మరి జగన్ ఆ రెండు జిల్లాలకు సంబంధించి ఎలాంటి పదవి ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# పీకల్లోతు కష్టాల్లో అగ్రరాజ్యం .... వేలాది మందికి జీతాల్లేవు

న్యూయార్క్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
అమెరికా అంటే అవకాశాల స్వర్గం.. డాలర్ రాజ్యం.. సంపన్న దేశం.. ఇలాంటి ఉప మానాలనే మీడియా ఉపయోగిస్తుంది. అమెరికా గురించి సినిమాలలో కూడా గొప్పగా చెబుతుంటారు. ఇక ప్రపంచ దేశాలు కూడా అమెరికా అంటే భయపడుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా మారకం అనేది డాలర్ తో కొనసాగిస్తారు కాబట్టి.. సహజంగానే డాలర్ కు విపరీతమైన గిరాకీ ఉంటుంది. అయితే అంతటి అమెరికా ఇప్పుడు ముప్పు ముంగిట ఉందా? త్వరలో ఆర్థికంగా పతనం కాబోతోందా? ఇప్పుడు ఈ ప్రశ్నలే మీడియాలో వినిపిస్తున్నాయి.ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తూ అమెరికా బెంబేలెత్తిస్తోంది. అంతేకాదు మరిన్ని టారిఫ్ లు విధిస్తామని ప్రపంచ దేశాలను హెచ్చరిస్తోంది. భారత్ నుంచి మొదలు పెడితే చైనా వరకు అన్ని దేశాలు కూడా అమెరికా టారిఫ్ ల వల్ల ఇబ్బంది పడుతున్నవే. అమెరికా వల్ల ప్రపంచ దేశాలు నరకం చూస్తున్నాయి. టారిఫ్ ల వల్ల ఆర్థికంగా నష్టపోతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికీ అమెరికా ఏమాత్రం తగ్గడం లేదు. వెనకడుగు వేసే అవకాశం కనిపించడం లేదు. పైగా ట్రంప్ వల్ల భారత ఐటీ పరిశ్రమ తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఇటీవల కాలంలోనే హెచ్ వన్ బి వీసాల విషయంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ ఐటి పరిశ్రమలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. అయితే దీనిపై ట్రంప్ ఇంతవరకు వెనకడుగు వేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని వార్తలు వినిపిస్తున్నాయి.ప్రపంచ దేశాలకు చుక్కలు చూపిస్తున్న అమెరికాలో అంతర్గతంగా మాత్రం పరిణామాలు ఏ మాత్రం బాగోలేదు.. అమెరికాలో బడ్జెట్ కు ఆమోదం లభించలేదు. దీంతో పూర్తిగా షట్ డౌన్ అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. డెమొక్రటిక్, రిపబ్లికన్ లు వేరువేరుగా ప్రతిపాదనలు చేయడంతో అక్కడ పరిస్థితి దారుణంగా మారింది. వ్యయ ప్రామాణిక బిల్లు ఆమోదం పొందకపోవడంతో ఫెడరల్




ప్రభుత్వానికి నిధుల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. అనేక విభాగాలు, కార్యాలయాలు తమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేశాయి. ఏకంగా ఎఫ్ఏ విభాగంలో 11 వేల మంది ఉద్యోగుల వేతనాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం అక్కడ అత్యవసర విమాన నియంత్రణ కార్యకలాపాలు మాత్రమే సాగుతున్నాయని తెలుస్తోంది. దాదాపు 41 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు పూర్తిగా నిలిచిపోయాయి.అమెరికాలో ఏర్పడిన ఈ పరిస్థితి వల్ల హెల్త్, హ్యూమన్ సర్వీసెస్ ఏజెన్సీలు పనికి దూరమయ్యాయి. ప్రజారోగ్యం, విమాన రవాణా.. ఇతర అత్యవసర సేవలు మాత్రమే అంతంతమాత్రంగానే కొనసాగుతున్నాయి. రక్షణ, పోలీసు, ఎమర్జెన్సీ హెల్త్ సర్వీస్ వంటి విభాగాలు మాత్రమే సేవలు అందిస్తున్నాయి. గడచిన ఏడు సంవత్సరాల కాలంలో అమెరికా ఇలా స్తంభించిపోవడం ఇది మొదటిసారి కావడం విశేషం. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల వల్లే ఇదంతా జరుగుతోందని అమెరికా మీడియాలో వార్తలు వస్తున్నాయి. బడ్జెట్ ఆమోదం విషయంలో ఏర్పడిన ఈ సందిగ్ధత అమెరికా పరువును మొత్తం పోగొట్టిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇటువంటి పరిణామాలు అగ్రరాజ్యానికి ఏమాత్రం మంచివి కావని వాపోతున్నారు.

# అర్థం కానీ కవిత వ్యూహం



హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేయడంతో కవిత పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమించారు. జిల్లాల వారీగా క్యాడర్ ను రెడీ చేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు.జాగృతిలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తున్నారు. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానంటున్నారు. ఇక బీసీల ఎలాగూ ఉద్యమం చేస్తున్నారు. అదే విషయాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాను కూడా కాస్త బలంగానే నిర్వహిస్తున్నారు.ఇదంతా చేస్తున్న కవిత జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించడం మాత్రం మర్చిపోయారు. ముందుగా పార్టీ నిర్మాణాన్ని ప్రారంభించి ఆ తర్వాత పార్టీ ప్రకటన చేయాలని ప్లాన్ చేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆమె సొంత పార్టీ పెట్టుకోవడం, రాజకీయాల్లో కొనసాగడం ఖాయమని అందరికీ స్పష్టత ఉంది. అలాంటప్పుడు మంచి రోజు చూసుకుని పార్టీని ప్రకటించకుండా? కాలమే నిర్ణయిస్తుందని చెప్పడం.. పార్టీని నిర్మించుకోవడం ఎందుకన్న ప్రశ్న వస్తోంది. కానీ కవిత తన రాజకీయం తాను చేస్తున్నారు.త్వరలో కల్వకుంట్ల కవిత రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేపట్టనున్నారు. ఈ పర్యటనల్లో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రజలతో పాటు ఈ రంగాల ప్రముఖుల సలహాలు, సూచనల ఆధారంగా మూడో విడత కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని కవిత తెలిపారు. కొత్త బాధ్యతలు అప్పగించిన వారు సంస్థ ఆశయాలకు అంకితమై పనిచేయాలని సూచించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని తెలిపారు.కవిత తన రాజకీయ వ్యూహంలో భాగంగా త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటనలో ఆమె కేవలం సంస్థాగత సమావేశాలకే పరిమితం కాకుండా, వివిధ జిల్లాల్లోని మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించనున్నారు. ప్రజల నుంచి వచ్చిన సలహాల ఆధారంగానే కమిటీ మూడో దశ నియామకాలు ఉంటాయని ఆమె చెప్పారు. దీన్నిబట్టి కవిత, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన రాజకీయ కార్యకలాపాలను రూపొందించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఆమె పోషించిన పాత్ర, తెలంగాణ జాగృతి ద్వారా సంపాదించుకున్న గుర్తింపును తిరిగి ప్రజల మధ్యకు తీసుకెళ్లి తన రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేయాలనుకుంటున్నారు.బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కావడం, ఇప్పుడు జాగృతి పునరుత్తేజం చేయడం.. ఇవన్నీ కవిత భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై తీవ్రమైన చర్చకు దారితీస్తున్నాయి. ఆమె కేవలం జాగృతి వేదికగా సామాజిక ఉద్యమకారిణిగా మాత్రమే కొనసాగుతారా? లేకుంటే ఈ వేదికను ఉపయోగించుకుని కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతానికి ఆమె ప్రకటనలు పూర్తిగా సామాజిక న్యాయం, తెలంగాణ అస్తిత్వం, ప్రజల సలహాల సేకరణ చుట్టూ తిరుగుతున్నాయి. అయితే, బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతున్న ఈ తరుణంలో, ఆమె ఎంచుకున్న ఈ మార్గం తెలంగాణ రాజకీయాలపై ప్రభావం చూపవచ్చు.

## ఫ్లైఓవర్ పై యూ టర్న్...



హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
'తెలుగు తల్లి ఫ్లైఓవర్' పేరును 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్'గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 30 రాత్రి సచివాలయం సమీపంలోని ఈ ఫ్లైఓవర్ వద్ద కొత్త బోర్డును ఏర్పాటు చేసింది ప్రభుత్వం. అయితే మంగళవారం సాయంత్రానికే ఆ బోర్డును బ్లూ కలర్ గుడ్డతో, తెల్లటి పేపర్‌తో కప్పేసింది. ఈ విషయం తెలంగాణలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వం వివాదాలకు భయపడి వెనక్కి తగ్గిందా? లేక అధికారికంగా ప్రారంభించడానికి అలా చేశారా అన్నది తెలియాల్సి ఉంది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్, సచివాలయం, హైటెక్ సిటీలను కలిపే కీలక మార్గంగా 'తెలుగు తల్లి ఫ్లైఓవర్' ప్రసిద్ధి. చంద్రబాబు హయాంలో నిర్మితమైన ఈ ఫ్లైఓవర్, తెలుగు సాహిత్యం, సంస్కృతి ప్రతీకగా సమీపంలో తెలుగుతల్లి విగ్రహం ఉండటంతో 'తెలుగు తల్లి' పేరుతో గుర్తింపు పొందింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఈ పేరు కొనసాగింది. కొత్త సెక్రటేరియట్ నిర్మించిన తర్వాత తెలుగుతల్లి విగ్రహాన్ని కేసీఆర్ హయాంలో అక్కడి నుంచితొలగించారు. మళ్లీ ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, తెలంగాణ గుర్తింపును బలోపేతం చేయాలనే ఉద్దేశంతో పేరు మార్పు ప్రతిపాదనలు వచ్చాయి. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బోర్డు ఈ నిర్ణయానికి అంగీకారం తెలిపింది. సోమవారం రాత్రి ఫ్లైఓవర్ ప్రారంభం వద్ద 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్' అని రాసిన కొత్త సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ఏం జరిగిందో కానీ మంగళవారం సాయంత్రానికే ఆ బోర్డు కనిపించకుండా పోయింది. స్థానికులు, సోషల్ మీడియా యూజర్లు షేర్ చేసిన ఫోటోల ప్రకారం, బోర్డును బ్లూ కలర్ గుడ్డతో కప్పేసి, మీద తెల్లటి పేపర్ అతికించారు. కేటీఆర్ పార్టీ సోషల్ మీడియా ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని 'తెలంగాణ గుర్తింపును అవమానిస్తున్నారు' అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అధికారిక స్పందన ఇవ్వలేదు. కానీ కొంత మందిగ్రేటర్ అధికారులు మార్పులు చేస్తున్నామని సైన్ బోర్డు రెడీ అవగానే పెడతామన్నారు.

========================

## లోకల్ బాడీ ఎన్నికల్లో టీ'డీ' పీ

ఖమ్మం, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అన్ని పార్టీలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. అభ్యర్థులను బరిలో దించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రధానంగా అక్కడ అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అన్నట్టు ఉంది పరిస్థితి. అయితే ఆ మూడు పార్టీలకు ఇప్పుడు గెలుపు ముఖ్యం. అలా గెలవాలంటే గ్రౌండ్ లెవెల్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ మద్దతు అవసరం. అసలు తెలుగుదేశం పార్టీ నాయకత్వం అభిప్రాయం ఏంటి? అనేది మాత్రం తెలియడం లేదు. మొన్న ఆ మధ్యన హడావిడి చేసిన టిడిపి నాయకత్వం ఇప్పుడు వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తోంది. దీంతో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందా? లేకుంటే తప్పుకుంటుందా? లేకుంటే ఏ పార్టీకైనా మద్దతు తెలుపుతుందా? అన్నది మాత్రం తెలియడం లేదు. వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తే తప్పకుండా అది కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చినట్టే.తెలంగాణలో తెలుగుదేశం పార్టీని దారుణంగా దెబ్బతీశారు కెసిఆర్. అందుకే అక్కడ టిడిపి శ్రేణులు గులాబీ పార్టీ వైపు వెళ్లే ఛాన్స్ లేదు. అయితే ఏపీలో బిజెపితో కలిసి ఉంది తెలుగుదేశం. ఎన్డీఏ లో కీలక భాగస్వామి. అయితే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని కలుపు కెళ్లే ప్రయత్నం చేయలేదు బిజెపి. 2023 ఎన్నికల్లో సైతం జనసేనతో కలిసి వెళ్ళింది తప్ప టిడిపి తో కలిసి వెళ్లేందుకు ఇష్టపడలేదు. అందుకే బిజెపి పట్ల టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన అసహనం ఉంది. కాంగ్రెస్ పార్టీకి నేరుగా మద్దతు తెలిపే ఛాన్స్ లేదు. అందుకే ఇప్పుడు టిడిపి ప్రకటన కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి నాయకులు లేరు. కానీ క్యాడర్ మాత్రం ఉంది. ఖమ్మం( లాంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి శ్రేణులు యాక్టివ్ గానే ఉన్నారు. 2023 ఎన్నికల నాటికి చంద్రబాబు జైల్లో ఉన్నారు. అందుకే అక్కడ తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు.

## కాంగ్రెస్ ఇమేజ్ డ్యామేజ్...
# తలనొప్పిగా మారిన రేవంత్ కామెంట్స్



హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన బీహారీ వ్యాఖ్యలు పెను దుమారం సృష్టిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీహార్ రాజకీయ నేతలు, ముఖ్యంగా బీజేపీ, ఇతర ప్రాంతీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డికి సొంత పార్టీ కాంగ్రెస్ నుంచే విమర్శల సెగ తగలడం గమనార్హం. కాంగ్రెస్ యువ నేత కన్హయ్య కుమార్ రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన్ను మూర్ఖుడు అని అభివర్ణించడం ఈ వివాదాన్ని మరింత రాజుకునేలా చేసింది.తెలంగాణలో స్థానిక ఉద్యోగాల గురించి ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి, బీహారీలను ప్రస్తావించారు. "మీరు ఇక్కడ ఈ ఉద్యోగాలు చేస్తే, బీహార్ నుండి వచ్చే వారు ఇక్కడికి రారు" అనే అర్థం వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలను బీహారీలను అవమానించేవిగా ఉన్నాయని, వలస కార్మికులను కించపరిచేలా రేవంత్ రెడ్డి మాట్లాడారని బీహార్ నేతలు, ప్రజలు భావించారు. మొదట రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్ ఈ వ్యాఖ్యలను ఖండించారు. రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని పీకే ఘాటుగా విమర్శించారు. బీహార్ ప్రజలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి శ్రమను అవమానించడం తగదని అన్నారు.పీకే విమర్శల తర్వాత ఈ అంశంపై మౌనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించింది. ఆ పార్టీ యువ నేత, ఫైర్ బ్రాండ్ గా పేరొందిన కన్హయ్య కుమార్, రేవంత్ రెడ్డి కామెంట్స్ ను తప్పుబట్టారు. ఏ మాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని మూర్ఖుడు అని సంబోధించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలివి లేదని, ఎవరేంటో తెలియకుండా మాట్లాడతారా అని ప్రశ్నించారు. సొంత పార్టీ నేత అయినా సరే, మూర్ఖుడిని మూర్ఖుడనే అంటానని కన్హయ్య కుమార్ కుండబద్దలు కొట్టారు. ఆయన వ్యాఖ్యలు పూర్తిగా తెలివి తక్కువని అని ఆయన స్పష్టం చేశారు. బీహార్ ప్రజల కష్టాన్ని, శక్తిని అవమానించే అధికారం ఎవరికీ లేదని, తాను బీహారీగా ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ముఖ్యమంత్రిపై ఇంతటి తీవ్ర వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.కన్హయ్య కుమార్ విమర్శల వెనుక బలమైన రాజకీయ కోణం దాగి ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యాఖ్యలన్నీ యాదృచ్ఛికంగా జరగలేదని, త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ అధిష్టానం రూపొందించిన గేమ్ ప్లాన్ ఇందులో దాగి ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బీహార్లోని కోట్ల మంది ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతను తీసుకొచ్చాయి. ఇవి ఇండియా కూటమికి నష్టం కలిగించేలా ఉన్నాయి. ఇప్పుడు సొంత పార్టీ నేతలే ఆ వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించడం ద్వారా, కాంగ్రెస్ పార్టీ బీహారీలకు అండగా ఉందనే సందేశం ఇస్తోంది. బీహార్ రాజకీయాల్లో, ముఖ్యంగా యువతలో కన్హయ్య కుమార్ కు మంచి పట్టు ఉంది. రేవంత్ మాటలను ఖండించడం ద్వారా బీహారీల ఆత్మగౌరవాన్ని కాపాడే నేతగా కన్హయ్య కుమార్ నిలుస్తారు. ఇది పార్టీకి మేలు చేస్తుంది.మొత్తం మీద, రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారాయి. సొంత రాష్ట్రంలో స్థానికుల మనోభావాలను సంతృప్తిపరచడానికి చేసిన ప్రయత్నం, దేశంలోని అతి ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటైన బీహార్లో పార్టీకి నష్టం కలిగించే పరిస్థితిని సృష్టించింది. ఈ నేపథ్యంలో, కన్హయ్య కుమార్ లాంటి నేత బహిరంగంగా విమర్శించడం రేవంత్ రెడ్డిపై మరింత ఒత్తిడి పెంచనుంది. మరి ఈ వివాదంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెబుతారా, లేక ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఎలా చక్కదిద్దుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# రాహూల్ ఆరు రోజులు...కొలంబియా టూర్...
## ఏం చేస్తున్నారు... మిలియన్ డాలర్ల ప్రశ్న



న్యూఢిల్లీ, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత.. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ముని మనుమడు.. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ మనుమడు.. రాహుల్ గాంధీ. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత. చాలాకాలంగా రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనలు గోప్యంగా ఉంచుతున్నారు. భారత వ్యతిరేక శక్తులతో విదేశాల్లో సమావేశం అవుతున్నారు. తాజాగా రాహుల్ ఆరు రోజులుగా విదేశంలో ఉంటున్నారు. ఆయన కార్యకలాపాలపై స్పష్టత లేకపోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. కొలంబియాలోని ఒక విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన చర్చ వీడియో మాత్రమే బయటకు రావడంతో, మిగతా అంశాలు గోప్యంగానే ఉన్నాయి.రాహుల్‌గాంధీ ఎవరిని కలుస్తున్నారో, ఎక్కడికి వెళ్లుతున్నారో, ఏ అంశాలపై చర్చ జరిపారో కాంగ్రెస్ అధికారికంగా వెల్లడించలేదు. యూనివర్సిటీలో ఆయన పాల్గొన్న కార్యక్రమానికి సంబంధించిన వీడియో కూడా స్పష్టంగా రికార్డ్ కాలేదు. ఈ మౌనం రాజకీయంగా అనుమానాలను కలిగిస్తోంది. కాంగ్రెస్ పార్టీనే ఈ పర్యటన వివరాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత వహించాలి.సాధారణంగా ఇండియాలో టీషర్ట్‌తో కనిపించే రాహుల్‌గాంధీ, కొలంబియాలో మాత్రం సంప్రదాయ భారతీయ దుస్తులు ధరించడంతో చర్చనీయాంశమయ్యారు. ఇది విదేశాల్లో భారతీయ విలువలను ప్రతిబింబించాలనే సంకేతమా లేదా ప్రజలలో కొత్త ఇమేజ్ సృష్టించాలనే ప్రయత్నమా అన్నది అన్వేషణకు గురవుతోంది.రాహుల్ గతంలో కూడా యురోపియన్ యూనియన్, అమెరికా పర్యటనల్లో భారత అంతర్గత అంశాలను ప్రస్తావించారు. కొన్ని సందర్భాల్లో ఆయన వ్యాఖ్యలు విదేశాలలో భారత ప్రభుత్వంపై ప్రతికూల ప్రతిఫలాలను మిగిల్చినట్లు విమర్శకులు పేర్కొన్నారు. ఈసారి కూడా ఆయన కలుసుకుంటున్న వ్యక్తులు, చర్చల అంశాలు ఏవో తెలియకపోవడం రాజకీయ వర్గాల్లో సందేహాలను పెంచుతోంది.భారత్‌లో గట్టి విమర్శల మధ్య విదేశీ పర్యటన చేయడం రాహుల్ రాజకీయ వ్యూహంలో భాగమేమో అన్న ప్రశ్న ముందుకొస్తోంది. బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో భారత అంతర్గత రాజకీయాలను పోల్చడం కొందరికి కలవరాన్ని కలిగిస్తోంది. ప్రస్తుతం ఆయన పర్యటన వ్యక్తిగతమా, లేక రాజకీయంగానా అన్నది స్పష్టత లేదుప్రజలు, మీడియాలోని అనేక వర్గాలు రాహుల్ పర్యటన వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకోవాలనుకుంటున్నాయి. ఆయన కార్యకలాపాలు, కలిసి మాట్లాడిన వ్యక్తుల వివరాలు వెల్లడిస్తే మాత్రమే అనుమానాలు నివారించబడతాయి. నాలుగు దేశాల పర్యటనకు వెళ్లి.. ఒకే దేశంలో ఆరు రోజులు ఉండడం అనుమానాలకు తావిస్తోంది.

## పత్తికొండ మార్కెట్ లో పడిపోయిన టమోటా ధర

కర్నూలు భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో టమోటా ధర అమాంతంగా



పడిపోయింది. టమోటాకు గిట్టుబాటు ధర లేదంటూ రైతన్నలు రోడ్డుపై బైఠాయించారు. టమోటా కు మద్దతు ధర ప్రకటించాలంటూ మార్కెట్ వద్ద రైతులు నిరసన వ్యక్తం చెయ్యడంతో ట్రాఫిక్ స్తంభించింది. కిలో టమోటా రూపాయికి కూడా కొనుగోలు చేయడం లేదంటూ రైతులు మండిపడ్డారు.


## రెండు లక్షల్లో త్రీడి ఇళ్లు...

న్యూఢిల్లీ, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
నేటి కాలంలో ఇల్లు కట్టుకోవడం అంటే గగనమే అని కొందరు భావిస్తుంటారు. ఎందుకంటే ఇల్లు నిర్మాణం కోసం ఉపయోగించే సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి. అంతేకాకుండా భవన



నిర్మాణ కార్మికుల వేతనాలు సైతం భారీగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న ఇల్లు నిర్మించాలని అనుకున్నా కనీసం రూ. 10 లక్షలు కావాల్సిందే. అదికూడా అనుకున్న సమయానికి పూర్తవుతుందో..? లేదో..? అన్న ఆందోళన ఉంది. అయితే ఇప్పుడు ఆ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కేవలం రూ. 2 లక్షలకే 3ఆ ఇల్లు పూర్తి అవుతుంది. అది కూడా 45 రోజుల్లో గృహప్రవేశం కూడా చేసే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ త్రీడీ ఇళ్ల ప్రత్యేకత ఏంటి? దీనిని ఎలా నిర్మించుకోవాలిప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం గురించి ఇల్లు నిర్మాణదారులకు తెలిసిన విషయమే. ఎందుకంటే కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి ఈ పథకం కింద కొంతవరకు ఆర్థిక సహాయం పొందవచ్చు. అయితే ప్రస్తుతం ఈ పథకం కింద పూర్తిగా ఇల్లును నిర్మిస్తున్నారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో 3ట ఇలా నిర్మాణాలు చేపట్టారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రూర్కీ లో లో ఇప్పటివరకు 130 ఇళ్ళను నిర్మించినట్లు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఇటీవల మీడియా సంస్థలకు తెలిపాడు.తక్కువ ధరలో ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో త్రీడీ ఇళ్లను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ' పెహల్ 'అనే ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టు కింద 250 ఇళ్ల డిజైన్ తయారు చేశారు. వీటిలో 3ట ప్రింటింగ్ టెక్నాలజీ ఇళ్లు బాగా ఆకర్షిస్తున్నాయి. ఈ ఇల్లు నిర్మాణంతో తక్కువ మొత్తం అవసరం ఉండడంతో పాటు మిగతా ఇళ్లతో పోలిస్తే ఇవి చాలా చల్లగా ఉండే అవకాశం ఉంది.3ట ప్రింటింగ్ టెక్నాలజీ ఇంటి నిర్మాణంలో ఎలాంటి కంకర వాడరు. కానీ స్లాబ్ కు మాత్రం ఇనుము వాడతారు. గోడలు పూర్తిగా ప్లేయూష్ ఇటుకలతో నిర్మిస్తారు. వీటి మధ్యన కాస్త సిమెంటును వాడతారు. మిగతా గోడలతో పోలిస్తే ఈ ఇటుకలకు తక్కువ సిమెంట్ అవసరం పడుతుంది. అయితే ఒక అంతస్తు నిర్మించుకునే వారు స్లాబ్ ను ఒకప్పటి పెంకుటిల్లులా నిర్మించుకోవచ్చు. అలాగే దీనిపై మరో రెండు అంతస్తులు వేసి కూడా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చు. అయితే వీటిని నిర్మాణానికి పిల్లర్లు అవసరం లేదు. అవి లేకుండా కూడా ఇంటి నిర్మాణం గట్టిగానే ఉంటుంది. ఇక వేసవికాలంలో మిగతా ఇళ్లతో పోలిస్తే ఈ ఇల్లు చాలా చల్లగా ఉంటుంది. బయట ఉండే ఉష్ణోగ్రత కంటే 10 సెంటీ గ్రేడ్లు ఇందులో తక్కువగా నమోదు అవుతుంది. మొత్తంగా ఈ ఇంటి నిర్మాణానికి రూ. 2 లక్షలు ఖర్చు అవుతుంది.. అంతేకాకుండా 45 రోజుల్లో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేస్తారు.

## జగ్గారెడ్డి స్ట్రాంగ్ డెసిషన్ వెనుక...



మెదక్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించి సంచలనానికి తెరతీశారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెస్ దే అధికారం అని ప్రకటిస్తున్న సమయంలో జగ్గారెడ్డి తాత్కాలిక రాజకీయ బ్రేక్ ఎందుకన్నది ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికల్లో అధికారం దక్కదని జగ్గారెడ్డి భావిస్తున్నారా? లేక తాను పోటీ చేస్తే సంగారెడ్డి నుంచి గెలిచే అవకాశం ఉండదని ఆయనకు ఏమైనా నివేదికలు అందాయా? అన్న విషయాలు బయటకు చెప్పకపోయినా తాను పదేళ్ల పాటు పోటీకి దూరంగా ఉంటానని జగ్గారెడ్డి చెప్పడం నియోజకవర్గంలోనే కాకుండా పార్టీలో కూడా హాట్ టాపిక్ గా మారింది. తూర్పు జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ఇప్పటికి మూడు సార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి గెలిచారు. తొలిసారి 2004లో నాటి టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన జగ్గారెడ్డి ఆ ఎన్నికల్లో గెలిచారు. తర్వాత టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారారు. పార్టీ మారినప్పటికీ 2009 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జగ్గారెడ్డి విజయం సాధించారు. అయితే తర్వాత 2014 ఎన్నికల్లో మాత్రం రాష్ట్ర విభజన జరిగిన వెంటనే జరిగిన ఎన్నికల్లో సంగారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2018 ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి విజయం సాధించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో మాత్రం జగ్గారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు ఏ పదవి దక్కలేదు. . అందుకే ఈసారి జగ్గారెడ్డి మనసు మార్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తన సతీమణి నిర్మల బరిలో ఉంటారని చెప్పారు. పదేళ్ల పాటు తాను పోటీకి దూరంగా ఉంటానని ఆయన కార్యకర్తలకే తెలిపారు. ఒకవేళ తాను పోటీ చేసి మరోసారి ఓటమి పాలయితే ఏ పదవి లేకుండా ఉండాల్సి వస్తుందనా? లేక కొత్త వారికి అవకాశం ఇచ్చినట్లవుతుందనా? అన్నది మాత్రం అర్థం కాకుండా ఉంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవచ్చన్న అంచనాకు ఆయన వచ్చారా? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అయితే పదేళ్లు గ్యాప్ తీసుకుని తిరిగి పోటీ చేస్తామనడం ఏరకమైన వ్యూహమన్నది క్యాడర్ కు కూడా అర్థం కాకుండా ఉంది. అయితే తన సతీమణి పోటీలో ఉంటుందని చెప్పడంతో కార్యకర్తలకు ఆయన టచ్ లోనే ఉంటూ పార్టీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# మెట్రోకు పోటెత్తిన ప్రయాణికులు

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
ఎల్బీనగర్ ఏరియాలో భారీగా ట్రాఫిక్ జాం అయింది. దాంతో ప్రయాణికులు మెట్రో రైల్ ను నమ్ముకున్నారు. ఒక్కసారిగా ప్రయాణికులు పోటెత్తడంతో వారిని మెట్రో సిబ్బంది క్యూ పద్దతిలో పంపించారు. కిలోమీటర్ మేర ప్రయాణికులు లైన్ కట్టిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు, లైన్లో ప్లాట్ఫారం కు చేరడానికి రెండు గంటల సమయం పడుతోంది.
========================

# అంబులెన్స్ కు దారేది

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
హైదరాబాద్ టూ విజయవాడ నేషనల్ హైవేపై వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆదివారం నిన్న మధ్యాహ్నం నుంచి హైవేపై రికార్డు స్థాయిలో వాహనాల రద్దీ పెరిగింది. పంతంగి,కొర్లపహాడ్ టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడ్డాయి. పంతంగి టోల్ గేట్ వద్ద ట్రాఫిక్ లో రెండు అంబులెన్స్ లు ఇరుక్కున్నాయి. అరగంట సేపటి దాకా టోల్ ప్లాజా సిబ్బంది చూపించలేదు. అంబులెన్స్ లు,వీఐపీ ల వాహనాలకు ఉపయోగించే ఫ్రీ కౌంటర్ క్లోజ్ చేసారు. ప్లాజా సిబ్బంది నిర్లక్ష్యం తో ట్రాఫిక్ చిక్కుల్లో అంబులెన్స్ లు పడ్డాయి.
========================

# రేపాకపల్లి గ్రామంలో గండ్ర జ్యోతి పర్యటన

రెగోండ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఆ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రేపాక, రేపాకపల్లి గ్రామంలో పర్యటించారు. రేగొండ మండలం రేపాక, రేపాకపల్లి గ్రామంలో విస్తృత్తంగా పర్యటించి 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఏద్దేవా చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పారు. కాంగ్రెస్ బాకీ కార్డు ని వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెంప చెల్లుమనేలా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపాలని కోరుతూ గండ్ర జ్యోతి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదిక

మంగళగిరి భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో టీడీపీ నేతలు ప్రజల సమస్యలను వింటున్నారు. ప్రజల సమస్యలు, అభ్యర్ధనలను తెలుసుకోవడానికి పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యక్షంగా హాజరు అయ్యారు. తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు తదితరులు ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరులు తమ సమస్యలను, అభ్యర్ధనలను, పలు అభివృద్ధి సూచనలను నాయకులకు సమర్పించారు. నాయకులు ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తీసుకెళ్లే విధంగా చర్యలు లకు ఆదేశించారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



కమాన్ పూర్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శోభయాత్ర ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా నవ రాత్రి ఉత్సవాల నిర్వహించి శోభయాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. కోలాటాలు మరియు వివిధ నృత్యాలు నడుమ నిమజ్జనాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున బాగా భజంత్రీలు డిజె సౌండ్ ల మధ్య వేలాది మంది భక్తుల రాకతో కమాన్ పూర్ సందడి నెలకొంది. వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు ఐమాక్స్లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. దుర్గామాత శోభాయానం కన్నుల పండుగ జరిగింది. దుర్గామాత వద్ద ముందుగా పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి వాహనంలో కమాన్ పూర్ మండల కేంద్రంలోని వాడవాడలో ఊరేగింపు నిర్వహించారు. హద్దులు ఎదురుగా వచ్చే అమ్మవారికి టెంకాయ సమర్పించారు. అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఊరేగింపు అనంతరం మంథని గోదావరి నదికి తీసుకువెళ్లి అమ్మవారిని నిమజ్జనం చేశారు. అలాగే సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను సన్మానించారు.


దుమ్మురేపిన ఉప్పల్ బాలు....కమాన్ పూర్ మండల కేంద్రంలోని దుర్గ మాత నిమజ్జహానికి ప్రముఖ యూట్యూబర్ ఉప్పల్ బాలు తో పాటు ఆయుష్ హాజరయ్యారు. వారు బోనంకొండ నెత్తిపై పెట్టుకొని డ్యాన్స్ నిర్వహించారు. మహిళలు ఉప్పల్ బాలు తోపాటు ఆయుష్ తో కలిసి వృత్యాలు నిర్వహించారు. వీరిద్దరి నృత్యాలు దుమ్ము రేపాయి. కాగా యువత ఉప్పల్ బాలుతో సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు.

# అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి: అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

# ఘనంగా కాకా జయంతి వేడుకలు



పెద్దపల్లి భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అలియాస్ కాకా 96వ జయంతిని పురస్కరించు కొని పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. అ లాగే సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకట స్వామి ప్రజల మనిషిగా ఉంటూ కాకా ఎలా అయ్యారో వివరించారు. ప్రతి నాయకుడు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. పేదల మనిషిగా ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచి వున్నాడని కీర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
:మహనీయుల స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కాకా వెంకట స్వామి జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు వెంకట స్వామి అని కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారన్నారు. ఇలాంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. కాక వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలో ని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపా త్ర పోషించారని అన్నారు. కేం ద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాల లో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగా ణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్.సి. డెవలప్మెంట్ రవీందర్,జిల్లా క్రీడల అధికారి సురేష్ ,ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ సూపర్డెంట్ లు ప్రకాష్, కేవై ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ క్యాడర్కు మల్లోజుల వేణుగోపాల్ లేఖ

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
సాయుధ పోరాట విరమణపై క్యాడర్కు మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ లేఖ రాసారు. పార్టీ అధికార ప్రతినిధి జగన్కు మల్లోజుల వేణు కౌంటర్ ఇచ్చారు. అంతర్గతంగా చర్చించిన తర్వాతే ఆయుధాలు వీడాలి. ఇది పార్టీ ప్రధాన కార్యదర్శి బతికున్నప్పుడే తీసుకున్న నిర్ణయం. పార్టీ చేసిన కొన్ని తప్పులతో తీవ్ర నష్టాన్ని చూశాం. ఉద్యమం ఓటమిపాలు కాకుండా కాపాడలేకపోయాం. వర్తమాన ఫాసిస్టు పరిస్థితుల్లో మన లక్ష్యాన్ని అందుకోలేము. పార్టీ క్యాడర్ను కాపాడుకోవాలి, అనవసర త్యాగాలకు ఫుల్స్టాప్ పెట్టాలి. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని మల్లోజుల పేర్కొన్నారు.

# ఐసీసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి తో సమావేశం అయిన ఎలి లిల్లీ సంస్థ ప్రతినిధులు

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
ఎలి లిల్లీ సంస్థ ప్రతినిధులు సోమవారం నాడు ఐసీసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి తో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు,ఎలి లిల్ లీసంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్,లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్,ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్,సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు హజరయ్యారు. హైదరాబాద్ లో 9 వేల కోట్ల తో మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ ,క్వాలిటీ సెంటర్ ఏర్పాటు చేయడానికి ఎలి లిల్లీ ముందుకు వచ్చింది. ఎలి లిల్లీ సంస్థను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు

# రేసులో వెనుకబడ్డ కాంగ్రెస్



హైదరాబాద్,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఖాళీ అయిన ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే దీనికి కూడా ఉప ఎన్నిక జరగనుందన్న సంకేతాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ ఉప ఎన్నిక అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో, గెలుపు కోసం రెండు పార్టీలు సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమవుతున్నాయి. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ స్థానాన్ని కైవసం చేసుకున్న బీఆర్ఎస్, ఈ ఉప ఎన్నికలోనూ తమ జెండా ఎగురవేయాలని పట్టుదలగా ఉంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో ప్రత్యర్థుల కన్నా ఒక అడుగు ముందుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవడం ద్వారా, రాష్ట్రంలో తమకు ప్రజాబలం తగ్గలేదని నిరూపించుకోవాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, పాలన విఫలమైందని బీఆర్ఎస్ నేతలు బలంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికలో గెలుపు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు, భవిష్యత్ రాజకీయాలకు ఒక సంకేతంగా పనిచేస్తుందని ఆ పార్టీ నాయకత్వం విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఈ ఉప ఎన్నిక ఒక అగ్నిపరీక్షగా మారింది. బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలంటే జూబ్లీహిల్స్లో గెలుపు తప్పనిసరి అని కాంగ్రెస్ భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీల అమలు వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఓట్లు అభ్యర్థించాలని చూస్తోంది. ఈ ఎన్నికలో గెలిస్తే, ప్రభుత్వ పనితీరుకు ప్రజల ఆమోదం లభించినట్లవుతుందని, ప్రతిపక్షాల నోరు మూయించవచ్చని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ స్థానాన్ని బీఆర్ఎస్ నుంచి కైవసం చేసుకోవడం ద్వారా, రాజధాని నగరంలో పట్టు సాధించాలని కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోంది. గెలుపు అత్యంత కీలకంగా మారిన ఈ తరుణంలో, కాంగ్రెస్ పార్టీ ఇంకా తమ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటమే ఈ జాప్యానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పార్టీలోని సీనియర్ నేతలు, గతంలో పోటీ చేసిన వారు, కొత్తగా పార్టీలో చేరిన బలమైన నాయకులు టికెట్ ఆశిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తమకు సామాజికవర్గాల బలం ఉందని అధిష్టానం వద్ద తమ వాదనలు వినిపిస్తున్నారు. ఎక్కువ మంది ఆశావహులు ఉండటం పార్టీకి బలమే అయినా, అభ్యర్థి ఎంపికలో జాప్యం చేయడం వల్ల ప్రచారంలో వెనుకబడతామనే ఆందోళన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అభ్యర్థి ఎంపిక బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు అప్పగించారు. ఇందుకోసం ఓ కమిటీని ఏర్పాటు చేశారుఅభ్యర్థి ఎంపికలో ఆలస్యం జరిగే కొద్దీ పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టికెట్ దక్కని నేతలు అసంతృప్తికి గురై, పార్టీ అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసే అవకాశం ఉంటుంది. వారిని బుజ్జగించి, అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడం అధిష్టానానికి సవాలుగా మారనుంది. ఈ లోపు ప్రత్యర్థి పార్టీ ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతుంది. వీలైనంత త్వరగా సర్వేలు, అంతర్గత సమీక్షల ఆధారంగా గెలుపు గుర్రాన్ని ఎంపిక చేసి, పూర్తిస్థాయిలో ప్రచార బరిలోకి దిగాలని, లేకపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా మారుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

కమలంలో కనిపించని జోష్

జూబ్లిహిల్స్ ఉపఎన్నిక విషయంలో భారతీయ జనతా పార్టీ అంటీ ముట్టనట్లుగా ఉంది. అభ్యర్థి గురించి ఎలాంటి కసరత్తు చేయలేదు. నేడో రేపో నోటిఫికేషన్ వస్తుందని అనుకుంటున్న సమయంలో హఠాత్తుగా అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు సభ్యులతో ఓ కమిటీ వేశారు. ఆ కమిటీలో ఉన్న ముగ్గురు ఎవరో చాలా మందికి తెలియదు. ఎవరికీ తెలియని నేతలు పార్టీ అభ్యర్థిని సిఫారసు చేయడం ఏమిటో తెలియక చాలా మంది బీజేపీ నేతలే ఆశ్చర్యపోతున్నారు. గత ఎన్నికల్లో లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. ఈ సారి కూడా పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నారు. అదే సమయంలో తాము పోటీ చేస్తామని ఆ పార్టీలో పోటీపడుతున్న వారు కూడా లేరు. సాధారణంగా ఇలాంటి ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి చాలా మంది ముందుకు రావాలి. కానీ ఇక్కడ మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసి ప్రచారం చేసుకుంటోంది.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసినా ప్రకటించుకోలేని పరిస్థితుల్లో ఉంది. హైకమాండ్ ప్రకటించేలా ప్రాసెస్ ప్రారంభించింది. బీజేపీకి జూబ్లిహిల్స్లో కొంత బలం ఉంది. విజయానికి ఎప్పుడూ దగ్గరగా రాలేదు కానీ.. స్థిరమైన ఓటు బ్యాంక్ మాత్రం ఎప్పుడూ ఫలితాల్లో కనిపిస్తూనే ఉంటుంది. ఈ సారి కూడా గెలిచే అవకాశం లేదన్న కారణంగా .. పెద్దగా ఆసక్తి చూపించడం లేదని అంటున్నారు. కానీ మూడు పార్టీల మధ్య హోరాహోరీలో ఏమైనా జరగవచ్చని బలమైన అభ్యర్థిని నిలబెడితే.. పోటీలో ఉండవచ్చని బీజేపీ క్యాడర్ అనుకుంటున్నారు.

# మానసిక ఆరోగ్యం మానవాభివృద్ధికి పునాది

దేశాభివృద్ధికి,సౌభాగ్యానికి, ప్రజారోగ్యం ముఖ్యమైనది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యంఅంటేశారీరక మానసిక ‘సాంఘిక ఆధ్యాత్మిక ‘కుశలత అంతే కానీ కేవలం ఒక వ్యాధి గాని వైకల్యం కాని లేక పోవడం మాత్రమే కాదని పేర్కోవడం గమనార్హం.మానసికఆరోగ్యం ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదక శక్తిని ఉత్పత్తినిపెంచుతుంది. మానసికఆరోగ్యంమాన వాభివృద్ధి కి శ్రేయస్సుకు పునాదలాంటిది.మానవ జాతిలో శ్రామిక సామర్థ్యం ఇనుమడించిన మర్థవంతంగా పనిచేయడానికి దోహద పడుతుంది.

“ఆరోగ్య మే మహాభాగ్యం అనేది” సమాజం యొక్క జీవన విధానం కావాలి. ఆరోగ్యం బాగుంటెనే అంతా బాగుంటుంది. నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంలో మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు మానసిక వైద్య నిపుణులు. నాటి కాలాన్ని బట్టి పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. కాని ఇప్పటి పరిస్థితులు ఆస్తులు భౌతిక సంపదకై పెంపర్లాడే సంస్కృతి నెలకొంది .

“హైటెక్ యుగంలో మానవ జీవితం పరుగులమయమై పోటీ పోలికల వాతావరణం నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఒకటే టెన్షన్ టెన్షన్ . బిజీ జీవితం కనీసం కుటుంబ సబ్యులతో సైతం గడుపలేని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. నేడు ఔత్సాహిక యువ తరంలో శారీరకసమస్యలతో పాటు మానసిక సమస్యల్లో వున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. కొందరు మానసిక సమస్యలు బయటకు చెప్పుకోలేక లోలోపల సతమతమౌతున్నారని ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. మారిన సామాజిక’ ఆర్థిక సాంస్కృతిక ‘సాంకేతిక మార్పుల వల్ల మానవులు ఒడిదొడుకులకు గురౌతున్నారు.కాలానికిఅనుగుణంగా అన్నివిషయాలలో మానవుడు వేగాన్ని పెంచాడు. అన్నిరంగాలలో సంపూర్ణ “పోలికత్వం “ “పోటీతత్వం” పెరిగి పోయి భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె ఎక్కువ ఆర్థిక సంపద కలిగివుండాలన్న వాణిజ్య వాదంరాజ్యమేలుతుంది.భౌతిక సంపదపట్ల కాంక్ష పెరిగి బౌద్ధిక తాత్వికత తరిగి నైతికతక విలువలు క్షీణించి మానసిక ఆందోళన ఒత్తిడి మనిషి పాలిటి శాపంగా పరిణమించింది. ఈనేపథ్యంలో మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను సంతరించుకుంది .

జీవిత లక్ష్యాలను సాధించడానికి ఆనందంగా జీవించేందుకు శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఆరోగ్యం బాగుండేలాచూసుకోవాలి.ఇందుకు కావలసిన అవగాహన చైతన్యం ప్రజల్లో కలిగించి అప్రమత్తంగా ఉండేందుకు కార్యాచరణ ప్రణాళికలను రుపొందించు కుని తగిన జాగ్రత్తలు పాటించాలి

మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ద చెసినచో చికిత్సను మధ్యలో ఆపి వేసిన అదుపు తప్పే ప్రమాదం వుంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యాన్ని తీవ్రంగాదెబ్బతీస్తుంది.మానవుడు శారీరక మానసిక ధారుఢ్యత పట్ల అప్రమత్తంగా ఉండేందుకు అవసరమైన ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. మానసిక రోగం సమస్యలు చెబితే చాలా మంది బయంతో వణికి పోతారు.మానసిక జబ్బుగురించిచర్చించడానికి చెప్పుకోవడానికిసం కొచిస్తారుతమలో తాము మదన పడి వ్యాధి తీవ్రతను పెంచుకునే ధోరిణి పెరిగిందని ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి.

2020 నాటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 45 కోట్ల మంది ప్రజలు మానసిక దుర్బలత్వంతో ‘వైకల్యంతో బాధపడుతున్నారు. భవిష్యత్తులో ఈ సమస్య తీవ్రమయ్యే సూచన లున్నాయని వైద్య ‘ఆరోగ్య అద్యయనాల ంవెల్లడించాయిమానసిక ఒత్తిడి అనేది రెండవ అతిపెద్ద తీవ్రమైన వ్యాధిగా మారి ప్రజల మీద ఆర్థిక భారాన్ని మోపుతోంది.( ముర్రే అండ్ లోపెజ్) 1996 లో జరిపిన అధ్యయనం ప్రకారం అభివృధి చెందిన’ అభివృధి చెందుతున్న దేశాలలో ఒత్తిడి పెరిగి మానసిక సమస్యలు తీవ్రమై మానసిక వ్యాధుల.వైద్య ఖర్చులు మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని తన పరిశోధనలో చెప్పాడు.

మానసిక వైద్య నిపుణుల అంచనా ప్రకారం 40 శాతం మంది పిచ్చి వాళ్లే ఉన్నారని వైద్యారోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. వాస్తవానికి సమాజములో 2.శాతం మంది మాత్రమేమానసికంగా ఫిట్ గా ఉన్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి.మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసువారు ఉన్నారని ఈ వయసు నుంచి ఈ సమస్య ప్రారంభమౌతుందనీ ఆరోగ్య సర్వేలువెల్లడిస్తున్నాయి. .మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లోఈఅవలక్షణం ఉన్నట్లు తేలింది.బాల్య దశలో కుటుంబాలలో జరిగిన హింస ‘నిర్లక్ష్యం భయంకర సంఘటనలు సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణ కారణంగా మానసిక వైద్యులు చెబుతున్నారు.

మన సమాజంలో వింత ప్రవర్తనలు వింత పోకడలు ఉన్న వ్యక్తులు కనిపి స్తుంటారు. ఒకరికి డబ్బు పిచ్చి’ ఒకరికి తిండి పిచ్చి ‘ నగల పిచ్చి’ ఆస్తుల సంపాదన పిచ్చి’ సినిమాలు విపరీతంగా చూడడం’ నటన పిచ్చి ‘గొప్పలు చెప్పుకునే పిచ్చి’ ఆడంబరాలకు పోయేపిచ్చి’ వివిధ రకాల మానసిక రుగ్మతలు వున్న వారు మన చుట్టూ కనిపిస్తుంటారు. ఇతరులను అకారణంగా భాదించే షాడిస్ట్ వైఖరి వున్న వ్యక్తులు వుంటారని ఏదైనా అవధులు దాటిన అలవాటు లక్షణంపిచ్చి కిందపరిగణిస్తారు.

మానసిక వైపల్యాలు

వైద్య పరిభాషలో మానసిక వైపల్యాలు అనేక రకాలు గా పేర్కొంటారు. డిప్రెషన్ ‘యంగ్సిటి “యాంగ్సిటి నురోసిస్ ‘బైపోలార్ డిజార్డర్ సోషల్ ‘యంగ్సిటీ డిజార్డర్వానిక్ డిజార్డర్ ‘అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ ‘పోస్ట్ ట్రామా టెక్ డిజార్డర్’ ఫోబియా ‘మానియా స్కిజోఫెనియ’ డిల్లుషన్ డిజార్డర్ స్లీప్ డిజార్డర్ ‘ ఇన్ఫరియారిటీ కాంప్లెక్స్’సుపిరియారిటీ కాంప్లెక్స్ అడ్డిక్షన్ ‘ఇల్లుషన్ ‘లాంటి మానసిక వైకల్యాలు వుంటాయి. మానసిక ఉద్రిక్తతలను తగ్గించుకోక పోవడం వల్ల నిగ్రహశక్తి కోల్పోవడం వల్ల మానసిక రుగ్మతలుపెరుగుతున్నాయి కష్ట కాలంలో (సమయంలో) క్లిష్ట పరిస్థితుల్లో ఒత్తిడి కి లోనుకాకుండా కుంగి పోకుండా మనోధైర్యం తో ఆలోచనలు చేస్తే మెదడు సక్రమంగా పనిచేస్తుందని వైద్యులు సలహా మానసిక ఒత్తిడి విషవలయంలో పడకుండా ఓరుపు ‘సహనం ‘ప్రశాంతతనిగ్రహం.అలవరుచుకోవాలి.

మానసిక ప్రశాంతత జీవన శైలి

మానసిక ప్రశాంతత జీవన శైలిపై ఆదారపడి ఉంటుంది. రోజు వ్యాయామము మెడిటేషన్ ‘సోషల్ ఇంటరాక్షన్ పౌష్ఠిక ఆహారం ‘రిలాక్సేషన్ ఎక్సర్సైజ్ ‘చేయాలి. మనసుకు హాయి నిచ్చే సంగీతం వినడం .భజన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం. పెద్ద., సమస్యలు వచ్చినప్పుడు ఆందోళనకు గురికాకుండా కుంగి పోకుండా ఉద్రిక్తతలకు లోనుకాకండ మనసును దృఢంగా వుంచుకోవాలి.ప్రతి సమస్యకు పరిష్కారం వుందన్న విషయాన్ని బలంగా నమ్మాలి. మన పట్ల మనకు నమ్మకం వుండాలి. సహసంతో సమస్య పరిష్కార మార్గాలను అనుసరించాలి.ఇలా చేస్తే మానసిక రుగ్మతలు అనారోగ్య సమస్యలు మన దరి చేరవు.అని మానసిక వైద్యులు చెబుతున్నారు. క్లిష్టతరమైన సమస్యలు వస్తే తల మునకలు కాకుండా తోటి వారితో షేర్ చేసుకొని వారి సహాయం సలహా తీసుకుంటే ఆందోళన ఒత్తిడి తగ్గుతుంది. అందని వాటికి అర్రులు చాచడం నెరవేరని సాధ్యం కాని పనుల గురించి ఆలోచించడం మానుకోవాలి.ఆందోళన చెందకుండ మనసును దృఢంగా వుంచుకోవాలి.

వృద్ధుల్లో మానసిక కుంగు బాటు ఎక్కువ

ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం నవ నాగరికత విదేశీ సంస్కృతి ‘విదేశీ చదువులు’ విదేశీ కొలువల పై పెరిగిన క్రేజీ వల్ల వృద్దా ప్యంలో వుండే ఒంటరి తల్లి తండ్రుల సంఖ్య రోజురోజుకు పెరిగి పోయింది. ఆత్మీయత కరువై ఆంథొళన ఒత్తిడి వారికి శాపంగా పరిణమించింది ఈ స్థితి .వల్ల చాలా మంది వృద్దులుమానసికవ్యాధులతో ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆరోగ్య సర్వేలో తేలిన నిజం. వృద్ధులతో పాటు మధ్య వయసు వారిలో కూడా మానసిక వ్యాధులువస్తున్నాయి.మానసిక చికిత్స కేంద్రాలకు వచ్చే వారిలో వృద్దులు 25 శాతం మంది ఉన్నారని సర్వేలో తేలింది. వృద్దులు ఎక్కువగా డిప్రెషన్ ‘నిద్రలేమి ‘ఆందోళన కుంగుబాటు’ డిమెన్షయాలాంటి మానసిక రుగ్మతలతో ఆసుపత్రులకు వస్తున్నారు.వృద్దా ప్యంలో మానసిక అనారోగ్యం కలుగకుండా జాగ్రత్తలు పాటించాలి. కుటుంబ సభ్యులు వృద్ధుల పట్ల ప్రేమ ఆదరణచూపించాలి . సకాలములో వైద్య ఆరోగ్య సలహాలు తీసుకొని చికిత్స చేయించుకోవాలి.

మానసిక సమస్యలు ఏర్పడితే వయసుతో సంబంధం లేకుండా సైక్రటిస్ట్( మానసిక వైద్యుని) వద్ద చికిత్స తీసుకోవాలి.

వాయిదా వేయడం మానుకోవాలి. సమాజం వేగంగాపరుగెడుతుంది.ఉరుకుల పరుగు ల జీవితం లో ఓర్పు’ సహనం సమన్వయం ‘అలవాటు చేసుకోవాలి. అల్ప కాలములో అత్యధిక ధనికులు కావాలని ప్రపంచాన్ని జయించాలని జీవితములో నిరంతరం పరుగులు పెడుతున్నారు. ఈ వేగములో పడికుటుంబ సభ్యులను పట్టించుకోవడం లేదు.ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. బంధాలను అనుబంధాలను మరిచి పోతున్నారు.”జీవితములో వేగం ఉండాలి కాని వేగమే జీవితం కాకూడదు”.కష్టాల్లో బాధల్లో మన వాళ్ళు ఆత్మీయులు తోడుంటే ఆ ధైర్యమే వేరుగా ఉంటుంది. డబ్బులు పోతే మళ్ళీ సంపాదించవచ్చు .బంధాలు అనుబంధాలు తెంచుకుంటే తిరిగి రావు.వ్యసనాలకు స్వస్తి చెప్పి నవ్వుతూ నవ్విస్తూ జీవిస్తే ప్రశాంతత చేకూరి మానసిక సమస్యలు రావు.కష్టాలు సమస్యలు బాధలు మన జీవితములో అంతర్భాగాలు అవి వుంటూనే ఉంటాయి. వాటితో సహజీవనం చెయ్యల్సిందే .వాటికి భయపడకుండా మనోధైర్యం తో ఎదురుకోవాలి. చింతన మానుకొని ప్రశాంతతను పెంచుకొని శాంతియుత జీవనం కొనసాగిస్తే మానసిక ఆరోగ్యం మన సొంతమవుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే వుంది .మానసిక ఆరోగ్యమే మహాభాగ్యము అనేది మన జీవన శైలి కావాలి.

లిప్రభుత్వాలు బికృషిలి మానసిక ఆరోగ్య విధానాలు కేవలం మానసిక వైకల్యాలు పరిమితంకాకూడదు. ”మానసిక ఆరోగ్యమే” లక్ష్యంగా వైద్య ఆరోగ్య విధానాలు రూపొందించాలి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాల వైద్య ఆరోగ్య విధానాలను సమన్వయం చేసుకుంటూ కాలానుగుణంగా వస్తున్న వైద్య విధానాల పట్ల అవగాహన చైతన్యం కలిగిస్తుంది. వివిధ ప్రభుత్వాలు అమలుచేస్తున్న వ్యూహాలను ప్రణాళికలను ఏకీకృతం చేస్తూ సంఘటిత పరుస్తోంది .మానసిక ఆరోగ్యం కోసం ప్రభుత్వ సమాజం సమిష్టి కృషి చెయ్యాలి.భవిష్యత్ మానవ వనరులైన పిల్లల మనో వికాసానికి చేయూతను ఇచ్చే కార్యాచరణకు పూనుకోవాలి.పిల్లల పెంపకం ‘చైల్డ్ సైకాలజీ ‘అంశాల మీద టీచర్స్ కు తల్లి తండ్రులకు అధ్యాపకులకు “శిక్షణ కేంద్రాలు”ఏర్పాటుచెయ్యాలి. మానసిక ఆరోగ్యం పట్ల యూనివర్సిటీలలో అద్యయనం పరిశోధనకు ప్రభుత్వం బడ్జెట్ కెటాయించాలి.పేదరికం ”నిరుద్యోగం ‘ఆర్థిక అసమానతలు ‘ప్రాంతీయ అసమానతలు ‘సామాజిక అంతరాలు స్త్రీ ‘పురుష ‘లింగ వివక్షత ‘ఉమెన్ ట్రాఫికింగ్ ‘ బాలకార్మిక వ్యవస్థ ‘వెట్టి చాకిరి మొన్నగు సామాజిక ‘ఆర్థిక సమస్యలను పరిష్కరించి జీవన భద్రత ‘భరోసాకు కావలసిన సామాజిక ,’ఆర్థిక రాజకీయ వాతావరణం ప్రభుత్వాలు కలిపించాలి. సాంఘికంగ.ఆర్థికంగా మహిళలకు సాధికారిత కలిపించాలి.వయోవృద్ధులకు సాంఘిక సహాయాలు అందించడం డే సెంటర్స్ “ఓల్డ్ ఏజ్ హొామ్స్” నేలకొల్పాలి.పాఠశాలలో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలి. మనో వికాసం మనోధైర్యం పెంచే కార్యక్రమాలలో విద్యార్థులను భాగ స్వాములను చెయ్యాలి. పనిచేసే చోట మానసిక ఆరోగ్య సంరక్షణ కొరకు “కౌన్సిలింగ్ కేంద్రాలు”నెలకొల్పి సుశిక్షితులైన వైద్య ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలి . ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం అద్వైర్యములో మురికి వాడల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మానసిక ఆరోగ్య శిబిరాలు ప్రభుత్వం నిర్వహించాలి. ప్రజలకు మౌలిక సదుపా యాలు గృహ వసతి ‘విద్య’ వైద్య ‘రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసి వారిలో ఆత్మగౌరవాన్నిపెంపొందించాలి.

సమాజములో ఉద్రిక్తతలు హింసాత్మక సంఘటనలు జరుగకుండ ప్రభుత్వం శాంతి భద్రతలు ‘ సంరక్షించే చర్యలు చేపట్టాలి.

వ్యాయామము ‘మెడిటేషన్ యోగఉదయం వాకింగ్ ‘జాగింగ్ సైక్లింగ్ స్విమ్మింగ్’ షటిల్ ‘బ్యాడ్మింటన్ లాంటి క్రీడల్లో పాల్గొనాలి

పబ్లిక్ ‘ప్రైవేట్ ‘రంగాలలో పట్టణాలలో’ గ్రామాలలో’ పబ్లిక్ పార్కులను ‘రిక్రియేషన్ సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలి.ప్రభుత్వం ‘స్థానిక సంస్థలు విద్య సంస్థలు ‘మహిళా యువజన సంఘాలు ‘సామాజిక సాంస్కృతిక



స్వచంద సంస్థలు’ పౌరసమాజం మానసిక ఆరోగ్య అక్షాస్యత పరి వ్యాప్తికి చిత్త శుద్ధి తో కృషి చేసిమానసిక ఆరోగ్యమే మహాభాగ్యము అన్నది నినాదం కాకుండా విధానంగా వర్ధిల్లాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక.ఆర్థిక అధ్యయన వేదిక
9440245771 హైదరాబాద్

## సీఎంఆర్ఎఫ్ లో జరిగిన అక్రమాల విషయంలో 8 మంది అరెస్టు

– వివరాలు వెల్లడించిన– ఎస్పీ నరసింహా

సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో అక్రమాలకు పాల్పడిన 8 మందిని అరెస్టు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సోమవారం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితుల నుండి 34.8 లక్షల విలువైన 51 చెక్కులతోపాటు దుర్వినియోగం చేసిన 7 చెక్కులకు సంబంధించి రూ. 7.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. లబ్ధిదారులకు చేరాల్సిన నిధులను పక్కదారి పట్టించిన వ్యవహారంలో ఇంకా ఎంతమంది పాత్ర ఉంది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యం అందేది ఎప్పుడు?

75 సంవత్సరాల స్వతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యమైన అందరికీ విధ్య’ ఆరోగ్యం ఒక నినాదంగానే మిగిలింది. వైద్య ‘ ఆరోగ్య రంగములో సాధించిన ప్రగతి ఫలాలు పేదవర్గాలకు చేరువ కాకపోవడం వల్ల ఆధునిక వైద్య సేవలు అందని ద్రాక్ష అయ్యాయి.

ఉచిత వైద్య ఆరోగ్య సేవలు పేద వర్గాలకు ఆశించిన మేరకు అందుబాటులో లేవు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరికీ ఆరోగ్యం

అందరికీ ఆరోగ్యం దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక ఆరోగ్యం పై దృష్టి సారించాలి .ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అంటే ప్రజలందరికీ (కుల’ మత’ ప్రాంత వర్గ బేధాలు లేకుండా ) సమానమైన నాణ్యమైన కనీస ఆరోగ్య సేవలు ఇంటికి దగ్గరగా అది తక్కువ ధరలో అందుబాటు లోకి రావాలి. ప్రాథమికంగా అందించే వైద్య సేవలు సాంస్కృతికంగా ప్రజలకు ఆమోదయోగ్యమై ఉండాలి. ప్రజలు అనారోగ్యానికి కారణం అవుతున్న వివిధ రంగాలను సమన్వయపరిచి ఒకే వేదికపైకి తీసుకురావాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలన్నీ అందరికీ ఆరోగ్యన్ని అందించాలనే లక్ష్యం చేరుకోవడానికి ప్రపంచ దేశాల ప్రభుత్వాల సమన్వయంతో ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సభ్య దేశాల ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయముతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తుంది.

ప్రపంచీకరణ ప్రజారోగ్యం

ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పోరేట్ ప్రపంచానికి దగ్గరగా జీవిస్తున్న ఆధునిక మానవుడు పోటీ ప్రపంచములో ఆరోగ్యకరమైన అలవాట్లు మానుకొని మానవీయ విలువలు లేని మాయా ప్రపంచం లో కొట్టుకుపోయి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల దీర్ఘకాలిక ప్రాణాంతక రోగాలకు బలై మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైద్యసర్వేలు వెల్లడిస్తున్నాయి.

ఆరోగ్యం నిర్వచనం

ఆరోగ్యం అంటే ఏ రోగం లేకుండా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యం అంటే ఒక సంపూర్ణమైన ఆరోగ్యకరమైన శారీరక మానసిక.సామాజిక సాంస్కృతికంగా ఉత్తమ మనుషులుగా ఎదిగి సాటి వారికి మనిషులకు ప్రాణులకు ఉపయోగపడటం.

ఆరోగ్యకరమైన జీవన శైలి

శారీరక వ్యాయామం’ యోగ జీవన శైలి లో భాగం కావాలి. ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించక పోవటం వల్ల రోగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి.ప్రకృతికి దగ్గరగా జీవించే వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రపంచ ప్రజలను వ్యాధుల వారి నుండి సురక్షితంగా ఉంచడానికి బలహీనవర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ఐక్యరాజ్యసమితి స్థాపించిన సంస్థ. ప్రపంచంలో ఎవరు ఏ మూల ఉన్నా కూడా వారికి అత్యున్నత ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. కరోనా వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో అన్ని దేశాలకు దిశ నిర్దేశనం చేసి ఆరోగ్య సేవలను సమన్వయ పరిచింది. ప్రస్తుతం ప్రపంచంలోని 194 దేశాలలో ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 75 వ వార్షికోత్సవం జరుపు కుంటుంది.

డబ్లు. టీ .వో నినాదం అందరికీ ఆరోగ్యం.

అనే నినాదాన్ని ఎంచుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లోఆరోగ్యం పై అవగాహన ఆరోగ్య సంరక్షణ కు పాటించవలసిన జాగ్రత్తలగురించి ఆరోగ్య విధానాల మీద చైతన్యం పెంచడానికి కృషి చేస్తుంది.

భారత దేశం ప్రజారోగ్యం

భారతదేశంలో దక్షిణ రాష్ట్రాలు కేరళ ‘తమిళనాడు’ కర్ణాటక’ ఆంధ్ర ప్రదేశ్’ తెలంగాణ ‘మహారాష్ట్రలో ఆరోగ్య సూచీలు ఉత్తర భారతదేశం రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇక్కడ ప్రజల్లో వున్న చైతన్యం విద్యా విధానం అందుబాటులో ఉన్న వనరులు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన ఎన్. ఎఫ్. హెచ్ ఎస్ .వి లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 69 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆరోగ్యానికి ముఖ్యమైన పైపు నీటి సరఫరా సదుపాయం కేవలం 22%మందికి మాత్రమే అందుబాటులో ఉంది .ఇంకా సురక్షితంగా కానీ పోయి మీద (కట్టెలు’ బొగ్గు ‘పిడుకలు) ఉపయోగించి వంట చేసుకునే ఇండ్లు 16 శాతం ఉన్నాయి .గ్రామీణ ప్రాంతాల్లో 22% ఇళ్లలోని ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారు.

మహిళల ఆరోగ్య విషయంలో 30% మంది మహిళలకు 18 సంవత్సరాలు నిండకుండానే పెళ్లి అవుతుంది. బాల్య వివాహాలు జరుగుతున్నాయి .ఈ వయసులో ప్రత్యుత్పత్తి అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందకుండా గర్భం దాల్చుతున్నారు .దీని వలన నవజాత శిశువుల మరణాల సంఖ్య పెరుగుతుంది. మహిళల్లో 15% మంది పోషకాహార లోపం తో బాధపడుతుంటే 36% మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. రెండు సంవత్సరాల లోపువయసు ఉన్న పిల్లలకు 25% టీకాలు సరిగా ఉండడం లేదు. ఐదు సంవత్సరాలు ల్లోపు వయసు ఉన్న పిల్లల్లో 30 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. పురుషుల్లో ప్రతి ఐదుగురిలోఒకరికి మహిళల్లో ప్రతి పదిమందిలో ఒకరికి అధిక రక్తపోటు ఉంది. ప్రతి పది మందిలో ఒకరికి మధుమేహం ఉంది .ప్రతి ఐదుగురు పురుషుల్లో పొగ తాగడం పొగాకు తినే అలవాటు ఉంది ప్రతి ముగ్గురిలో ఒకరికి మందు తాగే అలవాటు వుందని సర్వేలు చెబుతున్నాయి.

గిరిజనులకు ఆధునిక వైద్య ఆరోగ్య సేవలు నేటికి అందుబాటులోకి రాలేదు. రవాణా సౌకర్యాలు లేక సకాలములో వైద్యం అందక మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైద్య సర్వేలు వెల్లడిస్తున్నాయి.

ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ఆరో గ్య ఉప కేంద్రాలు సామాజిక.ఆరోగ్య కేంద్రాలు (కమ్యూనిటీ హేల్త్ సెంటర్స్ ఏరియా ఆసుపత్రులు) ఆరోగ్య సిబ్బందిని నియమించాలి.

మౌలిక సదుపాయాలు కల్పించాలి. 24 గంటలు వైద్య ఆరోగ్య సేవలు అందించే కేంద్రాలుగా మార్చాలి. ఆరోగ్య కేంద్రాలలో పూర్తి స్థాయిలో సిబ్బందినీ నియమించాలి. ఆరోగ్య కేంద్రాలలో రోగులకు శుచి రుచి కరమైన పౌష్ఠికాహారం అందించాలి.

ఆరోగ్య హక్కు హర్షణీయం

పెట్టుబడిదారీ విధానం లో ప్రజారోగ్యం కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చే మార్కెట్ సరుకుగా మారింది .కరోనా కాలములో జనాల ప్రాణాలను కాపాడటానికి ఆక్సిజన్ కోసం పడ్డ ఇబ్బందులు చూసి రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన ఆరోగ్య హక్కు హర్షణీయం మనిషికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి. చుట్టూ ఉండే గాలి నీరు నీలం కాలుష్యం చేసే ఫ్యాక్టరీలు ఇండస్ట్రీలు ఉన్నంతకాలం ప్రజలను ఉద్యోగం పేరుతో పోటీ పేరుతో ఎంతో ఆందోళనకు గురిచేసే కార్పొరేట్ సంస్థ ఉన్నంతకాలం అసలు కనీస ఆహారము నివాసము పని ఆరోగ్య సేవలు కల్పించలేని ప్రభుత్వాలు ఉన్నంత కాలం సంపూర్ణ శారీరక మానసిక సామాజిక ఆరోగ్యం సాధ్యపడదు. మనిషిని వోటు వేసే యంత్రాంగ చూసే రాజకీయాలు మారాలి. ప్రజారోగ్యాన్ని కి పెద్ద పీట వేసే పార్టీలకు ప్రజలు తమ వోటు ద్వారా అధికారాన్ని కట్టిపెట్టాలి.

ప్రజా ప్రతినిదులు ప్రతి 3నెలలకు ఒక్ సారి తమ నియోజక వర్గ పరిధిలో ప్రజారోగ్య సదస్సులు నిర్వహించాలి .ప్రజారోగ్య వ్యవస్థ నిర్వహణ పనితీరును సమీక్షించాలి . ఆరోగ్య రంగములో మౌలిక వసతుల కల్పన కు కృషి చెయ్యాలి. అప్పుడు.మాత్రమే ఆరోగ్యమనేది నినాదంగా మిగిలి పోకుండా విధానంగా కొనసాగుతుంది. అందరికీ ఆరోగ్యం లక్ష్యం నెరవేరాలంటే ప్రభుత్వం సామ్యవాద సమాజం వైపు అడుగులు వేయాలి.

ఆరోగ్య హక్కు అనేది ప్రతి.మనిషికి వుండే ప్రాథమిక హక్కు.ప్రతి ఒక్కరూ ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సేవలు ఎక్కడ కావాలంటే అక్కడ ఎప్పుడు కావాలంటే అప్పుడు పొందె అవకాశం ఉండాలి. ప్రపంచంలో 30 శాతం ప్రజలకి అత్యవసర సేవలు అందుబాటులో లేవు . ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై చేసే ఖర్చులతో 20 లక్షల మంది దారిద్రరేఖ దిగువకు జారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్య హక్కు చట్టం తేవడం హర్షణీయం . మనిషికి ఈచట్టం కింద వ్యక్తి ఉండే రకరకాల ఆరోగ్య హక్కులను పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ ఆసుపత్రి వర్గాల నుండి తెలుసుకునే హక్కు అత్యవసర సేవలు పొందటా నికి అందుబాటులో ఉన్నప్రైవేటు ఆసుపత్రిలో ముందస్తు డబ్బులు చెల్లించకుండానే వినియోగించుకునే హక్కు అధిక ప్రమాణాలు తో ట్రీట్మెంట్ ఉచిత రవాణా హక్కు పేషెంట్ మరణించినప్పుడు ఆస్పత్రి ఖర్చులు చెల్లించారా లేదా అనే దాంతో సంబంధం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లే హక్కు మొదలైనవి ఇందులో కల్పించారు ఈ హక్కులను సంబంధించి న వ్యయాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది .కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఈ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు

ఈ చట్టం అమలు అవుతే అందరికీ ఆరోగ్యం అనే ది నినాదం కాకుండా ఒక విధానంగా కొనసాగుతుంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజారోగ్యం మీద బడ్జెట్ ఎక్కువ కేటాయించి మానవ వనరుల సంరక్షణకు సమగ్రమైన ప్రజారోగ్య అభివృద్ధి వ్యూహాలను రూపొందించింది అమలు.చెయ్యాలి.

డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నాణ్యమైన మందుల తయారీకి బాధ్యత వహించాలి.

నకిలీ మందుల తయారిని అడ్డుకోవాలి.

ఫార్మా కంపెనీలు కార్పొరేట్ ఆసుపత్రులు డాక్టర్లు ఏర్పాటు చేసుకున్న షాప్స్.నుండి మందులు కొనకుండా చర్యలు తీసుకోవాలి.

మందుల విక్రయాల మీద ప్రభుత్వ అధికారుల నుంచి నిఘావుండాలి.జనరిక్ పేరుతో మాత్రమే మందులు విక్రయించే విధానం అమలు చెయ్యాలి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి. అనవసరమైన మందులు అధిక ఖరీదు వున్న మందులు రాయకుండా మెడికల్ కౌన్సిల్ జాతీయ విధానాన్ని అమలు చేయాలి.

గ్రామ పంచాయితీ లలో వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ మహిళా సంఘాలు ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించాలి.ఆరోగ్య అక్షరాస్యత పరివ్యాప్తిలో ప్రజలు క్రియాశీల భాగస్వామ్యంతో ఆరోగ్య సంరక్షణ ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి .ప్రభుత్వం ఉచిత వైద్యం ఉచిత విద్య ను ప్రాధాన్య రంగంగా ఎంపిక చేసుకొని అభివృధి పరచాలి.ఆహారభద్రత హక్కు అందరికీ పౌష్ఠికాహారం అంధించే మెరుగైన ప్రజారోగ్య వ్యవస్థతోనే మానవ వనరుల మనుగడకు ప్రభుత్వం ఉపక్రమించాలి.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 06:
సంగారెడ్డిలో గల వైయస్సార్ భవన్ లోని సంగారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ సంఘం తరపున ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలు విజయం సాధించిన జంగం ధీరజ్ స్వామి, మఠం బిల్వ శ్రేష్ట, పట్లోళ్ల సుదీప, చల్మెడ మహాదేవ్ పడిశెట్టి శ్రావ్య మడపతి కాత్యాయని, నాయి కోటి కీర్తన లను మెమెంటో శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ డాక్టర్లు సంఘంలో చాలా ప్రధాన పాత్ర వహిస్తారు అని వైద్య నారాయణ హరి అన్నారని పేర్కొన్నారు. ముఖ్య అతిథు డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ మీరు కాబోయే డాక్టర్లు ఇక్కడికి ఆపకుండా ఎమ్మెస్, ఎండి చేసి మంచి భవిష్యత్తును సాధించగలరని అన్నారు. ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి, సలహాదారులు చంద్రయ్య, స్వామి, కార్యదర్శి సుధాకర్ గౌడ్, అధికార ప్రతినిధి మంగ గౌడ్ కార్మిక విభాగ అధ్యక్షుడు సుదర్శన్ యువజన యువజనవిభాగం అధ్యక్షుడు జావీద్ సంగమేశ్వర్ శివ ప్రభు ముఖ్య అతిథులు డాక్టర్ మల్లికార్జున ఎన్ శివకుమార్ మహిళా అధ్యక్షురాలు మంజుల గౌడ్ ప్రధాన కార్యదర్శి వీరమణి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మా వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేయొద్దు: బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్



సూర్యాపేట,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రణాళిక లేకుండా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మా వార్డు ప్రజలు ఆ ఇబ్బందులు పడలేరని అందుకే మా 45వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేయవద్దని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని 45వ వార్డులో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ఆయన అడ్డుకొని మాట్లాడారు. ఇటీవల వార్డులో నిర్వహించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులతో ప్రజలు ప్రమాదాల బారిన పడ్డారని ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం పెద్దపెద్ద గుంట లు తీసి చిన్న పైపులు వేసి నామ మాత్రంగా పూడ్చి వెళ్తున్నారని దీంతో ప్రజలు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు జిల్లా కేంద్రంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏ వార్డులో విజయవంతంగా పూర్తయ్యాయో కాంట్రాక్టర్, అధికారులు సమాధానం చెప్పాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తి చేసిన ఓ వార్డును స్ఫూర్తిగా చూపించి మిగతా వార్డుల్లో పనులు చేపట్టాలని అన్నారు. తీసిన గుంటలు ఎక్కడికక్కడ వదిలేసి పనులు చేపడితే ప్రజల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో ప్రైవేట్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ ప్రజల ప్రాణాలకే ముప్పు తెస్తున్నారని వాపోయారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం తీసిన గుంటలను నెలల తరబడి పూర్చకపోవడంతో తమ వార్డుకు చెందిన ఒకరికి తల పగిలిందని ఇలాంటి ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకోలాలుగా ఉన్నాయని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మా వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు నిలిపివేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు బిక్షం, వెంకటేష్, సందీప్, వార్డు పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు. ??

### రసాయన శాస్త్రంలో

# వెంకన్న గుజ్జకు పీహెచ్ డీ

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వెంకన్న గుజ్జ డాక్టరేట్ కు అర్హత సాధించారు. సంభావ్య చికిత్సా ఏజెంట్లుగా నూతన ట్రయాజోలైల్టెట్రాజోల్, ట్రయాజోల్, ఆక్సాడియాజోల్ హెటెరోసైక్లిక్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధమైన స్క్రీనింగ్, ఇన్ సిలో అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ వెంకన్న పరిశోధన ఇండజోల్ ను కలిగి ఉన్న వినూత్న ట్రయాజోల్, టెట్రాజోల్ ఉత్పన్నాల సంశ్లేషణతో కూడుకుని, గణనీయమైన జీవసంబంధమైన కార్యకలాపాలను ప్రదర్శించినట్టు తెలియజేశారు. వాటిని ఔషధ రసాయన శాస్త్రంలో విలువైన స్కాఫోల్డ్ (పరంజా)లుగా చేసిందన్నారు. ఆయన అధ్యయనాలు క్వినోలోన్ ప్రత్యామ్నాయ ట్రయాజోల్ ఉత్పన్నాలు, నూతన ఆక్సాడియాజోల్-క్వినాజోలినోన్ అనలాగ్ లను కూడా అన్వేషించినట్టు తెలిపారు. వీటిలో కొన్ని ఎస్. న్యుమోనియాకు వ్యతిరేకంగా అద్భుతమైన యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాన్ని, శక్తివంతమైన టోపోయిసోమెరేస్-%××% నిరోధక కార్యకలాపాలను చూపించాయన్నారు. ప్రొలిఫెరేటివ్ వ్యతిరేక ఏజెంట్లుగా



వాటి సామర్థ్యాన్ని చాటినట్టు తెలియజేశారు. డాక్టర్ వెంకన్న సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించండి

**జిల్లాలో 9 జడ్పీటీసీలు, 56 సర్పంచ్,59 ఎంపీటీసీ స్థానాల్లో సిపిఎం పోటీకి సిద్ధం**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**




సూర్యాపేట,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు.
సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు లౌకిక పార్టీలతో అవగాహన చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. ప్రస్తుతం చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల అవగాహనకు లౌకిక పార్టీలుకలిసి రాకపోతేవామపక్ష పార్టీలతో కలిసి ఎన్నికల్లో ముందుకు సాగుతామన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ బలమైన ప్రాంతాలలో పోటీ చేస్తామన్నారు. జిల్లాలో 9 జడ్పిటిసి, 56 సర్పంచ్, 59 ఎంపీటీసీ స్థానాల్లో బరిలో బరిలో దిగుతామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# వృద్ధులు వద్దు ఆస్తులు ముద్దు

వ్యథాభరితం వృద్ధాప్యం
జీవన సంధ్యా సమయంలో
వృద్ధాప్యం అంతులేని ఘర్షణలకు
ఆవేదనలకు నిలయం

వృద్ధాప్యం శాపం కాదు
అది అనుభవాల ఆస్తి
నైపుణ్యాల
నిధి పెద్దరికం
నవతరంతో
నగుబాట్లకు
గురౌవుతుంది

కోటి ఆశలతో
ఆకాంక్షల లతో
కనిపెంచిన
తల్లితండ్రులకు
జీవిత మలిదశ లో

కష్టాలే కానుకలైనాయి
అవమానాలే
అభినందనలైనాయి
ఈసడింపులే
పలకరింపు లైనాయి
సూటి పోటి
మాటలలేజి
వారి పాలిట
ఆత్మీయ స్పర్శ
అయ్యింది

నిరంతరం శ్రమించిన
త్యాగమూర్తులకు
గుక్కెడు గంజి
మెతుకులు కరువైనాయి
ఆత్మీయత కరువై
ఒంటరి తనం ఆస్తి
అయ్యింది
నిరాశే తోడు నీడైంది

జవసత్వాలు ఉడిగి
వృ ద్ధాప్యపు బోటుకు
నిరాకరణ నిరాదరణ
అనేచిల్లులు పడ్డాయి

కరుణ కరువై
కాఠిన్యం బరువై
కష్టాలే శరణ్యమై
అనారోగ్యమే సంపదై
కలలన్నీ కన్నీరై
ఆశలన్నీ ఆవిరై

జీవితం మలిదశ లో
ఆపన్న హస్త%శీ%కోసం
ఎదిరిచుస్తున్న
వృద్ధులను ఆదరిద్దాం

కనిపించని
దైవాలను పూజిస్తు
కనిపెంచిన ప్రత్యక్ష
దైవాలకు నరకం
చూపిస్తున్న


యువతరం
మారాలిజి
వృద్ధులజి
అనుభవసారాన్ని
త్రుణీకరించే
అనాగరిక అనైతిక
పోకడలనుజి
అరికట్టాలి

మనిషి అహాన్ని
వీడి సంపద పై
దురాశ వీడి
ప్రేమ పూర్వక
పలకరింపు
ఆత్మీయ స్పర్శతో
వృద్ధుల హక్కుల
రక్షణలో తరించండి

వృద్ధులు వద్దు
ఆస్తులే ముద్దు
అనే వైఖరి యువత
విడ నాడాలి

మానవీయ
విలువలతోజి
సంస్కారం తో
"పెద్దరికానికి" పెద్ద పీట"
వేయాలిజి
వృద్ధులను కంటికి
రెప్పలా కాపాడు కోవాలి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సాజిక ఆర్థిక అధ్యయన వేదిక
గ్రా 'కల్లెపల్లి బెజ్జంకి మండలం
జిల్లా సిద్దిపేట
9440245771



# కవికోకిల ఆదికవి వాల్మీకి మహర్షి



-కూజంతం రామరామేతి
మధురం మధురాక్షరమ్?
ఆరుహ్య కవితా శాఖాం
వందే వాల్మీకి కోకిలమ్?

కవిత్వమనే చెట్టు కొమ్మపై కూర్చొని వాల్మీకి అనే కవి కోకిల మధురమూ, మధురాక్షరమూ అయిన 'రామ' నామాన్ని పాడుతోంది. ఇది ఎంతటి సౌందర్య సంపూర్ణ ఆస్వాదనో కదా!
ఈ శ్లోకంలో ఆదికవి వాల్మీకి మహర్షిని కవిత్వమనే చెట్టు కొమ్మపై కూర్చొని రామాయణ పారాయణం చేసిన కవి కోకిలగా వర్ణించారు పండితులు. ఈ శ్లోకంలో కవిత్వమనే పెద్ద చెట్టుకు వాడిన 'ఆరుహ్య' పదం అద్భుతమైనది. రామాయణం దాదాపు లక్షల సంవత్సరాల క్రితం రచించబడిందని సనాతన పండితులు, దార్శనికులు నమ్ముతున్నారు. అయితే వాల్మీకి రామాయణంలో తాను శ్రీరాముడికి సమకాలికు సమకాలికుడనని వాల్మీకి స్వయంగా పేర్కొన్నాడు. అందుకే శ్రీమద్రామాయణ మహాకావ్యాన్ని భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లోని విషయాలన్నింటినీ పేర్కొన్నట్లుగా తెలుస్తుంది.
క్రౌంచజంటపక్షుల శోకంతో ఆవిర్భవించిన శ్లోకం భారతీయ వ్మాయంలో శ్రీమద్రామాయణము 'ఆదికావ్యం'గా సుప్రసిద్ధమైనది. ఆ మహాకావ్యమును సంస్కృతంలో రచించిన కారణంగా 'ఆదికవి'గా వాల్మీకి మహర్షి కీర్తి గడించాడు. విశ్వవ్యాప్తంగా అన్ని భాషల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ ఈ రామాయణ మహాకావ్యం ఎంతో ఆదరణీయమైనది. సర్వజన పూజనీయమైనది. 24 వేల శ్లోకాలతో కూడిన శ్రీమద్రామాయణము సనాతన హిందూ ధర్మానికి పట్టుగొమ్మగా భారతదేశము యొక్క చరిత్ర సంస్కృతి నడవడిక నమ్మకములు ఆచార వ్యవహారములపై అనితరమైన ప్రభావాన్ని కలిగి ఉంది. ఒకనాడు ఒక చెట్టుపైనున్న జంట క్రౌంచ పక్షులలో మగ క్రౌంచ పక్షిని ఒక బోయ బాణంతో చంపి అదే చెట్టు కింద పుల్లలు పేర్చి మంటపెట్టి కాల్చితినబోతాడు. పైనున్న ఆడ క్రౌంచ పక్షి తాను కూడా అదే మంటలో ఆత్మాహుతి చేసుకుంటుంది. ఈ సన్నివేశం అక్కడే ఉన్న వాల్మీకి మహర్షి ని కలచివేస్తుంది. అప్పుడు ఆ క్రౌంచ పక్షుల బలిదానం తో కలిగిన శోకం శ్లోకం గా మారి అనంతరం శ్రీ మద్రామాయణ మహా కావ్యం గా అవతరించింది. శ్రీమద్రామాయణంలో సీతారాముల పవిత్ర చరిత్ర కడు రమణీయంగా వర్ణింపబడినది. తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, యజమాని సేవకులు, మిత్రులు, రాజులు, ప్రజలు, భగవంతుడు, భక్తుడు, ఇలా సమాజంలోని అందరి మధ్య గల సంబంధ బాంధవ్యములు ప్రవర్తన విధానాలు రామాయణంలో ఎంతో చక్కగా వివరించబడినవి. ఎందరో మహనీయులు రామాయణ మహాకావ్యం లోని పాత్రలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఆదర్శ జీవనానికి పరమ ప్రమాణికములుగా స్వీకరించవచ్చని అంగీకరిస్తున్నారు. నేటి మానవాళికి శ్రీమద్రామాయణము నిత్య పఠనీయ గ్రంథమే కాక ఆచరణ కూడా. ముఖ్యంగా భావితరాల వారు శ్రీమద్రామాయణము ను పఠించి ఆచరించవలసిన అవసరము ఎంతైనా కలదు. ఇంతటి మహాకావ్యమును మానవాళికి అందించిన మహాకవి, ఆదికవి, కవి కోకిల వాల్మీకి మహర్షి గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆయన గురించి తెలుసుకోవడం అంటే శ్రీరాముడి గురించి తెలుసుకోవడమే అవుతుంది. ఒక దారి దోపిడీ దారుని బోయవాన్ని గొప్ప కవిగా సంస్కర్తగా తీర్చిదిద్దిన ఘనత పవిత్రమైన 'రామ' నామమునకు దక్కుతుంది.


భారతీయుల ప్రామాణిక గ్రంథము
శ్రీమద్రామాయణ మహాకావ్యాన్ని లోకానికి అందించిన కారణజన్ముడు వాల్మీకి మహర్షి. ఆయన జీవితం ఎంతో విలక్షణమైనది. మానవాళికి ఆదర్శవంతమైనది. వాల్మీకి తన జీవితకాలంలో పాప పుణ్య కర్మలను ప్రక్షాళన చేసుకున్నాడు. తన రామాయణ మహాకావ్యం ఈ భూమిపై వెలసిన తొలి ఇతిహాస కావ్యమని, మానవుడు రచించిన తొలి గ్రంథమని, చారిత్రక పురుషుడైన, కారణజన్ముడైన, సాక్షాత్తు భగవంతుడైన శ్రీ రామచంద్రుని గురించి ఇతని సమకాలం గురించి చెప్పడమే కాకుండా రామాయణ కథనంలో భాగంగా ఆనాటి భౌగోళిక సామాజిక విషయాలను క్రోడీకరించాడు. శ్రీమద్రామాయణమునకు సీతాయాశ్చరితం అని కూడా పేరు. అనగా సీతాదేవి యొక్క చరిత్ర అని పేర్కొంటూ సీతారాముల జీవిత గాధను సమగ్రముగా వివరించాడు. దీనితో పాటు సనాతన హైందవ ధర్మానికి చెందినటువంటి ఆచార వ్యవహారములు, చరిత్ర సంస్కృతి నడవడిక నమ్మకాలు మొదలైన వాటి గురించి అనితరమైన తన రచనా ప్రావీణ్యతతో వివరించాడు.

ఆ రత్నాకరుడే వాల్మీకి మహర్షి
భారతీయులకు అత్యంత ప్రామాణిక గ్రంథముగా రచించిన శ్రీమద్రామాయణ కర్త వాల్మీకి మహర్షి గొప్ప తపఃశ్శాలి. తన గురించి శ్రీమద్రామాయణము లోని ఉత్తరకాండలో వాల్మీకి తన పూర్వాశ్రమ జీవితం గురించి కానీ తెలియజేశాడు. దాని ప్రకారం వాల్మీకి మహర్షికి ఆయన తల్లిదండ్రులు పెట్టిన పేరు రత్నాకరుడు. ఆయన బోయవాడు. తన భార్యా బిడ్డలను పోషించుకొనడానికి గాను అడవిలో వచ్చిపోయే బాటసారిలను బెదిరించి వారి వద్ద ఉన్న సొత్తును దోచుకొని జీవితాన్ని గడిపేవాడు. ఒకనాడు ఆ దారి వెంట వెళుతున్న నారద మహర్షిని కూడా దోచుకోబోగా, నారదుడు ఆ దొంగను ఆపి నీవు నీ కుటుంబం కోసం చేసే ఈ దారి దోపిడీ ద్వారా వచ్చే సొత్తుతోపాటు పాపాన్ని కూడా మూటగట్టుకుంటున్నావు. సొత్తును అనుభవిస్తున్న నీ భార్యాబిడ్డలను నీ పాపంలో కూడా పాలుపం చుకుంటారేమో ఒకసారి ప్రశ్నించు అని పలుకగా, రత్నాకరుడు సరేనని ఇంటికి వెళ్లి భార్యాబిడ్డలను ప్రశ్నిస్తాడు. అప్పుడు నీవు తెచ్చే సొత్తును పంచుకోవడానికి సిద్ధం కానీ పాపం పంచుకోను అని పలికిన భార్య మాటలను విని, వెళ్లి నారదుడికి వివరిస్తాడు. అప్పుడు నారదుడు "చూశావా! నీవు సంపాదించే సొత్తులో వాళ్లు భాగస్వాములు కానీ తద్వారా వచ్చే పాపంలో వాళ్లు కారు. కనుక నీవు అశాశ్వతమైన నీ సంసారం కోసం శాశ్వతమైన ముక్తిని దూరం చేసుకుంటున్నావు." అని, ఆ రత్నాకరుడికి ఆత్మబోధ చేస్తాడు దానితోపాటు "మరా మరా" అని రామ నామ తారక మంత్రాన్ని ఉపదేశిస్తాడు. నారదుని ఉపదేశంతో పశ్చాత్తప్తుడైన రత్నాకరుడు క్షమించమని ప్రార్థించి నారదుని ఉపదేశిత తారక మంత్రాన్ని స్మరిస్తూ ఘోర తపమును చేయగాఎన్నో ఏళ్ళకు ఆత్మసాక్షాత్కారాన్ని పొంది, వాల్మీకము (పుట్ట) నుండి మరల బయటకు వచ్చినందున (పుట్టినందున) వాల్మీకి మహర్షిగా అవతరిస్తాడు. తపస్సంపన్నత అనంతరం వాల్మీకి మహర్షి ఆశ్రమ వాసం చేయసాగాడు. శ్రీరాముడు వాల్మీకిని అరణ్యవాసంలో కలిసినట్టు, శ్రీరాముడు సీతను వనవాసానికి పంపినప్పుడు వాల్మీకి ఆశ్రమంలోనే సీతమ్మ "లోకపావని" పేరుతో గడిపినట్లు ఆమె వాల్మీకి ఆశ్రమంలోనే కుశ లవుల కు జన్మనిచ్చినట్లు రామాయణ కావ్యం ద్వారా మనకు తెలుస్తుంది.

యోగ వాశిష్టము, ఆదిత్య హృదయం
'యోగ వాశిష్టము' అనే గ్రంథము వాల్మీకి రచించారు. ఇందులో యోగా, ధ్యానముల గురించి సంపూర్ణముగా వివరించబడినది. ఇది కూడా శ్రీమద్రామాయణము లోని అంతర్భాగమే. శ్రీరాముడు 10, 12 ఏళ్ల వయస్సులో ఉన్నప్పుడు మానసిక అశాంతికి లోనౌతాడు. మానసిక దౌర్భాగ్యానికి గురై బాధపడుతున్నప్పుడు వశిష్ఠుడి ద్వారా యోగా ధ్యానములను శ్రీరాముడికి బోధించారు. వ్రాసింది, పలికింది వాల్మీకి మహర్షి. బోధించింది వశిష్ఠ మహర్షి కనుక యోగ వాశిష్టము అనే పేరు స్థిరపడింది.
ఇక "ఆదిత్య హృదయం" అనేది సూర్య స్తుతిని వ్రాసినవారు వాల్మీక మహర్షి.

"కౌసల్యా సుప్రజా! రామా!
పూర్వా సంధ్యా ప్రవర్తతే?
ఉత్తిష్ఠ! నరశార్దూలా!
కర్తవ్యం దైవమాహ్నికం?"

అనెడి సుప్రభాతమును వ్రాసిన వారు కూడా వాల్మీకియే.



అవతార పురుషుడు శ్రీరామ చంద్రమూర్తి దివ్యగాథను లోకానికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి భారతీయులకు నిత్య ప్రాతస్మరణీయుడు. చిరస్మరణీయుడు.

"సాహిత్య కళా విభూషణ్"
చౌదూరి నరసింహారావు
ప్రవచన కర్తలు, ఆధ్యాత్మిక విశ్లేషకులు



# టీమ్ కల్చర్‌కు ఇబ్బంది.. అందుకే రోహిత్‌ను తప్పించారా?

: భారత వన్డే క్రికెట్ సారథ్యం నుంచి రోహిత్ శర్మను బీసీసీఐ మేనేజ్‌మెంట్ తప్పించింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా చేసింది. అయితే, దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. రోహిత్ సారథ్యంలో భారత్ వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు వెళ్లింది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. వచ్చే వన్డే ప్రపంచకప్ (2027) వరకూ కొనసాగిస్తే బాగుండేదనే అభిప్రాయమూ వ్యక్తమైంది. అయితే, మేనేజ్‌మెంట్ ఆలోచన మాత్రం భిన్నంగా ఉంది. రాబోయేకాలంలో గిల్‌కే మూడు జట్ల పగ్గాలను అందించేందుకు చూస్తోంది. ఇప్పటికే టెస్టు సారథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇటు టీ20ల్లోనూ సూర్యకుమార్ యాదవ్‌కు డిప్యూటీగా నియమించింది. వచ్చే ఏడాది పొట్టి కప్ తర్వాత ఎలానూ గిల్‌కే కెప్టెన్సీ రావడం ఖాయం. తాజాగా ఓ కథనం క్రికెట్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. కెప్టెన్‌గా రోహిత్ తనదైన రీతిలో నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాడు. ముమ్మందూ ఇలాగేఉంటే టీమ్ కల్చర్ ప్రతికూలంగా మారుతుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

"ఆటగాడిగా రోహిత్ శర్మ వేరు. నాయకుడిగా పోషించే పాత్ర వేరు. డ్రెస్సింగ్ రూమ్‌లో తనదైన ఫిలాసఫీతో నడిపిస్తాడు. ఇప్పుడు అతడు కేవలం వన్డేల్లోనే ఉన్నాడు. అవి చాలా తక్కువగా జరిగే మ్యాచులు. దీంతో టీమ్‌కల్చర్ డిస్టర్బ్ అయ్యే ప్రమాదం లేకపోలేదు. ఒకరే సారథిగా ఉంటే డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉండే అవకాశం ఉంది. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల వరకూ జట్టు వెనకుండి నడిపించేవాడు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్, ఆస్ట్రేలియా పర్యటనలో ఓటమి చవిచూసిన తర్వాత గంభీర్ ముందడుగు వేశాడు. అప్పటివరకూ టెస్టులు, వన్డేల్లో రోహిత్‌కే ఎక్కువ అవకాశం ఇచ్చిన గంభీర్.. జట్టును తన అధీనంలోకి తీసుకున్నాడు" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

అలా కోరుకోలేదు..

"విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఇప్పటికే 35o దాటేశారు. వన్డే ప్రపంచకప్ ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఆలోగా వారిద్దరినీ కాపాడుకోవడంతోపాటు ఫామ్‌లోనూ ఉండటం చాలా ముఖ్యం. గంభీర్ - అజిత్ అగార్కర్ సంయుక్తంగా తీసుకున్న నిర్ణయం ఇది. ఒక్కసారిగా రోహిత్ ఫామ్‌తో ఇబ్బందిపడితే అప్పుడు నాయకత్వం గ్రూప్‌లో అయోమయ పరిస్థితులు రాకూడదని భావించారు" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

# ఫుడ్ పాయిజన్ కాదు.. అలాగైతే భారత క్రికెటర్లూ ఇబ్బందిపడాలి కదా?: రాజీవ్ శుక్లా



: ప్రస్తుతం ఆస్ట్రేలియా %ఎ% టీమ్ భారత్‌లో పర్యటిస్తోంది. ఇప్పటికే అనధికారిక టెస్టులు ముగియగా.. ఇప్పుడు వన్డే సిరీస్ జరుగుతోంది. అయితే, గత వారం రెండో వన్డే తర్వాత ఆస్ట్రేలియా ఆటగాళ్లు అనారోగ్యానికి గురయ్యారు. తాము తిన్న ఆహారం వల్లే ఇబ్బందిపడినట్లు పేర్కొన్నారు. దీంతో ఫుడ్ పాయిజన్ అయిందని బీసీసీఐపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆసీస్ కెప్టెన్ జాక్ ఎడ్వర్డ్స్, హెన్రీ థార్టన్‌తోపాటు మరో ఇద్దరు ఇబ్బంది పడ్డారు. రెండు రోజుల చికిత్స అనంతరం రెజెన్సీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఫుడ్ పాయిజన్‌పై వచ్చిన ఆరోపణలను బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కొట్టిపడేశారు. అవన్నీ నిరాధార ఆరోపణలు అని తేల్చేశారు. ఆటగాళ్ల కోసం కాన్పూర్‌లోని పెద్ద హోటల్ నుంచి తెప్పించినట్లు వెల్లడించారు. ఒకవేళ విషాహారమైతే ఇతర క్రికెటర్లూ ఇబ్బందిపడాలి కదా? అని ప్రశ్నించారు.

"భారత ఆటగాళ్లు కూడా ఇదే ఆహారం తీసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే వారూ ఇబ్బందిపడేవారు కదా. కానీ, అలా జరగలేదు. ఫుడ్ పాయిజన్ కాకుండా మరేదో జరిగి ఉండొచ్చు. వారికి ఇచ్చిన ఆహారం కాన్పూర్‌లోనే అత్యుత్తమ హోటల్ నుంచి తెప్పించాం. అందరూ అదే తిన్నారు. వారిలో కొందరికే ఇలా జరిగింది. ఇన్‌ఫెక్షన్‌గా మారింది. ఇలాంటి సమస్య రావడానికి కారణం ఇక్కడ ఎక్కువ హోటళ్లు లేకపోవడమే. మాకు ఫైవ్‌స్టార్ హోటళ్లలో 300 గదులు అవసరం. కానీ, అందుబాటులో లేవు. రోజంతా కార్యకలాపాలు నిర్వహించే అంతర్జాతీయ విమానాశ్రయమూ లేదు. ఇంకాస్త మెరుగైన ఏర్పాట్లు ఉండి ఉంటే వారికి ప్రయోజనంగా ఉండేది" అని శుక్లా తెలిపారు.

# పాక్ బ్యాటర్ రనౌట్ వివాదం.. ఐసీసీ నిబంధనల ప్రకారం ఔట్

: భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ అంటే ఏదొక వివాదం తలెత్తాల్సిందేలా ఉంది. గత ఆసియా కప్‌లో పాక్ ప్లేయర్లు, పీసీబీ చీఫ్ 'పిల్ల చేష్టలు' చూశాం. ఇప్పుడు మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ ఓ వివాదం రేగింది. కానీ, ఐసీసీ నిబంధనల ప్రకారం అది సరైందిగానే తేలింది. కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా సూపర్ విక్టరీ సాధించింది. భారత్ నిర్దేశించిన 248 పరుగుల లక్ష్య ఛేదనలో పాక్ 159 పరుగులకే ఆలౌటైంది. అయితే, ఆ జట్టు బ్యాటర్ మునీబా రనౌట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

భారత బౌలర్ క్రాంతి గౌడ్ వేసిన బంతిని ఆడబోయే క్రమంలో మునీబా ప్యాడ్లను తాకింది. టీమ్ఇండియా గట్టిగా ఎల్బీ కోసం అప్పీలు చేసింది. కానీ, ఫీల్డ్ అంపైర్ ఔట్ ఇవ్వలేదు. అయితే, సూపర్ ఫీల్డింగ్ చేసిన దీప్తి శర్మ నేరుగా స్టంప్స్‌ను గిరాటేసింది. మరోసారి భారత క్రికెటర్లు అప్పీలు చేశారు. మునీబా మాత్రం తాను బ్యాట్‌ను క్రీజ్ లోపలే పెట్టినట్లు భావించింది. తీరా, సమీక్షలో బ్యాట్ గాల్లో ఉన్నట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించారు. దీంతో మునీబా నిరాశగా పెవిలియన్‌కు చేరింది. ఇదే విషయంపై పాక్ కెప్టెన్ ఫాతిమా సనా మాత్రం ఫోర్త్ అంపైర్‌తో వాగ్వాదం చేసింది. మునీబా ఎలాంటి పరుగు తీయాలనే ఉద్దేశంలో లేదని వాదించింది. కానీ, ఐసీసీ నిబంధనల ప్రకారం పాక్ బ్యాటర్ ఔట్ కావడంతో ఫోర్త్ అంపైర్ కూడా ఇదే విషయాన్ని ఫాతిమాకి స్పష్టంచేశారు. ఈ వివాదంపై మ్యాచ్ అనంతరం పాక్ టీమ్ కూడా విలేకర్ల సమావేశంలో ముగింపు పలికింది. ఆ విషయంలో తమకు ఎలాంటి అనుమానం లేదని పేర్కొంది.

ఐసీసీ నిబంధన ఏం చెబుతోంది?

క్రికెట్ నిబంధనలను రూపొందించే ఎంసీసీ చట్టం ప్రకారం.. ఆ బ్యాటర్ క్రీజ్‌లో లేకపోతే ఔట్ అయినట్లే లెక్క. బ్యాట్ లేదా పాదం లేదా శరీరంలోని ఏ భాగమైనా సరే క్రీజ్‌లో ఆవల ఉండాల్సిందే. క్రీజ్ లైన్ పైనా సగం కంటే బయటకు ఉంటే ఔట్‌గానే పరిగణిస్తారు. ఇప్పుడు మునీబా విషయంలోనూ ఇదే జరిగింది. ఆమె తన బ్యాట్‌ను బంతి స్టంప్స్‌ను తాకేలోగా క్రీజ్‌లో ఉంచలేదు. గాల్లో ఉండటంతో ఔట్‌గా నిర్ణయించారు. ఒకవేళ భారత్ ఎల్బీ కోసం డీఆర్ఎస్ తీసుకొని ఉంటే మాత్రం రనౌట్ అయ్యే ప్రమాదం నుంచి మునీబా తప్పించుకొనేది. అప్పటికి బంతి డెడ్ అవుతుంది కాబట్టి రనౌట్‌ను పరిగణించారు.






# గెలిచి.. రాజును విసిరేసి

దిల్లీ: అమెరికా గ్రాండ్‌మాస్టర్ హికరు నకమురు వివాదంలో చిక్కుకున్నాడు. చెక్‌మేట్ చెస్ ఈవెంట్లో భారత స్టార్ గుకేశ్‌తో పోరు సందర్భంగా అతడు దురుసుగా ప్రవర్తించాడు. నకమురు ఈ గేమ్‌లో గెలిచిన తర్వాత.. గుకేశ్ పావు (రాజు)ను తీసి ప్రేక్షకుల్లోకి విసిరి సంబరాలు చేసుకున్నాడు. ఈ సంఘటనతో కంగుతిన్న గుకేశ్.. అలా చూస్తుండిపోయాడు. "గుకేశ్‌పై నేను గెలిచా. అభిమానులకు అది తెలియాలనే అలా చేశా. వారి నుంచి పెద్ద ఎత్తున హర్షధ్వానాలను వినాలని అనుకున్నా" అని నకమురు అన్నాడు. గుకేశ్ రాజును నకమురు విసిరేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతం అవుతోంది. నకమురు దురుసుగా ప్రవర్తించాడని, ఇది ఏమాత్రం హుందాగా లేదని.. ఒక గ్రాండ్‌మాస్టర్ ప్రవర్తించే తీరు ఇదా అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలోనూ గుకేశ్‌కు ఇలాంటి అనుభవమే ఎదురైంది. నార్వే చెస్ టోర్నీలో మాజీ ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్.. గుకేశ్ చేతిలో ఓడాక పావులు ఉన్న బల్లపై గట్టిగా చరుస్తూ అసహనాన్ని వ్యక్తం చేశాడు.

తర్వాత ఈ ఘటనపై అతడు విచారం వ్యక్తం చేశాడు.

భారత్ 0-5తో..: చెక్‌మేట్ చెస్ ఈవెంట్లో భారత్ 0-5తో అమెరికా చేతిలో ఓడింది. తొలి గేమ్‌లో ఫాబియానో కరువానాకు అర్జున్ ఇరిగేశి తలవంచాడు. తర్వాత ఇథాన్ వాజ్‌పై టానిటోలువా నెగ్గి అమెరికా ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. ఆపై ప్రపంచ కప్ విజేత దివ్య దేశ్‌ముఖ్ అంచనాలు అందుకోలేకపోయింది. ఇంటర్నేషనల్ మాస్టర్ కారిస్ యిప్ చేతిలో ఓడింది.

దీంతో అమెరికా 3-0తో తిరుగులేని ఆధిక్యం సాధించింది. నాలుగో గేమ్‌లో లెవీ రోజ్‌మన్ చేతిలో సాగర్ షా ఓడిపోయాడు. చివరిదైన అయిదో గేమ్‌లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ గెలుస్తాడేమో అనుకుంటే అతడూ ఓడాడు. హికరు నకమురు.. గుకేశ్‌పై నెగ్గి అమెరికాకు 5-0తో ఘన విజయాన్ని అందించాడు.

# ముగింపు అదిరె..




దిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో భారత్ అదరగొట్టింది. ఇప్పటికే ఈ టోర్నీ చరిత్రలో తన అత్యుత్తమ ప్రదర్శన చేసిన మన దేశం.. చివరి రోజు మరో మూడు రజతాలు, ఒక కాంస్యంతో పోటీలను ఘనంగా ముగించింది.

భారత్ 22 పతకాలతో (6 స్వర్ణాలు, 9 రజతాలు, 7 కాంస్యాలు) పదో స్థానంలో నిలిచింది. ఎఫ్41 జావెలిన్‌లో నవ్‌దీప్ 45.46 మీటర్ల త్రో రజతం సొంతం చేసుకున్నాడు.

ఆదివారం నవ్‌దీప్ సింగ్ (జావెలిన్‌త్రో), ప్రీతి పాల్ (100 మీటర్లు), సిమ్రన్ (200 మీటర్లు) వెండి పతకాలు గెలవగా.. సందీప్ (200 మీటర్లు) కంచు కైవసం చేసుకున్నాడు. భారత్ 22 పతకాలతో (6 స్వర్ణాలు, 9 రజతాలు, 7 కాంస్యాలు) పదో స్థానంలో నిలిచింది. ఎఫ్41 జావెలిన్‌లో నవ్‌దీప్ 45.46 మీటర్ల త్రో రజతం సొంతం చేసుకున్నాడు. మహిళల టీ35 200 మీటర్ల పరుగులో ప్రీతి పాల్ 30.03 సెకన్లలో లక్ష్యాన్ని చేరి రెండో స్థానంలో నిలిచింది. టీ12, 200 మీటర్ల పరుగులో సిమ్రన్ శర్మ (17.15 సె) కూడా రజతం దక్కించుకుంది. మొదట సిమ్రన్ కాంస్యం గెలిచింది. కానీ రెండో స్థానంలో నిలిచిన పెరిజ్ (వెనిజువెలా) అనర్హత వేటుకు గురి కావడంతో భారత అమ్మాయికి రజతం దక్కింది. ప్రస్తుత టోర్నీలో సిమ్రన్‌కు ఇది రెండో పతకం. టీ12, 100 మీటర్లలో ఆమె స్వర్ణం కైవసం చేసుకుంది. పురుషుల టీ44, 200 మీటర్లలో సందీప్ 18.14 సెకన్లలో రేసు పూర్తి చేసి కాంస్యం గెలిచాడు. ఈ టోర్నీలో బ్రెజిల్ 44 పతకాలతో (15 స్వర్ణాలు, 20 రజతాలు, 9 కాంస్యాలు) అగ్రస్థానంలో నిలిచింది. చైనా 52 (13 స్వర్ణాలు, 22 రజతాలు, 17 కాంస్యాలు), ఇరాన్ 16 (9 స్వర్ణాలు, 2 రజతాలు, 5 కాంస్యాలు) తర్వాతి రెండు స్థానాలు దక్కించుకున్నాయి.

# వాటి నుంచి కూడా స్ఫూర్తి పొందండి



సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండే హీరోయిన్‌లలో సమంత ముందు వరుసలో ఉంటారు. ఏ సందర్భంలోనైనా అభిమానులను పలకరిస్తూ వారితో కలిసిపోతుంటారు. తాజాగా ఆమె ) తన ఇన్‌స్టాలో ఫాలోవర్స్‌తో ముచ్చటించారు. వారు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఆసక్తికర సమాధానమిచ్చారు.

మీ జీవితాన్ని మార్చిన కొటేషన్‌ను చెప్పండి?

సమంత: మనల్ని ఇబ్బందిపెట్టే ప్రతి విషయం మనకు పాఠం నేర్పుతుంది. అలాంటి వాటినుంచి కూడా ఏదో ఒకటి నేర్చుకోండి.

విద్యార్థులు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి?

సమంత: నేను విద్యార్థి దశ దాటి చాలా రోజులైంది. కానీ, ప్రస్తుతం స్టూడెంట్స్ ఎంత ఒత్తిడికి గురవుతున్నారో వింటూనే ఉన్నాను. దానికి దూరంగా ఉండండి. చదువు ఎంత ముఖ్యమో.. మన స్నేహాలు కూడా అంతే ముఖ్యం. మంచి వారితో స్నేహం చేయండి. నేను నేర్చుకున్న చదువుతో పాటు అప్పటి స్నేహితులే నాకు ఇప్పుడు ధైర్యాన్నిస్తున్నారు.

తర్వాత తెలుగు ప్రాజెక్ట్ ఏంటి?

సమంత: మా ఇంటి బంగారం. ఈ నెలలో దీని షూటింగ్ ప్రారంభమవుతుంది.

ఈశా ఫౌండేషన్ అంటే ఎందుకు ఇష్టం?

సమంత: అది నాకు మరో ఇంటితో సమానం. అక్కడికి వెళ్తే నాకు చాలా ప్రశాంతంగా అనిపిస్తుంది.

ఆరోగ్య సమస్యలతో నటనకు కొంతకాలం విరామం ఇచ్చిన సమంత ఇండస్ట్రీలో మళ్లీ యాక్టివ్‌గా ఉంటున్న సంగతి తెలిసిందే. 'సిటడెల్: హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో గతేడాది యాక్షన్ చూపిన ఆమె.. ఇటీవల 'శుభం'లో అతిథి పాత్రలో థ్రిల్ పంచారు. 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో ప్రస్తుతం నటిస్తున్నారు. గతేడాది తన పుట్టినరోజు నాడు 'మా ఇంటి బంగారం' సినిమాను ప్రకటించారు. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం.

# హిందీలోకి కృతిశెట్టి?

%దక్షిణాదిలో వైవిధ్యమైన కథలతో అదరగొడుతూనే.. మరోవైపు అవకాశం వచ్చినప్పుడల్లా బాలీవుడ్‌లో కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు మన సినీతారలు. ఇప్పుడీ బాటలోనే అడుగులు వేయడానికి ముస్తాబవుతోంది



కథానాయిక కృతి శెట్టి. 'ఉప్పెన', 'బంగార్రాజు' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో ఓ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ సినిమా కోసం ప్రముఖ హిందీ నటుడు గోవిందా కుమారుడైన యశ్వర్ధన్ అహుజాతో తెరను పంచుకోనుందట కృతి. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని రూపొందించనుందని, దీనికి సాజిద్ ఖాన్ దర్శకత్వం వహించే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. దక్షిణాదిలో మంచి విజయాన్ని అందుకున్న ఓ సినిమాకి రీమేక్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు, త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఈమె 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంతో బిజీగా ఉంది.

# అనుకోకుండా తీసుకున్న నిర్ణయం: రష్మిక పోస్ట్ వైరల్



గత రెండు రోజులుగా రష్మిక పేరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విషయం తెలిసిందే. విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం అయిందంటూ సన్నిహిత వర్గాలు చెప్పడం, ఆమె సినిమాలు విడుదలకు సిద్ధం కావడంతో రష్మిక పేరు ట్రెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో రష్మిక (పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. తాజాగా విడుదలైన 'థామా' సాంగ్ గురించి ఆమె వివరించారు. ఈ పాట రూపొందడం వెనక ఉన్న కథను వివరిస్తూ పోస్ట్ పెట్టారు. ఇది దర్శకనిర్మాతలు అనుకోకుండా తీసుకున్న నిర్ణయమని తెలిపారు.

'థామా' నుంచి ఇటీవల 'నువ్వు నా సొంతమా' అనే పాట విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో రష్మిక తన అందంతో, డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఈ పాట వెనక ఉన్న ఆసక్తికర విషయాన్ని ఆమె వెల్లడించారు. "మేము దాదాపు 12 రోజుల పాటు ఓ అద్భుతమైన ప్రదేశంలో షూటింగ్ చేశాం. ఆ చివరిరోజు మా దర్శకనిర్మాతలకు ఓ ఆలోచన వచ్చింది. 'ఈ ప్లేస్ ఇంత బాగుంది కదా మనం ఇక్కడ పాట ఎందుకు చేయకూడదు' అన్నారు. అందరికీ ఆ ఆలోచన నచ్చింది. ఆ లొకేషన్ నాకు కూడా నచ్చింది. దీంతో 3–4 రోజుల్లో మేం రిహార్సల్స్ చేసి పాటను షూట్ చేశాం. పాట అయ్యాక చూసి అందరం ఆశ్చర్యపోయాం. ప్లాన్ చేసిన వాటికంటే ఇది చాలా బాగా వచ్చింది. ఈ పాటలో భాగమైన వారందరికీ అభినందనలు. మీరంతా కూడా థియేటర్‌లో ఈ సాంగ్‌ను ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా" అని చెప్పారు. ఈ పాటకు సంబంధించిన స్టిల్స్‌ను పంచుకున్నారు.

ఇక 'థామా' విషయానికొస్తే.. రష్మిక, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న చిత్రమిది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రం. వినోదం ఉన్నా.. ఇందులో ప్రేమే ముఖ్య కథాంశం. అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత ఈ బ్యూటీ నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం విడుదలకు సిద్ధమైంది. నవంబర్ 7న ఇది విడుదల కానుంది.


# విక్రాంత్ మాస్సేకు జోడీగా శ్రీలీల?

సహజమైన నటన.. అదిరిపోయే స్టెప్పులతో కుర్రకారుని ఉర్రూతలూగిస్తుంటుంది కథానాయిక శ్రీలీల. దక్షిణాదిలో వైవిధ్యమైన కథలతో అలరిస్తున్న ఈ భామ.. కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఓ సినిమా కోసం బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడామె ఖాతాలో మరో హిందీ చిత్రం చేరినట్లు తెలుస్తోంది. ఇటీవలే నేషనల్ అవార్డు అందుకున్న విక్రాంత్ మాస్సే 'దోస్తానా 2'లో నటిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయన సరసన శ్రీలీల కనిపించనున్నట్లు సమాచారం.



"యువతను విశేషంగా 'దోస్తానా'కు సీక్వెల్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో కథానాయికగా మొదటగా జాన్వీ కపూర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ ఆమె తప్పుకోవడంతో ఇప్పుడా అవకాశం శ్రీలీలకు దక్కింది.

# ట్రెండ్‌తో విభిన్నమైన సినిమాని తీయలేం




తన విజువల్స్‌తో తెరపై కవిత్వం చెప్పే ఛాయాగ్రాహకుడు అంటూ రవి కె.చంద్రన్ పనితీరుని మెచ్చుకున్నారు పవన్‌కల్యాణ్. ఆ మాటలు అక్షరాలా నిజం అని రవి కె.చంద్రన్ చేసిన సినిమాలే చెబుతాయి. మణిరత్నం, సంజయ్ లీలా భన్సాలీ సహా ఎంతోమంది అగ్ర దర్శకులతో కలిసి పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన 'ఓజీ' సినిమాకీ ఆయనే ఛాయాగ్రాహకుడు. 'ఓజీ' విజువల్స్‌కి చాలా పేరొచ్చింది కదా. ఈ సినిమా విషయంలో మీకు ఎక్కువ సంతృప్తినిచ్చిన విషయం ఏమిటి?

పవన్‌కల్యాణ్ తనయుడు అకీరా సినిమా చూసిన వెంటనే నాకు ఫోన్ చేసి 'మా నాన్నని చాలా బాగా చూపించారు. స్టైలిష్‌గా ఉన్నారు' అంటూ నాకు శుభాకాంక్షలు చెప్పాడు. తన మాటలు నాకు చాలా తృప్తినిచ్చాయి.

పవన్‌కల్యాణ్‌తో ఇదివరకు 'భీమ్లానాయక్' చేశారు. ఇప్పుడు 'ఓజీ'. ఆయనతో ప్రయాణం ఎలా ఉంటుంది?

పవన్‌కల్యాణ్ మామూలుగా అలా నడిచొస్తుంటేనే అందులో ఓ ప్రత్యేకమైన స్టైల్ కనిపిస్తుంది. 'భీమ్లానాయక్'లో లుంగీతో కనిపిస్తుంటారు. అది కూడా చాలా స్టైల్‌గా ఉంటుంది. ఆయన జుట్టు ఎగిరిపడటం, ఆయన మేనరిజమ్స్... వీటన్నిటిపైనా నాకు ముందే అవగాహన ఉండటంతో 'ఓజీ' ప్రయాణం మరింత సులభమైంది. ప్రియాంక మోహన్ కూడా ఇదివరకటి సినిమాలతో పోలిస్తే ఇందులో మరింత అందంగా కనిపించాలని ప్రతిదీ పక్కా ప్లానింగ్‌తో ఉంటుంది. తొలి సినిమా విడుదల కాగానే, వరుసగా ఇతర సినిమాల్లో అవకాశాలు రావడం, వాటితో బిజీ అవ్వడం, ఆ వెంటనే అక్కడే ఇల్లు కట్టుకుని స్థిరపడిపోయా. తెలుగు

మీ దగ్గరికొచ్చే కథలు వేరు కావొచ్చు, మీ అభిరుచులు వేరు కావొచ్చు. ఎలాంటి సినిమాలకి పనిచేయడం మీకు ఇష్టం?

'బాహుబలి' తరహా పీరియాడిక్ సినిమాలు ఇప్పటివరకూ చేయలేదు. 'పొన్నియిన్ సెల్వన్' సినిమాలకి పనిచేసే అవకాశం వచ్చింది కానీ, వేరే ఒప్పందాల కారణంగా నేను పనిచేయలేకపోయా. భవిష్యత్తులో అవకాశం వస్తే తప్పకుండా చేస్తా.

మధ్యలో దర్శకత్వం కూడా చేశారు కదా...

కొన్ని కథలు చెప్పాలనిపిస్తుంది. కొన్నిసార్లు చెప్పే అవకాశం వస్తుంటుంది. దర్శకత్వం చేయడానికి కారణం అదే. త్వరలోనే ఓ ఆంగ్ల సినిమాకి దర్శకత్వం వహిస్తా. ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వంలో 'పరా శక్తి' సినిమాకి పనిచేస్తున్నా.

ఎలివేషన్స్, గ్రాండ్ విజువల్స్ ఈమధ్య ఓ ట్రెండ్‌గా మారాయి. అవి కెమెరాపై ఒత్తిడి పెంచుతాయి

చెప్పింది. నా ఫ్రేమ్‌లో నటులు ఆత్మవిశ్వాసంతో కనిపించాలనేది నా తపన. సాంకేతిక విషయాలపై పూర్తిగా అవగాహన ఉన్న కథానాయకుడు పవన్‌కల్యాణ్. ఆయన సాంకేతిక బృందానికి గొప్ప సహకారం అందిస్తుంటారు. 'ఓజీ'లో విరామం తర్వాత వచ్చే సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నప్పుడు నాకు లైటింగ్ అంతగా నచ్చలేదు. ఆయన సమయం దొరకడమే పెద్ద విషయం. అయినా సరే, ఆయనకి విషయం చెప్పగానే, ఏమాత్రం విసుగు లేకుండా తన కార్యాలయానికి వెళ్లి మేం లైటింగ్ సెట్ చేశాక తిరిగొచ్చారు. వచ్చీ రాగానే ఆ లైటింగ్ చూసి చాలా బాగుందని మెచ్చుకుని చిత్రీకరణ పూర్తి చేశారు.

మీ కెరీర్ ఎప్పుడో మొదలైంది. తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఆలస్యంగా వచ్చారు. కారణమేమిటి?

మలయాళంలో నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాత తమిళంలోకి వచ్చాను. ప్రియదర్శన్ హిందీ సినిమా కోసమని ముంబయి తీసుకెళ్లారు. అక్కడ నుంచి ఆ సమయంలో నన్నెవ్వరూ సంప్రదించలేదు. మహేశ్‌తో కొన్ని ప్రకటనలు చేస్తున్నప్పుడు 'మీరు తెలుగులో ఎందుకు చేయకూడదు?' అని నన్నడిగాడు. అలా తన 'భరత్ అనే నేను'తోనే నా తెలుగు ప్రయాణం మొదలైంది.

తెలుగు సినిమాలు, ఇక్కడి కథల గురించి ఏం చెబుతారు?

తెలుగు సినిమా అంటే పాత రోజుల్లో డ్రామా, యాక్షన్, పాటలు గురించి చెప్పుకునేవారు. ఇప్పుడు మూలాల్లోకి వెళ్లి కథలు చెబుతున్నారు. ప్రయోగాలు చేస్తున్నారు. దేశంలో ఇప్పుడు ఫ్రంట్ రన్నర్ అంటే తెలుగు సినిమానే. భారతీయ చిత్ర పరిశ్రమని చాలా ప్రభావితం చేస్తోంది. మూలాలున్న కథలు, పీరియాడిక్ కథలు విరివిగా తెరపైకి వస్తున్నాయంటే తెలుగు సినిమానే కారణం. యువ దర్శకుల ఆలోచనలు, వాళ్లు రాసుకుంటున్న కథలు చాలా బాగున్నాయి.

అనుకోవచ్చా?

ట్రెండ్ అనేది ఫ్యాషన్ లాంటిదే. వస్తుంది, పోతుంది. ఈరోజు ఉన్న ఫ్యాషన్ రేపు ఉండకపోవచ్చు. ఉన్నట్టుండి ఓ ప్రేమకథ పెద్ద విజయాన్ని అందుకుందంటే అదే ట్రెండ్ అయిపోతుంది. దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ట్రెండ్‌తో విభిన్నమైన సినిమాని తీయలేం. కథ ప్రభావం చూపిందంటే, మిగతా అన్నీ ప్రభావం చూపిస్తాయి.

లుక్, కలర్స్ విషయాల్లో సెట్‌కి వెళ్లకుముందు ఎలాంటి కసరత్తులు సాగాయి?

ఈ కథని అనుకున్నప్పుడు 80, 90 దశకాల్ని గుర్తు చేస్తూ, ఆ కాలానికి తగ్గట్టుగానే తెరకెక్కించాలనుకున్నాం.

బెల్‌బాటమ్, పెద్ద కాలర్ లుక్‌లో చూపించాలన్న ఆలోచన అలా వచ్చిందే. నిజానికి అది సినిమాకి చాలా స్టైల్‌ని తీసుకొచ్చింది. ఈ స్థాయి యాక్షన్ సినిమాని, ఒరిజినల్ సినిమాని నేను ఇదివరకు చేయలేదు.

# వరద నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా : సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, అక్టోబర్ 06 (భారత శక్తి): లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీలోగత 15 రోజుల నుంచి పలు రోడ్లపైన డ్రైన్ నీరు పొంగిపొర్లుతున్నాయనే సమాచారంతో గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీలో పర్యటించడం తెలిసిందే. సోమవారం మళ్ళీ సుధీర్ రెడ్డి పలువురు అధికారులతో కలిసి గ్రీన్ పార్క్ కాలనీ, సింగరేణి కాలనీ మధ్యన గల ఎస్ఎన్డిపి నాలాలో ఉన్న అవాంతరాలను తొలగించుటకు జిహెచ్ఎంసి,ఎస్ఎన్డిపి, వాటర్ వర్క్స్,ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో సింగరేణి కాలనీలో అడ్డంగా ఉన్న వాటర్ పైప్ లైన్లు,సీవరేజ్ లైన్లను వెంటనే తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు..శివగంగ థియేటర్ దగ్గర గల ఎస్ఎన్డిపి నాలా ఔట్ లేట్ పరిశీలించి వచ్చే ప్రవాహానికి అనుగుణంగా వెడల్పు తగ్గిన నేపథ్యంలో నాలా వెడల్పు పెంచాలని కోరారు.మెగా ఫంక్షన్ హాల్ నుండి వచ్చే నాలా మురుగునీటి ప్రవాహం దారి మళ్లించి కాలనీలో మురుగునీటి సమస్యను పరిష్కరించటానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, అటు పర్యటనకు వచ్చిన చార్మినార్ సర్కిల్ అధికారులకు ఎల్బీనగర్ సర్కిల్ అధికారులకు ఆదేశించారు. డ్రైన్స్ లలో పేరుకుపోయిన సిల్ట్ తొలగించాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయకుండా ఇరువురు సమన్వయం చేసుకుంటూ రెండు,మూడు రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మళ్ళీ రెండు రోజుల్లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు.వరదనీటి సమస్య శాశ్వత పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్షేత్ర పర్యటనలో పలు విభాగాల అధికారులు మహేష్ రెడ్డి, శ్రీనివాస్,అశోక్ రెడ్డి,బలరాం రాజు, మాధవిలత, కార్తిక్, విజయ్, వరప్రసాద్ రెడ్డి,తిలక్ రావు, రాకేశ్, ఆశిష్,అనిల్, ప్రకాష్,ఇంద్రాజీ,జగన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సురేష్,శేఖర్,నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి,రామయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలివేట్ ఫ్యూషన్ కిక్ బాక్సింగ్ ఏరీనా కోచింగ్ సెంటర్ ప్రారంభించిన చిగిరింత పారిజాత

బడంగ్ పేట్, అక్టోబర్ 06 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో ఎలివేట్ ఫ్యూషన్ కిక్ బాక్సింగ్ ఏరీనా కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం చిన్నారుల దశ నుండే ఇలాంటి ప్రత్యేక నైపుణ్యాలను అలవాటు చేసేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. మన ప్రాంతంలో కిక్ బాక్సింగ్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సినీనటులు విజయ రామరాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, కిక్ బాక్సింగ్ ట్రైనర్ ఆనంద్, నిర్వాహకులు టి.శివ కుమార్, గిరి ముదిరాజ్, నయనా చారి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది

: **కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే**

విజయవాడ,ఆక్టోబర్ 06(భారత శక్తి): ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని కేంద్ర సామాజిక, న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ రామదాస్ అథవాలే అన్నారు. ఈ రోజు విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివృద్ధికి కావాల్సిన అన్నివిధాల సహాయ సహకారాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. భారత దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్ గా, అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శికతను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను $30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చి, పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని వివరించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, గత పదేళ్లలో దేశంలో 25 కోట్లమందికి పైగా మంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందినట్లు నీతి ఆయోగ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ ఇండియా' కార్యక్రమాల ద్వారా భారత్‌లో భారత్ లో అంకుర సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, యూనికార్న్ సంస్థలు వృద్ధి చెందుతూ ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ నిరుద్యోగతను తగ్గించాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం జన్ ధాన్, పీఎం ముద్రా, పీఎం అవాస్ యోజన, ఉజ్వల యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని కోరారు. అనంతరం మంగళగిరిలో నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో పాల్గొని దీనదయాళ్ ఉపాధ్యాయ వికలాంగుల పునరావాస పథక కింద వినికిడి సమస్య ఉన్నవారికి యాంత్రాలను పంపిణీ చేశారు. వారితో సంభాషించి సమస్యలను తెలుసకున్నారు. వాటిని పరిష్కారించేదుకు కృషి చేస్తానని కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలి: శెట్టి రంగారావు

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 6: ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో రఘునాథ పాలెం మండల కన్వీనర్ వాంకుడోతు దీపానాయక్ అధ్యక్షతన సోమవారం జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మూడు గ్రామాల నుంచి పువ్వాడ నగర్, శివాయిగూడెం, మంచుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ఇంఛార్జి కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మనమంతా ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ మూడు గ్రామాల్లో ఎంపీటీసీ మరియు జెడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. శివాయిగూడెం గ్రామ ఇంఛార్జి సయ్యద్ అల్తాఫ్ , పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ఇంఛార్జి



కమతం రామకృష్ణ మరియు కాంపాటి వెంకన్న పాల్గొన్నారు. అదే విధంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నుంచి బి ఆర్ ఎస్ ఉప సర్పంచ్ మరియు వారితో పాటు ఒక 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో శెట్టి రంగారావు, దీప్లా నాయక్ ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు. మంత్రి తుమ్మల అభివృద్ధిని చూసి ఆకర్షితులయ్యి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ, షేక్ సిద్దిక్ , రాయల మోహనరావు, రాయల శ్రీనివాసరావు, జక్కం స్వాతి, జ్యోతి, లీల, గార్లపాటి ముత్తయ్య, గుగులోత్ బాలాజీ, బాబులాల్, బానోత్ దశరథ్ మరియు వాంకుడోత్ బాషా తది తరులు పాల్గొన్నారు.



## నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా సిహెచ్. మధుమోహన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 06: జిల్లా రెవెన్యూ అధికారిగా నూతనంగా నియామకమైన సిహెచ్. మధుమోహన్ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకెను అందజేశారు.

## ఎలక్ట్రిక్ కుండల తయారి చక్రాలు ఉపయోగించడం పై శిక్షణా తరగతులు




విజయవాడ, అక్టోబర్ 6 (భారత శక్తి ప్రతినిధి): ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర కార్యాలయం, విజయవాడ, రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఎస్. గ్రిప్ ఆధ్వర్యంలో గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద ఎలక్ట్రిక్ కుండల తయారి చక్రాలు ఉపయోగించడం పై శిక్షణా తరగతులు గణపవరం గ్రామం, మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా నందు ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులు 06.10.2025 తేది నుండి 15.10.2025 తేది వరకు నిర్వహించుచున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 20 మంది వరకు శిక్షణ పొందుటకు ఏర్పాటు చేయడమైనది. అదేవిదంగా ఈ శిక్షణ ప్రారంభ సమయంలో 50 నుంచి 60 మంది వరకు పాల్గొనటం జరిగినది. ఈ కార్యక్రమంలో పి ఈశ్వర్, చైర్మన్ శాలివాహన కార్పొరేషన్, పి శివరామకృష్ణ రావు, పంచాయతీ సెక్రటరీ, గణపవరం, మాస్టర్ ట్రైనర్, ఎల్లప్ప. ఆర్. ఎల్. ఎన్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్II, SO, KVIC, విజయవాడ పాల్గొన్నారు. పి. ఈశ్వర్, చైర్మన్ శాలివాహన కార్పొరేషన్, మాట్లాడుతూ, ఈ పది రోజుల శిక్షణా తరగతులు వినియోగం చేసుకుని ఆధునిక పద్ధతులు ద్వారా ఉత్పత్తి ఏ విధంగా పెంచుకోవాలి ఆధునిక యంత్రాలను ఏ విధంగా ఉపయోగించాలి తెలుసుకుని తమ యొక్క ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. పి. శివరామకృష్ణ రావు, పంచాయతీ సెక్రటరీ, గణపవరం పంచాయతీ, మాట్లాడుతూ, అభ్యర్థులు ఈ పది రోజుల శిక్షణా తరగతుల్లో పాల్గొని ఆధునిక పరికరాల వినియోగాన్ని తెలుసుకొని తద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడం అదేవిధంగా తమ ఉత్పత్తుల ద్వారా గణపవరం గ్రామం యొక్క ఖ్యాతిని పెంచాలని తెలియపరిచారు. ఆర్. ఎల్. ఎన్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్II, SO, KVIC, విజయవాడ, మాట్లాడుతూ KVIC గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద సాంప్రదాయ గ్రామీణ చేతివృత్తుల వారిని గుర్తించి వివిధ రకాలైన చేతివృత్తులలో ఆదాయాన్ని పెంచుటకు మరియు ఆధునిక పద్ధతులను ఉపయోగించడంలో శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది. గ్రామోద్యోగ్ వికాస్ యోజన కార్యక్రమం వల్ల, చేతివృత్తులవారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు ఎక్కువ ఆదాయం మరియు తక్కువ శ్రమను పొందడం కొరకు మెరుగైన టూల్స్/ఎక్విప్ మెంట్ పై పనిచేయుట ద్వారా ప్రయోజనం పొందుతారు. అదేవిధంగా శిక్షణ పొందిన వారందరికీ మెరుగైన టూల్స్ ఎక్విప్మెంట్ కూడా అందజేయడం జరుగుచున్నదని తెలియపరిచినారు.



## మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

: **మాజీ మంత్రి హరీష్ రావు**

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6 : సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు సోమవారం వచ్చారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో హరీష్ రావును ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కార్యకర్తలతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హరీష్ రావు కలిశారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను, మాజీ మంత్రి హరీష్‌రావు ను పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం తో సత్కరించారు. సంగారెడ్డి నియోజకవర్గ స్థితి గతులపై చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత మొదలైంది.మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని హరీష్ రావు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన పార్టీ సిద్ధంగా ఉందని , కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విదేశాల్లో చదవాలనుకునేవారికి శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబర్ 06 (భారత శక్తి): విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే రాష్ట్ర విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనే కలను నిజం చేసేందుకు, పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు అందించే సరికొత్త పథకాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఎంతమంది విద్యార్థులైనా, ఎలాంటి పరిమితులు లేకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. దేశంలోని ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివే వారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమ శాఖలపై మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, ఫరూఖ్, సవిత, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశీ విద్యా రుణాలకు 4 శాతం వడ్డీకే బ్యాంకులు రుణాలు ఇచ్చేలా చూడాలని, దానికి ప్రభుత్వమే గ్యారంటీగా ఉంటుందని హామీ ఇచ్చారు. తీసుకున్న రుణాన్ని 14 ఏళ్లలో తిరిగి చెల్లించే వెసులుబాటు కల్పిస్తామని తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని భావిస్తున్నారు.

*** హాస్టళ్ల రూపురేఖలు మార్పు**

రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లను పూర్తిస్థాయి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలన్నదే తన సంకల్పమని, హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం ద్వారా ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరిచి, ఏడాదిలోగా మరమ్మతులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురుకులాల్లో పరిశుభ్రతకు, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఏర్పాటు చేసి, విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలని సూచించారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లను విడుదల చేయకపోవడంతో, విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇంకా కాలేజీ యాజమాన్యాలకు రూ.800 కోట్లు బకాయిలు ఉన్నాయని వివరించారు.

**ఆర్థిక సాధికారతే లక్ష్యం**

సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యతను తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలపడతాయని అన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణ తీసుకురావడం ద్వారానే ఆయా వర్గాలు అధిక ఆదాయం పొందగలవని చెప్పారు. ఆదరణ3 పథకం కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఉపయోగకరంగా ఉండాలన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మత్స్యకారులు సీవీడ్ వంటి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. నెల్లూరు, ఏలూరు, కర్నూలులో బీసీ భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 06 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్‌కు కొత్త లోగో వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరైంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సీఎంను కలిసిన వారిలో కొత్తగా నియమితులైన కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు కొత్త కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ల బృందం ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

- * జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- * 13న ఉపఎన్నిక నోటిఫికేషన్, 21 వరకు నామినేషన్ గడువు
- * జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,92,669 ఓటర్లు

హైదరాబాద్, అక్టోబర్ 06 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝార్ఖండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

## సమాజంలో జ్ఞాన జ్యోతిని వెలిగిస్తున్నది బ్రాహ్మణులే: ఢిల్లీ సీఎం

హైదరాబాద్, అక్టోబర్ 06 (భారత శక్తి): సమాజంలో విజ్ఞాన జ్యోతిని వెలిగిస్తున్నది బ్రాహ్మణులేనని, వారి సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం పనిచేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా అన్నారు. ఢిల్లీలోని పీతంపురలో శ్రీ బ్రాహ్మణ సభ నిర్వహించిన అఖిల భారత బ్రాహ్మణ మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రేఖా గుప్తా మాట్లాడుతూ, "సమాజంలో ఎవరైనా విజ్ఞాన దీపాలను వెలిగిస్తున్నారంటే అది మన బ్రాహ్మణ సమాజమే. వారు శాస్త్రాలనే కాదు, శస్త్రాలను కూడా పూజిస్తారు. నేటి సమాజాన్ని, దేశాన్ని కాపాడాలంటే శాస్త్ర, శస్త్రాలు రెండూ ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. బ్రాహ్మణులు ఎల్లప్పుడూ జ్ఞానాన్ని పంచుతూ, ధర్మాన్ని ప్రచారం చేస్తూ, మంచిని పెంచుతూ సమాజ హితం కోసం పాటుపడ్డారని ఆమె కొనియాడారు. "ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, బ్రాహ్మణులను ముందుకు తీసుకెళ్లేందుకు వారి సంక్షేమానికి కట్టుబడి ఉండాలి" అని ఆమె అభిప్రాయపడ్డారు. అదే సమయంలో, ఢిల్లీలోని గత ప్రభుత్వాలపై ఆమె విమర్శలు గుప్పించారు. "గత 27 ఏళ్లుగా ఢిల్లీ అభివృద్ధి చాలా మందగమనంతో సాగింది. మన చుట్టుపక్కల రాష్ట్రాలు మనల్ని దాటి ముందుకు వెళ్లిపోయాయి. ఇకనైనా మనం గేర్లు మార్చి వేగం పెంచాల్సిన సమయం వచ్చింది. ఢిల్లీ ప్రజల ప్రయోజనాల కోసం మనమందరం కలిసి పనిచేస్తే... 'వికసిత్ ఢిల్లీ'ని సాధించడం ఖాయం" అని తెలిపారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి, సమాజ నిర్మాణంలో వారి గౌరవించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేఖా గుప్తా స్పష్టం చేశారు. ఐక్యంగా ఉన్న సమాజం మాత్రమే నిజమైన ప్రగతిని సాధించగలదని ఆమె అన్నారు.



## వైద్య శాస్త్రంలో ముగ్గురిని వరించిన నోబెల్ బహుమతి

స్వీడన్, అక్టోబర్ 06: వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు గాను ప్రముఖ శాస్త్రవేత్తలు మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది. వైద్య విభాగంతో ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి. మానవ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ తన సొంత అవయవాలపై దాడి చేయకుండా ఎలా నిరోధించబడుతుందనే రహస్యాన్ని ఛేదించినందుకు గాను వీరికి ఈ పురస్కారం లభించింది. వీరి పరిశోధనలు పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్ అనే విధానంపై దృష్టి సారించాయి. దీని ద్వారా నియంత్రిత టీ కణాలుగా పేర్కొనబడే ప్రత్యేక రోగనిరోధక కణాలు ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించే సంరక్షకులుగా ఎలా పనిచేస్తాయో వారు తమ పరిశోధనలు గుర్తించారు.

## నల్లగా మారుతున్న ఎర్రకోట.. శాస్త్రవేత్తల అధ్యయనంలో ఆందోళనకర అంశాలు

ఢిల్లీ, అక్టోబర్ 06 (భారత శక్తి): దేశ రాజధాని ఢిల్లీకి తలమానికంగా నిలిచే చారిత్రక ఎర్రకోట తన సహజ సౌందర్యాన్ని కోల్పోయే ప్రమాదంలో ఉంది. నగరంలోని తీవ్ర వాయు కాలుష్యం కారణంగా 17వ శతాబ్దపు ఈ అద్భుత కట్టడం తన ఎర్రటి రంగును కోల్పోయి నల్లగా మారుతోంది. భారత్-ఇటలీ శాస్త్రవేత్తల బృందం సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలోని విషపూరిత గాలి ఎర్రకోట రాతి గోడలను రసాయనికంగా దెబ్బతీస్తోందని ఈ పరిశోధన తేల్చి చెప్పింది. వాహనాల పొగ, పరిశ్రమలు, నిర్మాణ రంగం నుంచి వెలువడే ధూళి కణాలు గాలిలో కలిసి కోట గోడలపై పేరుకుపోతున్నాయి. దీనివల్ల 'బ్లాక్ క్రస్ట్' (నల్లటి గట్టి పొరలు) ఏర్పడుతున్నాయి. ఈ పొరలలో జిప్సం, క్వార్ట్జ్‌తో పాటు సీసం, రాగి, జింక్ వంటి ప్రమాదకరమైన భార లోహాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. 2021 నుంచి 2023 వరకు సాగిన ఈ అధ్యయన వివరాలను జూన్ 2025లో 'హెరిటేజ్' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు. ఈ నల్లటి పొరలు కేవలం కట్టడం రంగును మార్చడమే కాకుండా, దాని పటిష్ఠతను కూడా దెబ్బతీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను ఇలాగే వదిలేస్తే, గోడలపై ఉన్న సున్నితమైన, అపురూపమైన శిల్పకళ శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రకోటకే కాకుండా ఢిల్లీలోని హుమాయున్ సమాధి వంటి ఇతర చారిత్రక కట్టడాలకు కూడా భవిష్యత్తులో ఇదే ముప్పు పొంచి ఉందని అధ్యయనం స్పష్టం చేసింది. అయితే, ఈ నష్టాన్ని నివారించడానికి కొన్ని పరిష్కార మార్గాలు ఉన్నాయని పరిశోధకులు సూచిస్తున్నారు. "ఈ నల్లటి పొరలు ఏర్పడటం ప్రారంభ దశలో ఉన్నప్పుడే వాటిని సురక్షితంగా తొలగించడం ద్వారా రాతికి జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు. ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తరచూ శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టడం, రాళ్లకు రక్షణ పూతలు వేయడం ద్వారా ఈ చారిత్రక సంపదను కాపాడుకోవచ్చు" అని అధ్యయనంలో పేర్కొన్నారు.

## విజయవాడ– హైదరాబాద్ హైవేపై రెండో రోజూ అదే సీన్.. తగ్గని వాహనాల రద్దీ

హైదరాబాద్, అక్టోబర్ 06 (భారత శక్తి): దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లిన నగరవాసులు తిరుగు ప్రయాణంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. విజయవాడ-హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రెండో రోజు కూడా ట్రాఫిక్ తగ్గకపోవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఈ సమస్య తలెత్తింది. పంతంగి టోల్ ప్లాజా, చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద కూడా వాహనాల రద్దీ కొనసాగుతోంది. హైదరాబాద్ లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చింతలకుంట ఫ్లైఓవర్ మీద ట్రావెల్స్ బస్సులు నిలిచిపోవడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారింది.

## టీడబ్ల్యూజేఎఫ్ లో టీఏజేఎఫ్ సంఘం విలీనం

- * జర్నలిస్టుల సమస్యలపై పోరుకు ఏకమవుదాం
- * ఐక్య కార్యాచరణతో ముందుకు సాగుదాం
- * టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్, అక్టోబర్ 06 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన, జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లు తెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్, జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకు రావడం, కొన్ని యూనియన్లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తున్నదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో సోమవారం తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు. తామంతా ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిజం విలువల పరిరక్షణ, వృత్తి ప్రమాణాల పెంపుదలతో పాటు జర్నలిస్టుల సమస్యలపై కలిసి పోరాడతామని వారన్నారు. ఇదిలా ఉండగా అనంతరం జరిగిన ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీఏజేఎఫ్ సంఘం తమ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో విలీనం కావడం మంచి పరిణామమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకులను ఆయన అభినందిస్తూ వారికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు తీరని అన్యాయానికి అవమానాలకు గురయ్యారని, గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష, సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఐక్య కార్యాచరణతో ఆందోళన జరుగుతుందని, దీనికి జర్నలిస్టులంతా ఏకమై కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు, షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్, సంజీవ్ కుమార్ తదితర జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో చక్రం తిప్పనున్న బీసీ రిజర్వేషన్లు..!

బీసీల పోరాటం దశాబ్దాలుగా నడుస్తోంది.. మరి ఫలితం అన్నది మనం చూస్తూనే ఉన్నాం.. విచిత్రం ఏమిటంటే పార్టీలన్నీ ఇప్పుడు బీసీ నినాదాన్ని ఎత్తుకున్నాయి.. అయితే కాంగ్రెస్ పార్టీ ఒక్కడుగు ముందుకువేసి రిజర్వేషన్స్ అమాంతంగా పెంచేసింది.. నిజంగా వీరికి బీసీల మీద ప్రేమ పుట్టుకొచ్చిందా..? లేక రాజకీయ లబ్దికోసమేనా..? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. కొందరు స్వాగతిస్తుండగా, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు.. మినిమమ్ రిజర్వేషన్స్ 50 శాతం మాత్రమే ఉండాలన్నది ఒక రూల్.. కానీ ఇప్పుడు తెలంగాణాలో దాదాపు 60 నుంచి 70 శాతం వరకు ఉండే అవకాశం ఉంది.. మరి కాంగ్రెస్ పార్టీ శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ అంశం కార్యరూపం దాలుస్తుందా..? అన్నది కూడా ప్రశ్నార్థకమే.. ఖచ్చితంగా బీసీ రిజర్వేషన్ ప్రక్రియను సాధించి తీరతామని కాంగ్రెస్ బల్లగుద్ది చెబుతోంది.. దీనికోసం ఎంతవరకైనా వెళ్తామని చెబుతున్నారు.. కానీ ఇది సాధ్యం కాదని కొందరు మేధావులు, విశ్లేషకులు చెబుతున్నారు.. ఏది ఏమైనా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అనేది ఒక సంచలనం సృష్టిస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి.. మరి ఏమి జరుగనుంది..? అన్నది వేచి చూడాలి..

- ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారనున్న బీసీల సంఖ్య..
- గ్రామీణ ప్రాంతాల్లో అధిక ప్రభావం చూపనుంది..
- బీసీ రిజర్వేషన్స్ గణనీయంగా పెంచిన కాంగ్రెస్ పార్టీ..
- కొందరు సీనియర్స్ పక్కకు తప్పుకోవాల్సిన పరిస్థితి..
- ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్న విపక్షాలు..
- తెలంగాణ జనాభాలో దాదాపు 52 నుంచి 55 శాతం బీసీలే..
- టికెట్ గల్లంతైన అగ్ర వర్ణాల నాయకులు సహరిస్తారా..? అన్నది ప్రశ్నార్థకమే..
- స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్స్ ఎలాంటి ప్రభావం చూపనుంది..? అన్నదానిపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న పరిశోధనాత్మక కథనం..

(స్పెషల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, అక్టోబర్ 06 (భారత శక్తి) : తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంటే మున్సిపల్, జడ్పీటీసీ, మండల, గ్రామ పంచాయతీ మొదలైనవి.. బీసీ రిజర్వేషన్లు రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశం ఉంది. ఈ రిజర్వేషన్ల ప్రభావం ఎంతవరకు ఉంటుందో అర్థం చేసుకోవాలంటే రాజకీయ, సామాజికంగా కొన్ని అంశాలను విశ్లేషించాలి..



*** మొదటగా బీసీల సంఖ్య – ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారనుంది :**

తెలంగాణ జనాభాలో బీసీలు సుమారు 52శాతం నుంచి 55శాతం వరకు ఉంటారని అంచనా. కాగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ శాతం మరింత ఎక్కువ. స్థానిక ఎన్నికల్లో ఓటు వేయడానికి సామాజిక గణాంకాలే కీలకం. కాబట్టి బీసీ వర్గాల ఓటు ఎటు వెళ్తుందనేదే ఫలితాన్ని నిర్ణయిస్తుంది.

*** రిజర్వేషన్ ప్రభావంతో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశం ఉంది :**

ప్రస్తుతం పంచాయతీ రాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌లు 33శాతం వరకు ఉంటాయి. కొన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ఈ రిజర్వేషన్ ప్రత్యక్షంగా అధ్యక్ష, చైర్మన్ స్థానాలపైనా ప్రభావం చూపుతుంది. ఫలితంగా, గతంలో ప్రధానంగా ఉన్న రెడ్డి, కమ్మ, ఇతర ఉన్నత కుల నాయకులు ఈ సీట్లలో నిలబడే అవకాశం తగ్గుతుంది. దీని వల్ల బీసీ అభ్యర్థుల పోటీ పెరుగుతుంది. ప్రధాన పార్టీల అభ్యర్థి ఎంపికలో బీసీలకు అధిక ప్రాధాన్యం వస్తుంది. కొత్త బీసీ రాజకీయ పార్టీలు, సంఘాలు కూడా ప్రాధాన్యం సంపాదించే అవకాశం ఉంది.

*** రాజకీయ పార్టీల వ్యూహాలు ఒకసారి గమనిస్తే :**

ముందుగా కాంగ్రెస్ పార్టీ.. బీసీ ఓటు బ్యాంక్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల బీసీ రిజర్వేషన్ పెంపు, బీసీ జాబ్ గ్యారంటీ వంటి హామీలతో ఆకర్షిస్తోంది.

ఇక బీ.ఆర్.ఎస్. తన పాలనలో బీసీలకు ఇచ్చిన స్థానాల్ని గుర్తుచేసుకుంటూ "మన పార్టీ మీతోనే ఉంది" అనే నినాదంతో ప్రయత్నిస్తోంది. పాత బీసీ నేతలతో కొత్తగా సమీకరణాలు కుదురుస్తోంది.

ఇక పోతే బీ.జీ.పీ. బీసీ మంత్రులు, జాతీయ నాయకుల ద్వారా గ్రామస్థాయిలో బీసీ మద్దతు పెంచే ప్రయత్నం చేస్తోంది. దీని ఫలితంగా, మూడు ప్రధాన పార్టీలు కూడా ఇప్పుడు అభ్యర్థి ఎంపికలో 70శాతం వరకు బీసీలకు అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

*** మరి కొత్త బీసీ పార్టీలు వాటి ప్రభావం ఎలా వుండబోతోంది..? :**

ఇటీవల ఏర్పడిన కొన్ని బీసీ ఆధారిత పార్టీలు, సంఘాలు కూడా ఈ ఎన్నికల్లో తమ శక్తిని పరీక్షించుకోవాలని చూస్తున్నాయి. చిన్న స్థాయిలో అయినా కొన్ని స్థానాల్లో అవి కీ రోల్ పోషించే అవకాశం ఉంది. ఇది ఖచ్చితంగా ప్రధాన పార్టీల ఓటు బ్యాంక్‌ను విడగొట్టే ప్రమాదం కూడా కలిగిస్తుంది.

*** అసలు ఎన్ని సీట్లలో ప్రభావం ఉండవచ్చు? :**

సుమారు 60శాతం స్థానిక సంస్థల సీట్లలో బీసీ రిజర్వేషన్ లేదా బీసీ ఓటు నిర్ణయాత్మకంగా ఉంటుంది. అందులో కూడా గ్రామ పంచాయతీ స్థాయిలో అయితే 70 నుంచి 80శాతం వరకు బీసీ సమీకరణే ఫలితాన్ని నిర్ణయిస్తుంది.

*** ఇక చివరగా ఒక విశ్లేషణ :**

మొత్తంగా చూస్తే.. బీసీ రిజర్వేషన్ కారణంగా అభ్యర్థుల ఎంపిక నుంచి ఓటు ప్రవర్తన వరకు అన్ని మార్పులు చోటు చేసుకుంటాయి.

ఎవరు బీసీ వర్గాలను ఆకర్షిస్తారో, వాళ్లకే అధిక స్థానాలు వస్తాయి. కొత్త బీసీ నాయకులు, సంఘాలు కూడా ప్రాధాన్యం సంపాదించగలవు.

కాబట్టి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ప్రభావం కనీసం 50 నుంచి 60శాతం వరకు ఫలితాలపై నేరుగా ఉంటుంది అని చెప్పడం తప్పు కాదు.

ఏది ఏమైనా బీసీ రిజర్వేషన్ అనే అంశం ఈ ఎన్నికల్లో సంచలనమైన ఫలితాలను వెలుగులోకి తీసుకువస్తుంది అన్నది అక్షరాలా వాస్తవం అన్నది కనిపిస్తోందని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " పరిశోధనలో తేలింది..





## ఓటు చోరీకి వ్యతిరేకంగా
# సంతకాల సేకరణపై సమావేశం

బడంగ్ పేట్, అక్టోబర్ 06 (భారత శక్తి): ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ గౌడ్ ఆదేశాల మేరకు,ఓటు చోరీపై చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా సమావేశములో మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అపహాస్యం చేస్తూ ఓటుకు చోరీపై ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓటు హక్కు ద్వారా నిజమైన నాయకులుగా గుర్తించబడతారని అటువంటి ఓటును సరైన విధంగా ఉపయోగించకుండా ఓటర్ల జాబితాలో తప్పులుగా, అక్రమాలకు పాల్పడి రాజ్యాంగాన్ని కూని చేస్తున్న బీజేపీ పార్టీపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని అన్నారు. ఓట్ చోరీపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ఫలితంగా బీహార్ లో ఎన్నికల కమిషన్ పోలింగ్ లో మార్పులు, చేర్పులు చేసిందని అన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికలలో అన్ని రాష్ట్రాలలో కూడా ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టం చేసి పోలింగ్ మరియు ఓట్ల సవరణను సరిదిద్దెల చర్యలు తీసుకునేంతవరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం సంతకాల సేకరణ చేసి ప్రతి డివిజన్లో కనీసం 100 కు తక్కువ కాకుండా ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, విచార్ విభాగ్ ఏఐసీసీ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణు వర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్యగంటి విజయ్, బంగారి అశోక్, పెద్దబావి బాబు, ఇక్కే శ్రీనివాస్, మసూద్, గిరి ముదిరాజ్, భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని లేఔట్లు.. రహదారుల ఆక్రమణలపై ఫిర్యాదులు

*** హైడ్రా ప్రజావాణికి 41 ఫిర్యాదులు**

హైదరాబాద్, అక్టోబర్ 06 (భరత శక్తి) : అనుమతులు లేని లే ఔట్లలో రహదారులు, పార్కులు ఆక్రమణకు గురౌతున్నాయి. 60 అడుగుల వెడల్పుతో ఉండాల్సిన రహదారులను ఇరువైపులా ఆక్రమణలు జరుగుతున్నాయి. డబ్బాలు పెట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారని.. ఖాళీ చేయమంటే దాడి చేస్తున్నారంటూ పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొని సరైన రహదారులు, పార్కులు లేక ఇబ్బందులు పడొద్దని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు సూచించారు. హెచ్ ఎండీఏ, డీటీసీపీ అనుమతి పొందిన లే ఔట్లలో ప్లాట్లు కొంటే రహదారులు, పార్కులు నిర్దేశిత లెక్కల ప్రకారం ఉంటాయన్నారు. బొల్లారం మున్సిపాలిటీలోని ఎన్‌రిచ్ ప్రాంతంలో సర్వే నంబరు 83లో వరకుంట చెరువు కబ్జాలను నివారించాలని.., బాచుపల్లి మండలంలోని నిజాంపేట సర్వే నంబరు 233/15లో ప్రభుత్వ భూమి కబ్జా అవుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్‌నగర్ విలేజ్‌లో తన తండ్రి ఆర్మీ ఉద్యోగి కావడంతో అప్పట్లో ఇచ్చిన భూమిని స్థానికంగా ఉన్నవారు కబ్జా చేసేశారని అతని కుమారుడు ఫిర్యాదు చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులందాయి. ఇందులో ఎక్కువగా రహదారులు, పార్కుల ఆక్రమణలే ఉన్నాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పరిశీలించి వాటి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.





**ఫిర్యాదులు ఇలా..**

- శేరిలింగంపల్లి మండలం మాధాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో 28వ ప్రధాన రహదారి వాస్తవానికి 60 అడుగుల వెడల్పుతో ఉండగా.. కొంతమంది డబ్బాలు పెట్టి వ్యాపారాలు చేసుకుంటుండగా.. అదే మార్గంలో కొంత దూరం వెళ్లాక ఏకంగా వసతి గృహాలను నిర్మించేశారని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. డబ్బాలను తొలగించాలని హైకోర్టు ఆదేశాలున్నాయని.. ఆ ప్రకారం గతంలో తొలగించగా.. ఇటీవల మళ్లీ వాటిని పెట్టి రోడ్డును కబ్జా చేసేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఖాళీ చేయమంటే తమను బెదిరిస్తున్నారని.. లేని పక్షంలో రూ. 40 లక్షలు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.
- మేడ్చల్ జిల్లా బూరంపేట గ్రామం సర్వే నంబరు 166/3 లోని ప్రభుత్వ భూమిలో దాదాపు కిలోమీటరు మేర 60 మీటర్ల వెడల్పులో రహదారి నిర్మించి పైన ఉన్న వెంచర్లకు దారి చూపుతున్నారని వెంటనే ఆక్రమణలను ఆపాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కిలోమీటర్ల మేర కబ్జా జరుగుతోందని వాపోతున్నారు.
- రంగరెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం ఆదిత్యనగర్ బాలాజీ నగర్ మధ్య రెండు లింకు రోడ్డులు ఆక్రమణకు గురయ్యాయని.. పార్కు స్థలం కూడా కబ్జాకు గురైందని వెంటనే ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జా కాకుండా చూడాలని ఆదిత్యనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాను కోరారు.
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం సాయిప్రియానగర్‌లో 2500ల ప్లాట్లతో లే ఔట్ వేశారు. ఇందులో 2 వేల గజాల పార్కు ఒకటి ఉండగా.. దానిని కూడా ప్లాట్లుగా చేసి విక్రయించేస్తున్నారంటూ సాయిప్రియా నగర్ నివాసితులు పిర్యాదు చేశారు.

# జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణి' కి 157 విన్నపాలు

హైదరాబాద్, అక్టోబర్ 06 (భారత శక్తి): సోమవారం జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 157 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 157 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 87 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 31, సికింద్రాబాద్ జోన్ లో 22, శేరిలింగంపల్లి జోన్ లో 14, ఎల్బీనగర్ జోన్ లో 13, చార్మినార్ జోన్ లో 7 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి



ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 70 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 32, ఇంజనీరింగ్ 26, రెవెన్యూ 5, హెల్త్ అండ్ శానిటేషన్ 3, యు.బి.డి 2, యు.సి.డి, స్పోర్ట్స్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, సుభద్ర దేవి, అలివేలు మంగతాయారు, సిసిపి శ్రీనివాస్, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, ఇరిగేషన్ సిఈ నిత్యానంద, అడిషనల్ సిసిపిలు ప్రదీప్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.